Govt. Ori... Tripli...

A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS

IN THE

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

BY

SYED MUHAMMAD FAZLULLAH, M.A., L.T.

Ex-Curator, Government Oriental Manuscripts Library, Madras

AND

T. CHANDRASEKHARAN, M.A., L.T.

Curator, Government Oriental Manuscripts Library, Madras

(Prepared under the orders of the Government of Madras)

D/O

Volume X — Ganita and Jyotisa

(D. Nos. 2274 to 2399)

PRINTED BY THE SUPERINTENDENT
GOVERNMENT PRESS
MADRAS
1949

Price, Rs. 13.

A DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS

IN THE

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS

BY

SYED MUHAMMAD FAZLULLAH, M.A., L.T.,

Ex-Curator, Government Oriental Manuscripts Library, Madras.

AND

T. CHANDRASEKHARAN, M.A., L.T.,

Curator, Government Oriental Manuscripts Library, Madras

(Prepared under the orders of the Government of Madras)

Volume X — Ganita and Jyotisa

(D. Nos. 2274 to 2399)

PRINTED BY THE SUPERINTENDENT

GOVERNMENT PRESS

MADRAS

1949

INTRODUCTION.

The tenth volume of the Descriptive Catalogue of Telugu manuscripts is prepared on the same plan as that of the first nine volumes. The numbering and pagination of this volume are in continuation of the ninth volume and it contains descriptive notices regarding manuscripts bearing on Gaṇita (Mathematics) and Jyotiṣa (Astrology). There are no original works on these subjects written in Telugu and the works that now exist are either translations and commentaries or adaptations in Telugu of works written in Sanskrit by earlier writers. The manuscripts noticed in this volume are of this type. Attention is drawn below to some of the more important and interesting manuscripts described herein :—

D. No. 2282—SĀRASAṄGRAHA GAṆITAMU.

This is one of the earliest works in Telugu on Gaṇita. Mahāvīrācārya, a great preceptor of the Jain religion who lived in the middle of the ninth century A.D., wrote in Sanskrit the work known as Gaṇitasāra Saṅgraha (this work has been published with English translation and notes by Rao Bahadur M. Rangacharya, M.A., as No. 2 of the Government Oriental Manuscripts Library Series) and the work under notice is an adaptation of the Sanskrit work in Telugu by Mallana of Pāvulūru who lived about fifty years after Nannaya, author of the Telugu Mahābhārata in the eleventh century. The genealogy of the author, Mallana, is as follows :—

Sivvana
|
Mallana I
|

Sivvana—wife Gaurama	Cimmana	Sūryadēva	Prolana.
|			
Mallana II.			

It was Mallana I, son of Sivvana, who obtained a grant of the village Navakhaṇḍavāda near Pīṭhikāpuram

(Pithapuram) from the Telugu King Rājarājanarendra. Mallana II, son of Sivvana and Gaurama, is the author of this work. It is also known as Daśavidhagaṇitamu and Pāvulūri Gaṇitamu. There are fourteen copies of this manuscript in the Library, but unfortunately they are all incomplete, each containing only a portion mixed up with portions of similar works by other writers. The manuscript described under D. No. 2287 contains the largest portion of the work and it will be useful in reconstructing the original work, in collation with other copies of the manuscript.

D. No. 2311—ĒṢYAKĀLAJÑĀNAMU.

This is a work on astrology. It is stated in this work that at some future time there will be severe famine and diseases and other serious disturbances in the world when a semi-divine person known as Vīrabhōgavasantarāya will appear and protect all those who take shelter under him. (Vide fol. 103 and 104.) Works of this kind were also common in other languages; "Kālajñāna" in Kannada by Simhagiri Kṛṣṇamācārya who lived in 1712 A.D. also tells us about the advent of Vīrabhōgavasanta. The belief regarding this, especially among the orthodox type of people is probably based on such works. Āruvēla Vīrabhaṭlayya is the author of the work under notice. Particulars regarding his time and genealogy are not traceable.

D. No. 2364—RAṬṬAMATAMU.

This is a Telugu version of the Kannada work by Raṭṭa who lived in about 1300 A.D. (Vide page 324, Karnataka Kavi Carite, Volume I). Raṭṭa was a Jain by religion and a descendant of Kādamarasa, Commander-in-Chief of Narasimha. He is stated to have written this work in the light of the systems of Gārgya, Dhana,kīrti, Haribhaṭṭi, Śrīpati, Varāhamihira, Nārāyaṇa Bhaṭṭa and the work known as Mēghamālikā. It purports to forecast the future, especially seasonal conditions useful for agriculturists by

observing certain natural phenomena. The Telugu version of this work under notice, is written in metrical form in five āsvasas by Ayyalu and Bhāskara, descendants of Ayyalarāju Tripurāntaka (author of Ontimittaraghuvīra Śatakamu) and is dedicated to Venkatarāju of the Ārvīti family. On the basis of the stanza at the end of the work, viz.,

"శాలివాహన శకసమము వేయునార్నూటు
తొంబది రెండు రూఢిగాగ"

It is stated that this work was written in 1769 A.D. (Vide Andhra Kavula Carita, Volume III, page 93). But this stanza is not found in this manuscript. According to Rao Bahadur R. Narasimhachar, who quotes Bio graphical sketches of Dekkan Poets, the work was rendered into Telugu by Bhāskara in the 15th century A.D. (Vide page 324 lives of Kannada Poets, Volume I.)

D. No. 2385—SASYĀNANDAMU.

Indications of rain, its quantity, etc., and several topics useful for agriculturists are dealt with in this work. The author is Dōnayūmātya and he has dedicated the work to God Mallikārjuna worshipped at Śriśaila in Kurnool district. According to the following stanza

క. కరినగ దినకరశకవ
త్సరములు భువి బరగుచుంత సస్యానందం
బిర పుర శ్రీగిరినాథున
కరుదుగ రచియించె దోనయామాత్యుడిలన్.

the work was written in the Saka year 1278 corresponding to 1356 A.D.

T. CHANDRASEKHARAN,
Curator.

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS
LIBRARY, MADRAS,
20th October 1948.

CONTENTS.

Name of the work.	D. Number.
Akṣarapraśnamu	2305
Akṣara Śakunamu	2306
Aṁśalu	2304
Ānandasaṁvatsarapañcāṅgamu.	2308
Āndhrabījagaṇitamu	2274
Aṣṭakavargucakramulu ..	2307
Ballipalukuphalamu	2360
Ballipalukutummuphalamulu ..	2361
Bhārgavapañcāṅgamu	2363
Bṛhajjātakamu	2362
Cikkayarājakumārunijātakamu.	2323
Citrabhānu Saṁvatsarapñcāṅgamu	2324
Dundubhi Saṁvatsarapañcāṅgamu	2348
Gaṇitamu (Trairāśikamu) ..	2276, 2277
Gauḷipalukuḷaphalamu ..	2321
Gaurīpañcāṅgamu	2318–2320
Gōpālaratnākaramu	2317
Grahabhāṣyamu	2322
Jantripañcāṅgamu	2325–2329
Jātakacandrika	2334, 2335
Jātakacandrikāṭīka	2332, 2333
Jātakakarmapaddhati with text.	2330, 2331
Jātakālaṅkāramu	2336
Jyōtiṣaratnākaramu	2337–2340
Jyōtiṣaviṣayamu	2341–2346
Kālacakramu	2312
Kālanirṇayamu	2313
Krōdhanasaṁvatsarapañcāṅgamu.	2315
Krōdhisaṁvatsarapañcāṅgamu.	2316
Kṣētragaṇitamu	2275
Kumāravāstu	2314
Lekkalu	2374
Līlāvatigaṇitamu	2279, 2280
Navagrahacintāmaṇi	2349, 2350
Navaratnacintāmaṇi	2351

Name of the work.	D. Number.
Nimitta Cūḍāmaṇi	2352–2354
Pammivārinti Śubha—Prayōjanakālamulu	2358
Pañcapakṣi Śāstramu	2355
Pañcapakṣi Śāstra ṭika	2356, 2357
Parābhava Saṁvatsara-Pañcāṅgamu	2359
Rājayōgā diviṣayamu	2370
Raṭṭamatamu	2364–2369
Raudri saṁvatsarapañcāṅgamu	2373
Rudhirōdgāri Saṁvatsara pañcāṅgamu	2371, 2372
Ṣaḍvargaṭīka	2382, 2383
Śakunaviṣayamu	2377–2380
Sāmudrikamu	2391–2394
Do. (with meaning) ..	2395
Sārasaṅgrahagaṇitamu	2282–2295
Sarvatobhadra Cakramu (Saṭīkamu)	2384
Sasyānandamu	2385–2390
Śrīmukha Saṁvatsarapañcāṅgamu	2381
Sūtragaṇitamu	2296–2303
Svapnādhyāyamu	2396
Svaracintāmaṇi	2397
Do. (Saṭīkamu) ..	2398
Svaraśāstramañjari	2399
Tāraṇa Saṁvatsara-Pañcaṅgamu	2347
Tithicakramu	2278
Upadēśa Sūtramulu (with meaning)	2309, 2310
Vāstuviṣayamu (with commentary)	2375
Veṅkaṭēśagaṇitamu	2281
Vikramasaṁvatsara Pañcāṅgamu.	2376
Yēṣyakālajñānamu	2311

AUTHOR INDEX.

Name of the author.	D. Number.
Annāmātya	2391-2394
Áruvēla Vīrabhaṭlaiya	2311
Ayyalu and Bhāskara Kavulu ..	2364-2369
Bhāskara Siddhānti	2373
Dōnayāmātya	2385-2390
Honnayya	2337-2340
Kṛṣṇa Siddhānti	2347
Mallikārjuna	2278
Nārāyaṇa Siddhānti-Kārveṭi-nagaram	2324
āvulūri Mallana	2276-2277
Do.	2282-2303
Piḍaparti-Śivarāma Siddhānti.	2308
Piṅgali-Veṅkaṭādri	2275
Ravi Veṅkaṭarāma Siddhānti ..	2359
Sītārāma Siddhānti-Susarla ..	2373
Śivarāma Siddhanti-Piḍaparti.	2376
Śrīpati	2330, 2331
Taḍakamaḷḷa Veṅkaṭakṛṣṇa Rao.	2274
Do. ..	2279
Do. ..	2325
Do. ..	2355
Vallabhāryuḍu	2280

Govt. Oriental MSS. Library, Triplicane P.O., Madras

GENERAL INDEX TO THE DESCRIPTIVE CATALOGUE OF TELUGU MANUSCRIPTS, VOLUME X.

[*Note.* — The names in italics are those of the works described in this volume.]

	PAGE
Abhinava Kāmandakamu	2649
Abhinayadarpaṇamu	2604, 2605
Accyutarāya	2569
Ahōbalakṣētra	2650
Akkamādēvi	2645
Akṣarapraśnamu	2595, 2604, 2596, 2609
Akṣaraśakunamu	2632, 2696
Amāvāsyāsōmavāravratōdyāpanamu.	2570
Amśalu	2594
Ānandasamvatsarapañcāṅgamu.	2598
Āndhra bījagaṇitamu	2563
Annāmātya	2670, 2671
Annamayya	2601
Annaya	2670
Appannaśāstri	2657
Aruvēlavīrabhaṭlayya	2601, 2602
Aṣṭakavargucakramulu	2597, 2636, 2649
Ayyalarāju	2642, 2649
Ayyalu and Bhāskara	2642, 2649
Badari	2568
Ballipalukuphalamu	2639
Ballipaluku Tummuphalamulu.	2639
Basavanṛpāla	2647
Basavarāja	2647
Bhallāpuram Bhōgēśvaraiya	2601
Bhānumaṇḍalamvāru	2601
Bhārgavapañcāṅgamu	2642
Bhāskarācārrya	2568, 2569
Bhāskaraśatakamu (śatikamu).	2674, 2675, 2676
Bhāskarasiddhānti	2654
Bhṛṅgapañcakamu	2580, 2586
Bommabhūvibhuḍu	2644
Bommalāṭā Kāḷaiya	2569
Bommanarapāla	2646
Bōsalapratāpasimha	2654
Bṛhajjātakamu	2640, 2641
Cennamallu sīsamulu	2657
Cennāpalle Cennāreḍdy	2601
Cikkaya Rājakumāruni jātakamu.	2610
Cikkaya Rāju	2611
Cimmana	2571, 2574
Cinacitta	2645
Cinakṛṣṇama	2647
Cinasaṅgarāju	2645
Cinatimmanṛpāla	2646, 2647
Citrabhānusamvatsara Pañcāṅgamu	2611
Daivajña vilāsamu	2628
Dāsarirāja	2645
Daśavidha gaṇitamu	2573
Dhanakīrti	2642, 2649
Dhānyapuri	2593
Diddukūri Nāgappa	2601
Dōnayāmātya	2665, 2666
Dundubhisamvatsara Pañcāṅgamu.	2630
Gaṇḍa dōṣamulu	2636
Gaṇitamu (Trairāśikamu)	2565, 2566, 2591
Gārgya	2642, 2649
Gauḷipalukulaphalamu	2608
Gaurama	2572, 2574, 2576
Gaurīpañcāṅgamu	2596, 2607, 2608, 2616, 2632
Gōpālākṣaramālika	2658, 2659
Gōpālaratnākaramu	2607, 2606, 2621
Gōparājurāmajōgi	2634
Grahabhāṣyamu	2609 2596, 2632
Haribhaṭṭa	2642, 2649
Honnājōsyulu-Parigi	2667.
Honnaiya	2622–2623.
Iṇṭilekkalu	2601
Jaiminisūtramulu	2599, 2600
Jantri pañcāṅgamu	2612–2615
Jātakacandrika	2619, 2620
Jātakacandrikaṭīka	2618, 2619, 2624
Jātakakarmapaddhati (with text).	2616, 2617

PAGE

Jātakālaṅkāramu 2606, 2607, 2620
Jyōtiṣaratnākaramu 2621–2623, 2666
Jyōtiṣaviṣayamu 2580, 2586, 2587, 2623–2627
KaḍamaḷḷakāluvaKāci-Bhaṭlu. 2601
Kaḍupunoppi modalaguvanici-kitsalu 2,660
Kālacakramu 2602, 2621, 2622
Kālajñānamu 2602
Kālanirṇayamu 2596, 2603, 2632
Kāmayya 2634
Kammanāḍu 2571, 2574
Karasthalam-Nāgaliṅgamu .. 2601
Karīvīranna 2601
Kārvēṭinagaramu 2611, 2612
Kāśibālabrahmēśvaruḍu .. 2601
Kasuvāmātya 2670, 2671
Kasuvamantri 2672
Kavidēvēndra 2569
Kavimallana 2574
Kōḍūri Yerrayāmātya .. 2569
Koṇḍaladhīra 2645
Koṇḍalaiya 2646
Koṇḍamantrī 2564
Koṇḍrāju 2644, 2645, 2643
Koṇḍrāju—Ārvīṭi 2649
Kōpaśamanayantra 2657
Kōsūri-Ōbaḷaiya 2601
Krōdhanasamvatsara-Pañcāṅgamu. 2605
Krodhisamvatsarapañcāṅgamu .. 2605
Kṛṣṇadaivajña 2611, 2612
Kṛṣṇanṛpāla 2646
Kṛṣṇapārthiva 2647
Kṛṣṇarāya 2569
Kṛṣṇa Siddhānti 2629
Kṛṣṇāvāstu 2655, 2656
Kṣētragaṇitamu 2564, 2588
Kumāratātācārya 2569
Kumāravāstu 2604
Lekkalu 2654 2655
Līlāvatigaṇitamu 2567, 2569
Liṅgamāmbika 2564
Liṅgamantri 2668, 2670

PAGE

Liṅgavaryuḍu 2666
Mādēṭi-Sarvēśaliṅgam 2677
Mahāvīrācārya 2571, 2573
Mājēṭi Sarvēśaliṅgam 2578
Mallaiya-Caduvula 2671
Mallana-Pāvulūri 2565, 2571, 2574, 2579, 2580, 2586, 2590-2592
Mallarājēndra 2647
Mallikārjuna 2567, 2582
Maṅgarājavarya 2645
Maṅgarājanya 2646
Maṅgavibhuḍu 2645
Mārayāmātya 2668, 2670
Mārkaṇḍēya Stuti 2657
Mēghamālika 2642, 2649
Mīnappayya 2601
Munisvāmi Śrēṣṭhi 2635, 2636
Nāgamantri 2564
Nāgārya 2654
Nakṣatrabhāṣyamu 2641, 2642
Nārāyaṇa—Mugulla 2634
Nārāyaṇabhaṭṭa 2648, 2649
Nārāyaṇa—Munikṛṣṇamācarlu .. 2601
Nārāyaṇa Siddhānti 2611, 2612
Navagrahacintāmaṇi 2630, 2631
Navakhaṇḍavāḍa 2571, 2574
Navaratna Cintāmaṇi 2596, 2631
Nīlakaṇṭha 2647
Nīlakaṇṭharāju 2648
Nimittacūḍamaṇi .. .. 2632—2634
Nṛsimhayantramu 2657
Ōbaladhīra 2647
Ōbanna 2646
Ontimiṭṭa Raghuvīra Śatakamu. 2642, 2649
Pammivāriṇṭi Śubhaprayōjana Kālamulu 2637
Pañcapakṣi Śāstramu 2634
Pañcapakṣi Śāstraṭīka 2636, 2637
Pāpasaṅgama 2645
Parābhava Samvatsara Pañcāṅgamu. 2638
Pārāśarīhōra 2619
Pārlapalli Pāparāju 2601
Pasurupāṭi Rāmi Reḍḍi 2601

	PAGE
Pāvūlūri gaṇitamu	2573
Pāvulūrimallanāmātya	2564
	2572—2574, 2576, 2578
	2581, 2582, 2585, 2588
	2593
Pāvulūrī Mallanārya	2586
Pāvulūru	2571
Pedacittavibhuḍu	2645
Pedakṛṣṇamadēvi	2647
Pedasiṅganapati	2643
Pedatimma	2645, 2648
Pedatimmarāja	2643
Pedatimmarāju	2645, 2649
Pedatimmaśauri	2645
Pedatimmanna	2647
Piṅgaḷiveṅkaṭādri	2564
Piṭhāpura	2571
Pīṭhikāpura	2574, 2629
Prabōdhānandaguru	2569
Prahlāda	2670, 2671
Pratāparudra	2585
Prōlana	2574
Prōlanāryuḍu	2571
Puducchēry	2578
Rāghavasūri	2569
Rājamahēndravaram	2656
Rājarājabhūpāla	2571, 2574
Rājayōgādiviṣayamu	2636, 2652
Rāmacandradharaṇipāla	2656
Rāmacandrapuri	2656
Raṅgarāya	2563
Raṭṭa	2642, 2649
Raṭṭamatamu	2642,
	2649—2652
Raudri Samvatsarapañcāṅgamu.	2654
Rāvi Veṅkaṭarāma Siddhānti.	2639
Rāvu Nīlādrirāya	2629
Rēcamāmba	2668, 2670
Reṭṭamatamvāru	2601
Rudhirōdgāri Samvatsara—Pañcaṅgamu	2653, 2654
Ṣaḍvargadīpika	2636
Ṣaḍvargaṭika	2661, 2662
Śaivapraśamsa	2657
Śakunaviṣayamu	2657, 2658
Śālihōtrīyamu	2668
Sāmudrikamu	2668—2672
Do. (*with meaning*)	2671
Samvatsaraphalamu	2665 2666
Sanatkumāravāstu Śāstramu	2655, 2656
Śaṅkarācāryulu	2601
Śantanuyōgi	2601
Saptaprakaraṇamu	2676, 2678
Sārasaṅgrahagaṇitamu	2566
	2571—2581, 2583—2585
	2588—2589, 2674, 2675
Sarvajñuḍu	2601
Sarvatōbhadra Cakramu Saṭīkamu	2620, 2663
Sasyānandamu	2664—2668
Śatānandapaṇḍita	2564
Siddhāri and Ankanyāsacakramu	2616
Siddhavaṭapuri	2665
Sīlampāṭiguntābhoṭlu	2601
Śivarāma Siddhānti-Piḍaparti	2598, 2599
	2656, 2657
Śivvana	2571, 2572
	2574, 2576
Śrīmukhasamvatsara-Pañcāṅgamu	2661
Śrīpati	2616–2618
	2642, 2649
Śrī Raghunātharāju	2646
Śrī Rāmavidvān-Piḍaparti	2657
Śrī Śaila	2664, 2665
Sūranna	2564
Sūryadēva	2571, 2574
Sūryasiddhānta	2567
Susarla Sītārama Siddhānti	2654
Sūtragaṇitamu	2564, 2565
	2576, 2580
	2586-2594
Svapnādhyāyamu	2672, 2673
Svaracintāmaṇi	2674
Do. (*Saṭikamu*)	2575, 2576
Svaramañjari	2678
Svara Śāstramñjari	2676
Taḍakamaḷḷa-Kṛṣṇa Rao	2568,
	2569, 2635, 2636
Tammaiya-Ātmakūri	2584
Tañjāpura	2638
Tañjāvūru	2654
Tāraṇasamvatsara Pañcāṅgamu.	2628
Timmabhūpāla	2645
Timmabhūpati	2643
Timmarāja	2644
Timmaraju-Ārvīṭi	2649

	PAGE
Timmaśauri	2645
Tirimalarāju	2646
Tirupatipārthiva	2645
Tithicakramu	2566
Tlenākula-Veṅkaṭakṛṣṅama Seṭṭi	2607
Trairāśikagaṇitamu	2586, 2587
Tripurāntaka	2642, 2649
Uḍudaśāpradīpika	2640
Upadēśa Sūtramulu (*with meaning*)	2599, 2600
Vallabhārya	2569
Varāhamihira	2642, 2649
Vāstuviṣayamu (*with commentary*)	2595, 2655
Vaśyayantramu	2657
Vellakōṭa	2656
Vēmanapadyamulu	2674, 2675
Vēmanna	2601
Veṅkaṭācala Śāstri	2575
Veṅkatadharaṇikaḷatra ..	2644
Veṅkaṭadri-Piṅgali	2564
Veṅkaṭakṛṣṇa Rao-Taḍakamalla	2563, 2564, 2612, 2616
Veṅkaṭalakṣmaiya-Kāvali ..	2667
Veṅkaṭapārthiva	2645
Veṅkaṭarāju	2642, 2646, 2649
Veṅkaṭarāmakṛṣṇa Kavulu ..	2649
Vēṅkaṭavibhuḍu	2648
Venkaṭeśagaṇitamu	2569, 2570
Verrigōvindappa	2601
Vidyāraṇyulu	2601
Vikrama Sāhasāṅka	2644
Vikrama Samvatsara-Pañcāṅgamu	2598, 2656
Vīrabhōgavasantarāya ..	2601
Vīrācārya	2572, 2573, 2574–2578, 2581, 2585, 2586
Vīranna	2647
Vīraṇṇarāja	2647
Vīrarāja Samudramu	2654
Virūpākṣādhipa	2648
Viśvēśvaruḍu	2575
Yemmebasavanna	2601
Yēṣyak lajñānamu	2600

A DESCRIPTIVE CATALOGU

OF THE

TELUGU MANUSCRIPTS

VOLUME X.

GAṆITA AND JYOTIṢA.

No. 2274. ఆంధ్రబీజగణితము.

ĀNDHRABĪJAGAṆITAMU.

Substance, paper. Size, $8\frac{5}{8} \times 6\frac{1}{4}$ inches. Pages, 54. Lines, 29 to 35 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, illegible and not free from mistakes.

Incomplete.

A work on Algebra written by Taḍakamaḻḻa Veṅkaṭakṛṣṇa Rao.

Beginning :

సీ. ఆద్యవర్ణముద్రోయ మాద్యపక్షంబున-నన్యపక్షంబున నన్యవర్ణ
మాలను రుచంబులు పుచ్చియాద్యముచేత-నన్యపక్షము భక్తమైన నాద్య
వర్ణోన్మితంబగు వర్ణమొక్కటియందు-వర్ణబాహుళ్యంబు వరలుచోట
నావర్ణసమహారమటుచేసి యవ్వర్ణ-మితిని సాధింపంగ మతినెఱుంగు
మంతోన్మితంబున నలభాజ్యవర్ణంబు-భాజ్యంబు హారంబు భాజకంబు
రూపములక్షేపంబు రూఢిగాఁ గల్పించి-గుట్టక విధినబ్బ గుణము భాజ్య
వర్ణమానము ఫలంబగు హారవర్ణమా-నముగాఁగ భాజ్యంబునందు వర్ణ
ములుగల్గ నష్టాంకములు స్వేష్టకములుచేత-గుణియించి రూపులఁ గూర్చవలయు
నా మితులచే విలోమత నన్యవర్ణ-మితులుగను ముందు మానంబు భిన్నమైన
మఱియు గుట్టక మొనరింపు మచట వర్ణ-మన్యమగుదానిచే వ్యస్తమానమగును.

End :

ఉత్క్రమమున షమశోధనము చేయుచు ....

* * * *

ఇట్లంతట క్రియోపసంహారము చేసి ..... మతిమంతులచే నొక్కెడ బుద్ధియే బీజం బౌనర్చి సాధించబడుచుండును.

నిగమనము.

క. హారితసగోత్రసముద్భవ, వరరంగారాయ కృష్ణవరగణకునిచే
నగనైకవర్ణమధ్యము, హరణము సోదాహృతికత నాంధ్రం బయ్యెన్.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తెలుఁగుగా గుర్తింపరానిదై యున్నది. కాగితములు చాల శిథిలములుగా నున్నవి. గ్రంథపాతములు అమితము.

తడకపల్లె వెంకటకృష్ణ రావుగారు రచియించిన బీజగణిత మిది.

No. 2275. క్షేత్రగణితము.

KṢĒTRAGAṆITAMU.

Substance, palm-leaf. Size, $12\frac{3}{4} \times 1\frac{1}{8}$ inches. Pages, 4. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good and full of mistakes.

Begins on fol. 25*a*. The other work herein is :—1*a*. Sūtragaṇitamu. Incomplete.

A work on Geometry by Piṅgaḻi Veṅkaṭādri. Written on the lines of the work by Pāvulūri Mallana.

Beginning :

క. ధాత్రిఁ బురాతన రచిత, క్షేత్రంబులు చూచి వానినెల్లను నోజా
సూత్రము చెప్పెద నంబుజ, నేత్ర సరస్వతికి మ్రొక్కి నిరుపమ భక్తిన్.

క. రవిచంద్రాదిగ్రహములఁ, గవివర్యుల బుధుల నఖిల గణకోత్తములన్
బ్రవిమలభక్తి భజింపుచు, సరసయ ? గౌతమాఖ్య సంయమి గొల్తున్.

సీ. శ్రీగౌతమాన్వయ శేఖరుండైనట్టి-భవ్యశతానంద పండితుండు
సరవి పింగళివంశ జలధిశశాంకుఁడై-కరమొప్ప మద్వంశ కర్త్రయగు
అట్టి యన్వయమున ననఘుండు సూరన్న-కవిసార్వభౌముఁడై గణన కెక్క
నయమార్గచరితుండు నాగమంత్రీంద్రుండు-మత్పితామహుఁడు నమ్మహిత
యశుఁడు

ఘనశరౌదార్యుఁడు ఘనుఁడు మజ్జనకుండు-గురుయుక్తి సురమంత్రి కొండమంత్రి
అమితసద్గుణశీలయగు లింగమాంబిక-జనయిత్రి సత్కీర్తి చతురపత్రి ?
దశరథానందవంశచే వరసుబుద్ధి-ధనరుచున్నట్టి శ్రీవేంకటాద్రి యనఁగ
బ్రవిమలసుకీర్తి వర్తిలఁ బ్రబలుచుండు-రచన వర్ణింతు గణితంబు లక్షణంబు.

End :

సమచతురము నడుము మిఱ్ఱు పల్లంబు అయినందున సూత్రము :—

క. నిడుపులు మూఁడును గూడుచు, త్రిభాగము చేసి నిల్పి వెడల్పు మూటి మూఁడో
భాగమున జెప్పవచ్చు, సమచతురము నడుము మిఱ్ఱు పల్లంబులకున్. (?)

(వి-వి.)—

అసమగ్రము. ఆరంభము అల్పభాగము మాత్రము గలదు. వ్రాఁత మంచిదిగాదు. తప్పులమయము. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పింగళి వేంకటాద్రి రచించిన క్షేత్రగణిత సూత్రములు ఇందు గలవు. పావులూరి మల్లన గణితపద్ధతి ననుసరించి యాతఁడు దీని రచించెనట.

No. 2276. గణితము (త్రైరాశికము).

GAṆITAMU (TRAIRĀŚIKAMU).

Substance, palm-leaf. Size, $18\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 11. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, good, but not free from mistakes.

Begins on fol. 1*b*. The other work herein is :—7*a*. Sūtragaṇitamu. Incomplete.

On the Rule of Three. Contains portions from Mallana's work, as well as from those of other authors.

Beginning :

సప్తమరాశికానకు.

వెడల్పు ౨, నిడివి ౧౨ ఇటువంటి వస్త్రాలు నగలు ౧౦౦ కి దీని క్రయం గుణ కానకు వెడల్పు 3, నిడివి ౧౫ యిటువంటి వస్త్రాలు నగలు ౮౦ కి క్రయం గ. ౧౩౫.

ఇందుకు సూత్రం :—

పొడవుంచి గుణకం 80, 15 ల్లు ; 1200, 1200, 3, 3600, 3600, 90 లు ; 324000 ఇందుకు భాగహారం నగలు 100 నుంచి 100, 12, 1200, 2, 2400 చేత భాగించగా గ. 135.

End :

విషమయేకాదశ సంఖ్య.

మందం 4, పొడవు 5, వెడల్పు 6, గలరాళ్లు 8, ఆమడలు 5, గ. 10 ఇ, మందం ౯, పొడవు 8, వెడల్పు 9, రాళ్లు 12 కి క్ర. గ. 72 ఇస్తే ఆమడలు ఎన్ని.

(వి-వి.)—

ఆద్యంతములు లేవు. అసమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు చాలఁ గలవు.

త్రైరాశిక గణిత సూత్రములును, కొన్ని లెక్కలును, వానిఁ గనుఁగొను పద్ధతులును నిందు వ్రాయఁబడినవి. పావులూరి మల్లన గణితములోనివియు, అన్యదీయములును నిందుఁ గలవు.

ఇందీయుత్తర గ్రంథము గలదు :—

7a సూత్రగణితము.

No. 2277. గణితము (త్రైరాశికము).

GANITAMU (TRAIRĀŚIKAMU).

Substance, palm-leaf. Size, 14¼ × 1⅜ inches. Pages, 8. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

This appears to be a portion from Sārasaṅgraha Gaṇitamu.

Beginning :

క. శ్రీవల్లభు ననవరతము, భావంబున నిల్పి ధరణిఁ బ్రఖ్యాతముగా
నే వినిపించెద గణిత, ప్రావీణ్యులు సంతసింప (రాజా నిత్యమూ ?) ?

క. ధారుణిలో లౌకికవ్యవ, హారంబులు గానఁబడును నది యెట్లనినన్
ఘోరనిశాటవనంబుల, నీరజసఖుఁ డుదయశిఖరి నిలిచిన భంగిన్.

క. విమలంబగు రాజా ని, త్యము గుణియించంగ నేర్చు నతనికి భూలో
కములోని వ్యవహారము, లమరఁగ నెప్పుడును కరతలామలకమగున్.

ఉ. పర్విన యంధకారములు వాపెడు భానుని భంగి నేగముల్
సర్వముఁ బాపు నీగణిత శాస్త్రములిట్టివి చూచినంతలో
నుర్విని గల్గు లెక్కలుపయోగ్యము సర్వము గానవచ్చు త
ద్గర్వమువిడ్చి చూచినను గామ్యఫలంబును లోకపూజ్యమున్.

వ. తత్ప్రకారంబు లెట్టిదనిన.

క. నయముగఁ ద్రైరాశికమూ, రయఁబంచమ సప్తనవమ రాశికములు ని
శ్చయమవి నాల్గువిధంబులు, న ఌ న ....స్తమెన్ననగుఁ దెలియంగన్.

End :

గీ. రెండువేలు పోక ప్రీతితోడుతనమ్మ-ఫలము లెక్క మూఁడు పాతికయును
వీస మొక్కటయిన వెలయంగఁ బోకలు-మూఁడు లక్షలమ్మ మూల్యమెంత.

ఒడ్డు పోకలు 2000 కి క్రయం 93 వైనం పోకలు 300000 కి లబ్ధం యెంత అంటేను. ఇది గుణించే క్రమం. కడ రాశిపోకలు 30000౦.

(వి-వి.)—

అసమగ్రము. త్రైరాశికముకూడ అసమగ్రముగా నున్నది. ఆకులు క్రమముగా లేవు. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

ఇదియు సారసంగ్రహ గణితములోని భాగమగును.

No. 2278. తిథిచక్రము.

TITHICAKRAMU.

Substance, palm-leaf. Size, 15¾ × 1¼ inches. Pages, 38. Lines, 7 or 8 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Incomplete.

A work which contains useful information for preparing an almanac; written by Mallikārjuna in Sanskrit. A brief commentary in Telugu is included in this.

Beginning :

శ్రీమత్సురాసురారాధ్యచరణాంబురుహద్వయామ్
చరాచరజగద్ధాత్రీం చండికాం ప్రణమామ్యహమ్.
సర్వ.........ర్యాణామనుజో మల్లికార్జునః
తిథిచక్రం స్ఫుటం వక్ష్యే గణకాభీష్ట సిద్ధయె.
తదేవ సూర్యసిద్ధాంతసమ్మతం హి కరోమ్యహమ్
వేదవిద్యాన్ దైవవిద్యాన్ (?) శ్రుతిసంస్కార భేదతః.
షష్టిరష్టాదశగుణితం
వ్యపగత సంవత్సరేణ సమ్మిశ్రమ్ ।
నవగగనాబ్ధిసమేతం
శకనృపకాలం విజానీయాత్.

టీక. 60 చెట్టి 18 గు. గత సంవత్సరాలు కలయంగూడి 409 కలయంగూడి తేను శకవర్షాలౌను.

End :

కార్త్యేన శశిక్రాంతౌ క్వచిత్క్వచిత్ క్షేపసంస్కృతిస్తత
క్రాంతేస్స్వామ్యా సిద్ధేరిత్థం ప్రోవాచ రోమశో భగవాన్.
... .కన్యాయనం ౧౩-౫౦, తులాయనం ౧౫-౪౫

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత చక్కనిది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాఠములు చాలఁ గలవు.

సంస్కృతమున మల్లికార్జునుఁడను విద్వాంసుఁడు రచించిన పంచాంగ రచనోపయోగి గ్రంథమిది. తిథిచక్రమను పేరుగల యీ గ్రంథమునకుఁ గొంత తెల్గుటీకకూడఁ గలదు.

No. 2279. లీలావతీ గణితము.

LĪLĀVATĪGAṆITAMU.

Substance, paper. Size, 5½ × 8⅝ inches. Pages, 351. Lines, 34 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good but almost free from mistakes.

Incomplete.

This is a Telugu rendering of the Sanskrit work by Bhāskarācārya dealing with various mathematical problems. The author is Taḍakamalla Veṅkaṭa Kṛṣṇa Rao. The work is dedicated to God Nārāyaṇa of Badari.

Beginning :

శా. శ్రీమద్యోగిజనాగ్రగణ్యతయు నిస్సీమప్రభావంబు భ
క్తామేయేష్టఫలప్రదాయతియుతిన్ దాఁ బూని నిష్కామతా
శ్రీమీఱన్ బదరీవనాశ్రమమునన్ జెల్వొందు నారాయణ
స్వామిన్ మద్గురుపట్టభద్రు నఖిలేష్టావాప్తికై గొల్చెదన్.

సీ. గారవంబున లోకకల్పనాచాతురి-గనుబోడ్డు బిడ్డనిఁ గనిన మేటి
కడుఁ గ్రొవ్విన హిరణ్యకశిపాది దనుజులఁ-దునుమాడ నలఁతియౌ దొడ్డజోదు
లలితకటాక్షంబులనె సిరుల్నిండింప-గలమానినీమణిగల గృహస్థు
తలఁచిన నిఖిల పాతకములఁ జెఱుపార్ప-నలఁతులౌ నామముల్గల మహాత్ముఁ
డఖిల జగముల బొజ్జలో నణఁచువేలు-పాది నారాయణుఁడు సంతతాదరమున
నాయురారోగ్యభోగభాగ్యాదు లొసఁగి-చిత్తమిగురొత్త మమ్ము రక్షించుఁగాత!

* * * *

సీ. మధ్యందినాదిత్య మండలద్యుతిఁ బోలె-బ్రహ్మతేజంబుట్టిపడి వెలుంగ
అభ్రసంగతశరదభ్రంబువలె మేన-శుభ్రతేజము గడుఁ బూడ నొప్ప
కనుల వేష్టితభృంగ గణమట్లు కెంగేల-నలినాక్షమాల గ్రన్నన చలింప
పరిపూర్ణసోమబింబముఁబోలు మోమున-రాజితోర్ధ్వత్రిపుండ్రంబు మెఱయ
మద్గురుఁడు వేంకటాచార్య మణిమదీయ
స్వప్నమున సన్నిధి యొనర్చి సంభ్రమాన
నెదురుపడి తోడితెచ్చి తన్మృదుపదముల
కేను మ్రొక్కిన దీవించి యిట్టులనియె.

క. విను వత్స లీలావతి, యనఁ బరగిన గణితశాస్త్రి మంత్రముగా నీ
వొనరిచి మద్గురు బదరీ, వననిలయునాథుఁ జేయు వాంఛిత మొదవున్.

క. అదిగాక నాకటాక్షము, నదనంతనె విదితమయిన నా శాస్త్రమ్ము మ
ద్హృదయోల్లాసము గొలుపున్, బదరీవననిలయుకరుణఁ బడయుట గొలుపున్.

క. ఒనరుపుమని యుపదేశం, బొనరించి తిరోహితత్వ మొందిన నా వెం
కటనె మేల్కని కరణీయము, లొనరిచి హితవితతిఁ గొలుపు సంతసనయై.

End :

సీ. యతిహీన గుణభాగ కృతికృతిమూలము-ల[illegible]కర్మము లమర్చినట్టి
[illegible]నజుణషట్కంబు ఘనపూర్ణషట్కంబు-నవ్యక్తషట్కంబునందు ద్వివిధ
మును గరణీషట్కమును గరణీమూల-షడ్విధభేదముల్ జతయొనర్ప
షట్త్రింశతంబులై జానగుపరికర్మ-భేదంబుఁ గుట్టక పృథులవిధిగా

వర్గప్రకృతియు నామీఁద వన్నెమీఱు-చక్రవాళవిధానంబు సర్వబీజ
మునకు నుపయోగమగుఁ గాన మున్ను గాఁగ-గణితసంక్షేపలీలమై ఘణితమయ్యె.

క. గణకానందదమగుచును, గణకమనీషాభివృద్ధిఁ గడువడిఁ జేయన్
గణఁగెడు బీజమునింకిటు, ఘణితంబగు షడ్విధముల బహుచిత్రగతిన్.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

భాస్కరాచార్యులవారు సంస్కృతమున రచియించిన లీలావతీగణిత గ్రంథమునకిది తెలుఁగు నేఁత. తడకమళ్ల వెంకటకృష్ణరావుగారు దీనికిఁ గర్త. గ్రంథమిది బదరీనారాయణదేవున కంకితము సేయఁబడినది.

No. 2280. లీలావతీగణితము.

LĪLĀVATĪGAṆITAMU.

Substance, palm-leaf. Size, 16⅞ × 1⅝ inches. Pages, 40. Lines, 8 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair, almost free from mistakes.

Incomplete.

Same work as that described under R. No. 135. The author is Vallabhārya also known as Kavidēvēndra, son of Rāghava Sūri. He wrote it at the instance of Bommalāṭa Kāḷaya, an officer in the Court of Acyutarāya.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము చాలఁ గలదు. గ్రంథపాతములు గలవు.

శ్రీ కర్ణాటాధీశ్వరులగు కృష్ణరాయలయు తత్ సోదరుఁడునగు నచ్యుతదేవరాయలయుఁ గాలమున నున్న కవిదేవేంద్రాపరనామధేయుఁడును, బ్రహ్మానందగురుశిష్యుఁడును, హరిత గోత్రుఁడును, కోదూరి యెల్లయామాత్య పౌత్రుఁడును, రాఘవసూరిపుత్రుఁడునగు వల్లభార్యుఁడు దీనికిఁ గర్త. అచ్యుతరాయాస్థానోద్యోగి, బొమ్మలాట కాళయ యేతత్కృతి ప్రేరకుఁడు. ఆతఁడు కుమారతాతాచార్యుని శిష్యుఁడు. ఈ గ్రంథము ఆర్. నెం 135 రున వర్ణితము. విశేషములక్కడ చూచునది.

No. 2281. వేంకటేశ గణితము.

VĒṄKAṬĒŚA GAṆITAMU.

Substance, palm-leaf. Size, 15 × 1 inch. Pages, 34. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair, but not free from mistakes.

Begins on fol. 1*a*. The other works herein are :—19*a*. Amāvāsyā-sōmavāravratōdyāpana, etc.

Incomplete.

Similar to the work described under No. 2282. This is only about multiplication. The name, etc., of the author are not known. The work has been dedicated to God Veṅkaṭēśvara and hence the title of the work.

Beginning :

క. శ్రీ వేంకటేశ భక్తజ, నావనసంశీలయిందిరాత్మాలోలా
దేవాధిదేవ యుష్మ, త్సేవకునిఁగ బ్రోవు నన్ను స్థిరతర కరుణన్.

తే. అవధరింపుము భవదాఖ్య నంకితముఁగ-విన్నవించెద గణితంబు వేడ్కతోడ
రాశిగుణకంబు లబ్ధమేర్పడఁగఁ బద్య-ములను రహిమీఱ వేంకటాచలవిహార !

క. శరధియుగ సోమసంఖ్యలు, స్థిరముగ నిడి నాగసంఖ్యచేత గుణింపన్
గరబాణశశాంకేందులు, సరసగతిన్వచ్చు శేషశైలాధీశా !

వ. ఒద్దు-శరధి చతుస్సముద్రాలు 4, యుగ చతుర్యుగాలు 4, సోమ-చంద్రుడు-1, గుణ్యం-నాగ-అష్టదిగ్గజాలు 8, లబ్ధం-కర-చేతులు-బాణ-పంచబాణాలు 5, శశాంక చంద్రుడు , ఇందు, చంద్రుడు 1.

End :

వ. ......దుగ-బొట్లులనఁగా దుగ రెంటికి సంజ్ఞ, బొట్లు, సున్నలకు పేరు గనుక రెండు సున్నలు 00, ప్రొద్దునుద్దులనఁగా ప్రొద్దు-సూర్యుడు-సూర్యునికివృద్ధి-జోడు గనుక-చంద్రుడు 1.-నెలనఁగా చంద్రుడు 1, ఈ శబ్దానకు లక్ష్యం పూర్వకవి ప్రయోగం.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు గలవు.

ఇది డి. నెం 2282 రున వర్ణితమగు గ్రంథమును బోలినది. కాని యిందు గుణకార భాగము మాత్రమే గ్రహింపఁబడినది. కర్తను గూర్చి యేమియు నెఱుఁగరాదు. ఇది వేంకటేశ్వరాంకితము. కనుకనే యిది వేంకటేశ్వరగణితమను పేర వ్యవహృతము. పద్యముల క్రింద టిప్పణికూడఁ గలదు.

ఇందు గ్రంథాంతరము గలదు :—

19a అమావాస్యా సోమవారవ్రతోద్యాపనాదికము.

No. 2282. సారసంగ్రహ గణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, paper. Size, 12¼ × 8⅛ inches. Pages, 38. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Begins on fol. 78*a*. of the manuscript described under D. No. 446.

Incomplete.

This is a Telugu version of the Sanskrit work by Mahāvīrācārya. The work is also known as Pāvulūri Gaṇitamu. The author is Mallana, who lived at Pāvulūru. For details see extracts below.

Beginning :

శ్లో. శ్రీకంఠం సగుణం సమస్తజగతాం కర్తారమీశం గురుం
భూతోయానలచంద్రసూర్యపవనవ్యోమాత్మమూర్తిం విభుమ్
నిత్యానందమయోఽపి యో గిరిజయా సార్ధం ప్రజావృద్ధయే
మాయాయోగముపైతి తం శివకరం వందే శివం శ్రేయసే.

క. ప్రణమిల్లి శివున కీక్రియ, నణిమాదిగుణాస్పదునకు నభినవ సంఖ్యా
మణిదీప్తి సారసంగ్రహ, గణిత సముద్రంబు దనువఁ గడఁగితిఁ బ్రీతిన్.

శా. ఆర్యాద్రిగ్రహసంచరగ్రహణకాలాన్వేషణోపాయముల్
దర్కవ్యాకరణాగమాదిబహుశాస్త్రప్రోక్తనానార్థ సం
పర్కాభివ్యవహారముల్ భువనరూపద్వీప విస్తారముల్
దర్కింపన్ గణితప్రవృత్తి వెలిగాఁ దర్క్యం బెఱింగించునే.

క. కావున గణితము తెలుఁగున, గావింపఁగఁ గడఁగితిని సుకవిమల్లన గౌ
రీవల్లభచరణసరో, జావాసిత చిత్త మధుకరాత్ముఁడ నగుచున్.

క. ఇలఁ గమ్మనాటిలోపల, విలసిల్లిన పావులూరి విభుఁడను సూత్రా
కలితాపస్తంబద్విజ, కులతిలకుఁడ వినుతగార్గ్య గోత్రోద్భవుఁడన్.

ఉ. శ్రీలలనేశుఁ డుద్ధనృపశేఖరుఁడై చను రాజరాజ భూ
పాలకు చేతఁ బీఠపురపార్శ్వమునన్ నవఖండవాడయన్
ప్రోలు విభూతితోఁ బడసి భూరిజనస్తుతుఁడైన సత్కళా
శీలుఁడు రాజపూజితుఁడు శివ్వన పుత్త్రుఁడు మల్లఁడున్నతిన్.

ఉ. శ్రీ నిలయుండు సివ్వనయుఁ జిమ్మనయున్ గుణిసూర్యదేవుఁడున్
ధీనిధి ప్రోల నార్యుఁడును దేజమునన్ రవితుల్యుఁడైన యా
సూనుల నల్వురం బడసె సూరిజనస్తుత సత్యభారతీ
జ్ఞానులఁ బద్మగర్భువదనంబులు నాలుగుఁ బోలు వారిలన్.

క. గోత్రపవిత్రుఁడు సద్గుణ, పాత్రుండగు సివ్వనకును బలితాలతుభచా
రిత్రారుంధతి గౌరమ, ధాత్రీ సతి కిద్దఱకును దనయుఁడ జగతిన్

సీ. భానురసంజ్ఞా ప్రపంచాధి వేది (లి?) త-సకలార్థ పరికర్మ జలసమృద్ధి
భిన్నాధికార గంభీరాంత రాళంబు-గాఢప్రకీర్ణక గ్రాహవితతి
త్రైరాశికోర్మి సంతానంబు మిశ్రిత-సూత్రమణిప్రభా శోభితంబు.
వర్ణితక్షేత్ర విస్తీర్ణ ప్రభావంబు-లాలితఘాత పాతాళతలము
కరణసంశ్రిత ఛాయాధికార వేల-మఖిల విద్వజ్జన ఘోషమగుచు బర
గణిత వారాశి సంఖ్యాన మణిగణంబు-సుద్ధరింపంగ నజునకు నోపనగునె.

క. అయినను దనుతమ శక్యం: బయినంత యెఱింగి చెప్ప నగు నెవ్వా కెం
దయినను గావున సూత్రిత, మయినతదంశంబు చెప్ప నగు నిజబుద్ధిన్

* * * *

దశగణిత నిర్ణయము.

వ. మఱియు నామ్నాయంబులకుఁ బ్రణవ(ప్రాయంబునుం)? బోలె సకల గణిత సారంబులకు ప్రథమ పరికర్మంబైన గుణకారఖ్యాతి నొప్పు గుణకారంబును, భాగనిర్ణయ నిర్వర్తనంబగు భాగహారంబును, క్షేత్రగణితప్రమాణ నిర్ణయస్వరూపంబై విలసిల్లు వర్గవర్గ మూలంబును, వాణిజ్య వ్యవహారపదంబై ఆయవ్యయ నిర్ణయంబులకు నాలయంబై సంకలిత వ్యుత్కలితంబులనఁ జెప్పనొప్పు నయ్యష్టాధికారంబులం గలిగిన సారసంగ్రహ గణితంబును, భిన్నవ్యవహారపదంబై భిన్నప్రశ్నల కాధారంబై యతిసూక్ష్మవికీర్ణంబైన భిన్న గణితంబును, బుద్ధికి నిలయంబై యుక్తిప్రచలనకు వశంబై సూక్ష్మవిచక్షణనిర్ణయంబైన ప్రకీర్ణగణితంబును, క్రయవిక్రయ జీవితకృషి మొదలయిన సకల లోకవ్యవహారంబుల కునికిపట్టయిన త్రైరాశిక పంచరాశిక సప్తరాశిక నవరాశిక యేకాదశరాశికంబులం గల విషమసంఖ్యాది నిర్ణయంబైన త్రైరాశిక గణితంబును, సువర్ణ రత్న రజత తామ్ర చామర కర్పూర గంధ కస్తూరికాది వస్తు క్రయ విక్రయ తులానిర్ణయ ప్రపంచ మేళనంబైన మిశ్రిక గణితంబును, చతురశ్రత్రికోణవృత్తధనుర్మురజా(వజ) శూర్పాకారాంతర్బహిఃకోణంబులు మొదలయిన క్షేత్రగణిత ప్రమాణనిర్ణయ వ్యవహారప్రాంతంబగు క్షేత్ర గణితంబును, వాపీకూపతటాక 'కృతవహిత్యాది?' వాహినీజాత వ్యవహార పరీక్షాలక్షణంబైన ఖాతగణితంబును, ప్రాసాద గోపురస్తంభచ్ఛాయావిధాన 'వలరిబితదిచక్షణిచ్ఛేద?' నిర్ణయంబైన ఛాయాగణితంబును, మొదలుగాఁగల సకల గణిత సారంబెల్ల సంగ్రహింపం బడసి కొంతకొంత గురూపదిష్టప్రజ్ఞావిశేషంబున బుధుల యనుగ్రహంబువలన నయ్యష్టాధికారంబులం గలిగిన యాంధ్రభాషా గద్య పద్యరూపంబుల వివరించెద.

Colophon :

ఇది శ్రీవీరాచార్యకృత పావులూరి మల్లనామాత్య విరచితంబైన సారసంగ్రహ గణిత శాస్త్రంబునందు సంజ్ఞాధికారము.

* * * *

"ఇది శంకరపదకమలమధుకరాయ (మాణ) పావులూరి మల్లికార్జున భట్టప్రణీతం బైన సారసంగ్రహ గణిత ప్రకారంబునందు గుణకార భాగహార వర్గువర్గమూల ఘన ఘనమూలసంకలిత వ్యుత్కలితంబున(?) జెప్పనొప్పు నెనిమిది పరికర్మంబులయేను సకలాధికారంబులకు సమయంబులై ప్రవర్తిల్లు ప్రథమ గుణకార సూత్రం బెట్టిదనిన

* * * *

ఇది శ్రీ వీరాచార్యకృతౌ పావులూరి మల్లనార్య ప్రణీతంబైన సారసంగ్రహ గణిత శాస్త్రంబునందు ప్రథమ పరికర్మ గణితంబునందు ప్రథమ గుణకారం సమాప్తము

End :

ఏకాదశరాశికం.

సీ. దేవాలయం బొకటి తిరముగా గట్టించ-దలచియు .... ధరణివిభుఁడు
నిడుపుషోడశసంఖ్య నెమ్మితో వెళుపును-వేదసంఖ్య మూళ్లు వెలయఁగాను
పొడుగు నేత్రసంఖ్య పొందుగా రాళ్లను-అబ్ధిసంఖ్య చేత సమరనయ్యె
ఋతుసంఖ్యకోసుల రూఢిగా విలయయు-పదహారు వరహాలు బాగుగాను
ఇట్టి విల్వ దీర్చి యెలమితోఁ దెమ్మన్నఁ-దెచ్చిరపుడు ప్రజలు తెల్వితోడ
సూర్యవేద...... షట్ సామజంబులు-వీటి కెంత విలువ వెలయఁ జెపుమ !

టీక. 16-4-2-4-6-16-12-4-2-6-8. ఈ క్రమంగా రాసులబెట్టి యుచ్చరాసులు 5 ద్రవ్యరాసుల దనుకా యెచ్చ గుణిస్తే 73728 అవతల ప్రమాణ రాసులు గుణించినవి 3072 ఆరాశికింద భాగిస్తే 24 వరహాలు వచ్చెను. ఈ ప్రతే వేరాతిస్తంభములు ని. 16, వెళుపు 4, పొడుగు మూళ్లు 2, ఇటువంటి రాళ్లు 4, ఆరు క్రోసులనుండి తెస్తె ధర పదహారు వరహాలు ఇస్తాం తెమ్మంటేను ఆ చొప్పున వెళ్లి చూస్తే అక్కడ లేవు గనక అవతలికి వెళ్లి నిడుపు మూళ్లు 12, వెడల్పు 4, పొ. 2, రా. 6, కోసులు 8 దింటనుంచి తెచ్చినారు గనుక వీటికి యెంతాయెనంటే 24 వరహాలు చెప్పేది.

శ్లో. యాభా? విహారణేగుణితం
ప్రమాణేన విభాగితా
త్రైరాశిక మిదం జ్ఞేయం
గణితశాస్త్ర మిదం ఫలమ్.

త్రైరాశికం సమాప్తము.

(వి-వి.)—

అసమగ్రము. కృత్యవతరణిక, సంజ్ఞాధికారము, ప్రథమ గుణకారసూత్రము, భాగహార సూత్రము, త్రైరాశిక సూత్రములిందు గలవు.

మహావీరాచార్యుఁడు, సంస్కృతమున రచియించిన సారసంగ్రహగణితమున కిది తెలుగు సేత. దశవిధ గణితమనీ, పావులూరిగణితమనీ యిది పేర్కొనఁబడుచున్నది.

కమ్మనాటిలోనిదగు పావులూరు గ్రామమునకు విభుఁడు (కరణము) ను, గార్గ్యగోత్రుఁడును నగు కవిమల్లన దీనికిఁ గర్త. ఆతని వంశవృక్ష మిట్టిది.

సివ్వన
|
మల్లన
|
సివ్వన (భార్య గౌరమ). — చిమ్మన — సూర్యదేవ — ప్రోలన
|
మల్లన.

ఇందు సివ్వన పుత్త్రుఁడగు మొదటి మల్లన యాంధ్ర నృపశేఖరుఁడయిన రాజరాజ భూపాలకునిచే పీఠికాపురము దగ్గఱ నవఖండవాడ యను గ్రామము నగ్రహారముగాఁ బడసినవాఁడు. సివ్వనకు, గౌరమకుఁ గుమారుఁడయిన రెండవ మల్లన, ప్రస్తుత గ్రంథమునకుఁ గర్త. ఈ ప్రతిలో గద్యములు రెండు తెఱఁగుల నున్నవి. రచనము గూడ భిన్నవిధముల నున్నది. పావులూరి మల్లనార్యుని రచనమున నిటీవలివారి రచనములు కలసి గ్రంథము తబ్బిబ్బయియుండును.

ఇందలి గ్రంథాంతరములకు డి. నెం 446 ను జూచునది.

No. 2283. సారసంగ్రహగణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, $18\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 136. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good, and not free from mistakes.

Incomplete.

Contains portions from Mallana's work and also from other works on the subject.

Beginning :

శ్లో. శ్రీకంఠం సగుణం సమస్తజగతాం కర్తారమీశం గురుం
భూతోయానలచంద్రసూర్యపవనవ్యోమాత్మమూర్తిం విభుమ్
నిత్యానందమయోఽపి యో గిరిజయా సాకం ప్రజావృద్ధయే
మాయాయోగముపైతి తం శివకరం వందే శివం శ్రేయసే.

Colophon :

ఇది వీరాచార్యకృత పావులూరి మల్లనామాత్య విరచితంబైన సారసంగ్రహ గణితశాస్త్రంబునందు ప్రథమ గుణకార సూత్రము సమాప్తము.

గీ. మేలుగ నెసిమిది యొక్క శ
వాలయముగ కంబుజంబు లర్పించినచో
నీ లెక్క నూట నలువది
నాలుగు భువనముల కెన్ని నళినదళాక్షా.

* * * *

ఇది శ్రీ శంకరపదకమలమధుకరాయమాన పావులూరి మల్లికార్జున ప్రణీతంబైన గణిత శాస్త్రంబునందు సారసంగ్రహ గణితంబున ప్రథమ పరికర్మంబైన గుణకార సూత్రము సమాప్తము.

* * * *

(తర్వాత నీ క్రింది వ్రాంత గలదు !) —

" అంగీరస నామ సంవత్సరం ఆడి నెల 21 వ తేది శనివారంవరకు శ్రీమతు వెంకటాచలశాస్త్రి పుత్రుడైన విశ్వేశ్వరుడు స్వహస్తంగా స్వంతానకు వ్రానుకున్న పావులూరి గణితశాస్త్రం సంపూర్ణం. "

* * * *

" సారసంగ్రహ గణిత శాస్త్రంబునందు తృతీయవర్గు. "

క. " తొమ్మిది సున్నయు నాఱును, నిమ్మహిలో నొకటిఁ బెట్టి యిందులశోనక నెమ్మిఁ బ్రభవాదిఁ గూడిన, నమ్మతముగఁ జెప్పవచ్చు శకవర్షంబుల్. "

* * * *

క. ధాత్రిఁ బురాతన రచిత, క్షేత్రంబులు సూచి వాని కెల్లనునోజా సూత్రము చెప్పెద నంబుజ, నేత్ర సరస్వతికి మ్రొక్కి నిరుపమభక్తిన్.

* * * *

ఇది శంకరపద్మకమలమధుకరాయమాణ మల్లికార్జున ప్రణీతంబైన దశవిధ గణిత ప్రోక్తంబునందు షష్ఠక్షేత్ర గణితము.

క. (ధారుణి)ని బూర్వకల్పిత, మారంగాఁ జూచి హేయ నందులసారం బాగయి వర్ణించెద నే, నేరుపుతో హరునిఁ దలఁచి నిరుపమభక్తిన్.

వ. అందు షష్ఠక్షేత్రగణితంబు సెప్పిన తదనంతరంబు సప్తమఖాత గణితంబు సెప్పెదు నది యెట్టిదనిన.

End :

గీ. నయనముల నెత్త కేల్మొక్కన్న లబ్ధంబు
కానులుగా నెఱింగికొనిన యట్లు
క్రోలి యడుగు భావి కోటుకట్టును దీర్ఘ
సూక్ష్మఘతములకు సూత్రమిదిరా.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు. ఇందు క్షేత్రఘాతాది గణితములకు రేఖావిన్యాసముతో లక్ష్యములు చిత్రింపఁబడినవి.

పావులూరి మల్లన సారసంగ్రహ గణిత భాగములతో నితరులు రచించిన గ్రంథ భాగములు నిందుఁ జేరియున్నవి. అట్లనుటకు దాహరణగా నిందుదాహృతమగు పద్య మొకటి శాలివాహనశక సంఖ్యాగణనార్థమయినది పదునేడవ శతాబ్దికి సరిపడదగినది కలదు.

No. 2284. సారసంగ్రహగణితము.

SĀRASANGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 22. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other work herein is :—12*a*. Sūtragaṇitamu. Incomplete.

Written by Pāvulūri Mallana. Contains only the rules of multiplication.

Beginning :

శ్లో. శ్రీకంఠం సగుణం సమస్తజగతాం కర్తారమీశం గురుం

* * * *

క. గోత్రపవిత్రుఁడ సద్గుణ, పాత్రుండగు శివ్వనకును బతిహిశుభచా
రిత్రారుంధతి గౌరమ, ధాత్రీ సతి కిర్వురకును దనయుఁడ జగతిన్.

End :

గీ. తురగ గగనేందుదిగ్గజతోయజారి- కరశరక్షితిహిమకరగతులనిల్పి
అగ్ని సంఖ్యఁ బెంచి యమరంగఁ జెప్పుమా-గణక తిలక మాకుఁ గ్రమముతోడ.
గుణకం 3, వద్దు 4115218107.

Colophon :

ఇది శ్రీ వీరాచార్యకృత పావులూరి మల్లనార్యప్రణీతంబైన సారసంగ్రహ గణిత శాస్త్రంబునందు ప్రథమ పరికర్మ గణితంబునందు ప్రథమ గుణకారం సమాప్తము.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పరికర్మ గణితమని, అష్టాధికార గణితమని పేర్కొనఁబడు ప్రథమ గణితమున గుణకారాధికారము మాత్ర మిందుఁ గలదు. ఇది పావులూరి మల్లన రచనము.

ఇందలి యితర గ్రంథము గాదు :—
12a సూత్రగణితము.

No. 2285. సారసంగ్రహగణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 7. Lines, 4 or 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 20*b* of the manuscript D. No. 2298.

Incomplete.

Contains only a small portion of Mallana's work dealing with additions.

Beginning :

క. అందముగ భాగ్యమానము క్రిందను దబ్భాగహరము గ్రిడ్డపడి త
ద్భుందసదృశోపవర్తన నందిన నది యయ్యె భాగహారం బిలలోన.

Colophon :

ఇది వీరాచార్యకృత పావులూరి మల్లనామాత్య నిర్మితంబైన సారసంగ్రహగణితంబు నందు ద్వితీయ భాగహారము సమాప్తము,

అందు ద్వితీయ పరికర్మకరణసూత్రం బెట్టిదనిన.

End :

ఆ. మూఁడు వేలమీఁద మున్నూట ముప్పది
మూఁడు గలయఁగూడి ముదముతోడ
నిలిపి దాని వర్గు వలయక కొని కన్న
ఫలము చెప్పు గణక తిలక మాకు. వొడ్డు ॥౩౩౩౩॥ లబ్ధం॥ ౧౧౧౦౮౮౮౯.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు గలవు.

పావులూరి మల్లన సారసంగ్రహగణితమున ప్రథమ పరికర్మ గణిత భాగమున నేకదేశము.

ఇందలి గ్రంథభాగాంతరమును డి. నెం 2298 లోన జూచునది.

No. 2286. సారసంగ్రహగణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 78. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Similar to the work described under D. No. 2283.

Beginning :

శ్లో. శ్రీకంఠం సగుణం సమస్తజగతాం కర్తారమీశం గురుం
భూతోయానలచంద్రసూర్యపవన వ్యోమాత్మమూర్తిం విభుమ్
నిత్యానందమయోపి యో గిరిజయా సాకం ప్రజావృద్ధయే
మాయాయోగము పైతి తం శివకరం వందే శివం శ్రేయసే.

* * * *

వ. విను వినుతింపం బూనిన గణితచంద్రికయందు గణితసూత్రక్రమం బెట్టిదనిన, సంజ్ఞాధికారంబును గుణకార భాగహార వర్గవర్గమూల ఘనఘనమూల సంకలితవ్యుత్కలితంబులను సారసంగ్రహంబు అష్టాధికారగణితంబును త్రైరాశిక పంచరాశిక సప్తరాశిక నవరాశిక యేకాదశరాశికం బాదిగాగల బేసిరాసులును మఱియు నానావినోద విగ్రహంబులుగల లెక్కలు సమగ్రంబుగా గలిగి లోకవ్యవహారంబులు దెలుప కరతలామలకంబై యుండు తత్క్రమంబు వర్ణించెద.

క. నానా శాస్త్రంబులలో-నానార్థము లెఱుఁగువాని నానాగతులన్
నానా లెక్కలు నిలిపెద-భూనుతముగ గణితమందు బుధసమ్మతిగన్.

Colophon :

ఇది శ్రీ వీరాచార్యకృత పావులూరి మల్లనామాత్య విరచితంబైన సారసంగ్రహ గణిత శాస్త్రంబునందు షష్ఠ పరికర్మణ ఘనమూలసూత్రం సమాప్తము

End :

శంకరపదకమల మధుకరాయమాణ మల్లికార్జున ప్రణీతంబైన సారసంగ్రహ గణిత శాస్త్రంబునందు అష్టమ పరికర్మణ ఉత్కలితసూత్రంబును అష్టాధికారసర్వంబును సంపూర్ణము.

(వి-వి.)—

ఆసమగ్రము వ్రాఁత మంచిదే. తప్పులున్నవి. త్రైధిల్య గ్రంథపాతములు గలవు.

ఇది డి. నెం 2283 రున వర్ణిత గ్రంథమువంటిదే.

గ్రంథాంత మందీ వ్రాఁత గలదు :—

" విక్రమనామ సంవత్సర కార్తిక శు 10 సోమవారంవర్కు అష్టాధికార గణితం సంపూర్ణంగా పుస్తకేరిలో మాజేటి సర్వేశలింగం వ్రాసుకొనెను."

No. 2287. సారసంగ్రహాగణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, 12¾ × 1¼ inches. Pages, 210. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, good but not free from mistakes.

Incomplete.

This contains, for the most part, portions taken from Mallana's work and will be useful in reconstructing Mallana's work.

Beginning :

క. ధాత్రిఁ బురాతన రచిత క్షేత్రంబులు సూచి వాని కెల్లను వోజా
సూత్రముఁ జెప్పెద నంబుజ నేత్ర సరస్వతికి మ్రొక్కి నిరుపమభక్తిన్.

వ. అందు పంచమ మిశ్రిత గణితంబు చెప్పెదఁ దదనంతరంబ షష్ఠవ్యవహారక్షేత్ర గణితంబు చెప్పునది యెట్టిదనిన.

క. శ్రీకరముగ భాగగణితము చేకొని కలచేల ఫలము చెలువలరంగాఁ
లోకములోఁ బ్రఖ్యాతిగఁ గైకొని వినిపింతు నెల్ల గణకులు మెచ్చన్.

End :

సీ. పంచమభాగంబు పద్మంబులకు నేఁగెఁ గరిభాగ మేఁగెను గలువలకును
అవతారభాగంబు నంబరంబున కేఁగె వింశతిభాగంబు విరుల కేఁగె
వార్ధిభాగంబు దావనముల విలసిల్లె షట్పదములు పదునొకంటి సంఖ్యమిగిలె
అదిసమూహంబు మొదలెన్ని యనఘ చెపుమ ?

(వి-వి.)—

అసమగ్రము. ఇందు క్షేత్రగణితము (అసమగ్రము), ప్రకీర్ణగణితము, సూత్రగణితము (అసమగ్రము), భిన్నగణితము (అసమగ్రము), మరొక ప్రతి సూత్రగణితము (అసమగ్రము), సువర్ణగణితము (అసమగ్రము), మఱియొక ప్రతి సువర్ణగణితము (అసమగ్రము) మఱికొన్ని గణిత పద్యములు గలవు. వ్రాఁత చక్కనిది. తప్పులంతగా లేవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు గలవు.

ఇది చాలవఱకు పావులూరి మల్లన రచనమనఁదగినది. ఇందలి పద్యములలోఁ గొన్నింట దాక్షారామభీమేశ్వరస్వామి పేరు గలదు. మల్లన గ్రంథమును సరిగా నుద్ధరించుటకీ ప్రతి చాల నుపయోగపడగలదు. ఇతర రచనములును నిందుఁ గలసినవి.

No. 2288. సారసంగ్రహగణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 10. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 35*b*. The other works herein are :—1*a*. Sūtragaṇitamu, 15*a*. Sūtragaṇitamu, 28*b*. Jyōtiṣaviṣayamu, 34*a*. Bhṛṅgapañcakamu, 35*b*. Sārasaṅgraha (Trairāśika) gaṇitamu.

Incomplete.

A portion from Mallana's work dealing with the Rule of Three.

Beginning :

క. నయమునఁ త్రైరాశికమా - రయఁ బంచమసప్తనవమరాశికములు ని
శ్చయమవి నాల్గు విధంబులు - నయి వెలయు సమస్త జనము లభినుతి సేయన్.

వ. నాల్గు విధముల రాశికాలకు నేకసూత్రము.

క. ఇరవుగ నిచ్చలు ధనమును - నరుదారఁగఁ బెంచి మఱియు నాదులు వరుసన్.
విరవొప్పఁ బెంచియత్తఁగ - బురశరగిరి నిధుల ఫలము పొలుపుగ వచ్చున్.

End :

కాసెసూత్రము.

క. ఉన్నతము నిడుపు వెళుపును - బన్నుగ నవవసులగిరుల పదిరాళ్లకునై
యొన్నఁగ వెల్పటనగవసు...రసంబురాళ్ల త్రింశతి కెంతో !

* * * *

కాసెవానికి మొదల నిర్ణయం చేసికొన్నది నిడుపు గజాలు 9 వెడల్పు గజాలు 8 మందం గజాలు 7 ఇటువంటి రాళ్లు 10 కి వెల్వ గగ 20 లెఖ చేసుకుంటే మఱి కొన్ని రాళ్ల నిడ్పు 7 వెళ్పు 8 మందం 7 గల 30 కి విలువ యెంత అని అడిగితే ......తుద రాళ్లు 30 న్ని మధ్యం 6 గుణిస్తే 180 న్ని ంతర్వాత 8 గుణిస్తే 10080 న్ని ధనము 20 ట గుణిస్తే 201600 ఇది మొధటి ......నులు 9 దిన్ని 8 న్ని గుణిస్తే 272 న్నూ మధ్యం 7 ట గుణిస్తే 504 న్ను రాళ్లు 10 ట గుణిస్తే 5040 ఇది బెట్టికొనరాశి ......ండు లక్షలు దట్యన్నీ ఆరునూరు భాగిస్తే వచ్చి ......లబ్ధం క్రయం వరహాలు రాళ్లు 30 కి 40 కి వచ్చును. తొమ్మిదేసి లెక్కలు అంకెలు చెల్లాను ఈ ప్రకారాన నవరాశికానచూస్తే వచ్చును తెలుసుకొనేది.

(వి-వి.)—

అసమగ్రము. త్రైరాశికము మాత్రమే కలదు. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు చాలఁ గలవు.

ఈ త్రైరాశిక గణిత రచనము పావులూరి మల్లన కృతియే కాఁదగును.

ఇందలి గ్రంథాంతరములివి :—

1a సూత్రగణితము, 15a సూత్రగణితము, 28b జ్యోతిషవిషయము, 34a భృంగపంచకము, 35b త్రైరాశికగణితము.

No. 2289. సారసంగ్రహగణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, 16¾ × 1½ inches. Pages, 192. Lines, 5 to 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as that described under D. No. 2282.

Beginning:

గీ. శశిపయోధివేద జలనిధిరసతర్క గుణరసంబులకును గోపురుగాఁగ
శశిరసేషుసోమశైల గమ చంద్రుల ....

Colophon :

ఇది శ్రీ వీరాచార్యకృతౌ పావులూరి మల్లనామాత్య విరచితే సారసంగ్రహ గణిత శాస్త్రే అష్టమ వ్యుత్కలిత స్సమాప్తః.

* * * *

శ్రీకాంతనిర్మల మనోర్చిత పాదపద్మం
విశ్వోద్భవస్థితిలయాది విధాన హేతుమ్
వ త్తద్గుణత్రయవశాత్ప్రవిభక్తమూర్తిం
సర్వజ్ఞ మీశ్వరమహం ప్రణమామి భక్త్యా!

అందు ప్రథమ పరికర్మగణితంబు చెప్పెద.

ఇది శ్రీ శంకరపదకమలమధుకరాయమాణమానస మల్లికార్జున ప్రణీతంబైన దశ గణిత ప్రోక్తంబునందు తృతీయ భిన్నగణితం సమాప్తము.

* * * *

ఇది శ్రీ శంకరపదకమలమధుకరాయమాణ మల్లికార్జున ప్రణీతంబైన దశగణిత ప్రోక్తంబునందు చతుర్థ త్రైరాశిక గణితం సమాప్తం.

* * * *

క. ధాత్రిఁ బేరాతన రచిత - క్షేత్రంబులు సూచి వాని కెల్లను సోజా
సూత్రము చెప్పెదు నంబుజ - నేత్ర సరస్వతికి మ్రొక్కి నిరుపమభక్తిన్.

వ. అందు పంచమమిశ్రగణితంబు చెప్పిన తదనంతరంబ షష్ఠక్షేత్రగణితంబు చెప్పెద నది యెట్టిదనిన.

క. శ్రీకరముగ్గ భూగణితము - చేకొని కలచేలఫలము చెలువలరంగాఁ
లోకములోఁ బ్రఖ్యాతిగాఁ - గైకొని వినిపింతు నెల్ల గణకులు మెచ్చన్.

ఘడ ప్రమాణసూత్రము.

* * * *

క. ధారుణిని బూర్వగణితము – లారయఁగాఁ జూచి పేర్కొ నందుల సారం
బారయఁ దగ వర్ణించెద – నేరుపుతో హరునిఁ దలఁచి నిరుపమభక్తిన్.

వ. అందు షష్ఠక్షేత్రగణితంబు చెప్పెద.

Colophon :

ఇది శ్రీ శంకరపదకమలమధుకరాయమాణ మల్లికార్జున ప్రణీతంబైన దశగణిత ప్రోక్తంబునందు సప్తమఖాత గణితం సమాప్తము.

* * * *

ఇది శ్రీ శంకర............ దశగణితప్రోక్తంబునందు అష్టమచ్ఛాయా గణితము.

* * * *

క. ధారుణిని బూర్వకల్పిత, మారయఁగాఁ జూచి స్వర్ణ మరుదుగ నెందున్
భోరున హరునిని గౌరిని, నేరుపుతోఁ దలఁచి మ్రొక్కి నిరుపమభక్తిన్.

వ. అందు అష్టమచ్ఛాయాగణితంబు చెప్పి, తదనంతరంబు నవమసువర్ణ గణితంబు చెప్పుదు నది యెట్టిదనిన.

End :

ఉ. చిన్నములందు వన్నియలచేత గుణించి వరాకునిన్ని య
న్వన్నియలంబు రెంటులనవారణఁ బెంచి వరాకురాక తె
న్నన్నిటఁ బాలుచేసి తగనందుల లబ్ధము దాని క్రిందటన్
జెన్నుగఁ బెట్టి పాల్కొనినఁ జేకొను లబ్ధము రాకలేర్పడున్.

Colophon :

ఇది శ్రీ శంకరపదకమలమధుకరాయమాణ మల్లికార్జున ప్రణీతంబైన దశగణిత ప్రోక్తంబునందు నవమసువర్ణ గణితము.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము చాలఁ గలదు. గ్రంథపాతములు గలవు. ఇది చాలఁ బ్రాచీనపుఁ బ్రతి. ఇందు (1) ప్రథమ పరికర్మగణితమును (ఇందు 12 పత్రములు పోయినవి), (2) భిన్నగణితమును, (3) ప్రకీర్ణగణితమును, (4) త్రైరాశికగణితమును (49 నుండి 60 దాక పత్రములు పోయినవిగాన 5 వ మిశ్రగణితము లేదు), (6) క్షేత్రగణితమును, (7) ఖాతగణితమును, (8) ఛాయా గణితమును, (9) సువర్ణగణితమును గలవు.

ఇది పావులూరి మల్లన రచించిన సారసంగ్రహగణితమే. ఇందు ఇతర రచనములు గూడఁ జేరియున్నట్లున్నది. ఇది డి. నెం 2282 రున వర్ణితమయినదే.

No. 2290. సారసంగ్రహగణితము.

(క్షేత్రగణితము.)

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, 14 × 1⅛ inches. Pages, 42. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ఆద్యంతములు లేవు. క్షేత్రగణితమున కొంత భాగము మాత్రము గలదు. అదికూడ ఆనుపూర్వితప్పి తునాతునుకలయిన కొన్ని యాకులతో నున్నది. అన్ని యాకులలో క్షేత్రస్వరూపములుగూడ చిత్రింపబడినవి.

పూర్వమువోలె.

No. 2291. సారసంగ్రహ గణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, paper. Size, 13⅜ × 8 inches. Pages, 91. Lines, 24 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 1*a* of the manuscript described under D. No. 532.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. (1) పరికర్మగణితము (అసమగ్రము)ను, (2) భిన్నగణితమును, (3) ప్రకీర్ణగణితమును, (4) త్రైరాశికగణితమును, (6) క్షేత్రగణితమును, (7) ఘాతగణితము (అసమగ్రము)ను, (8) ఛాయాగణితము, (9) సువర్ణగణితము నిందుఁ గలవు. వ్రాఁత మంచిదికాదు. తప్పులమయము. అస్పష్టమును. మాతృక ఈ పుస్తకశాలలోనిది డి. నెం 2289 రు గలది. అది యింతో దీనికంటె నుపయోగార్హము. శైథిల్యము గలదు. గ్రంథపాతములు చాలఁ గలవు.

పూర్వమువోలె.

No. 2292. సారసంగ్రహగణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, 16½ × 1⅜ inches. Pages, 38. Lines, 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other work herein is 20*a* Saṅgītaviṣayamu.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. ప్రథమ పరికర్మగణితమందలి ప్రథమ గుణకారాధికారము మాత్రము గలదు. వ్రాత చక్కనిది. తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు గలవు.

పూర్వముద్రిత.

ఇందీ గ్రంథాంతరము గలదు :—

20a సంగీత విషయము.

No. 2293. సారసంగ్రహగణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, $13\frac{5}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 38. Lines, 5 or 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as that described under D. No. 2282.

(వి-వి.)—

అసమగ్రము. ఇందు ప్రథమాధికారమేని తుద ముట్టలేదు. వ్రాత మంచిది. తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు గలవు.

పూర్వముద్రిత.

గ్రంథాంతమందీ వ్రాత గలదు :—

"అత్మకూరి తమ్మయ్యగారి గణితము."

No. 2294. సారసంగ్రహగణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, $16\frac{3}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 117. Lines, 8 to 9 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode o writing, not good and full of mistakes.

Incomplete.

Same work as the above.

Beginning :

క. అందముగ భాజ్యమానము-క్రిందను దద్భాగహారము కిడ్వడనిడి త
ద్బృందసదృశాపవర్తన-నొందిన నది భాగహారయుక్తఫలంబౌ.

ఉదాహరణ.

క. ఎనిమిది వేలును నూటయును-నైనయయఁగఁ దొంబదియు రెండు హేమంబులు చే

కొని యఱువది నలువురకును-ఘనముగ నంచొకని కెన్ని గణిత విధిజ్ఞా!

End :

సీ. ప్రతాపరుద్రుని పట్నంబునకువచ్చి-పట్టుమ్మలగలవీడు పరుగ విడిచె

* * * *

: మగల సంఖ్య యెంత మఱిమాడ లవి యెన్ని

తేటపడఁగ మాకుఁ దెల్పుమనిన

గణిత మెఱిఁగినట్టి కరణాలఁ బిలిపించి

యడుగవలయు దేవ యవధరింపు.

(వి-వి.)—

ఆసమగ్రము. భిన్నగణితము, ప్రకీర్ణగణితము, క్షేత్రగణితము నిందుఁ గలవు. వ్రాఁత మంచిదిగాదు. చాలఁ దప్పులు గలవు. శైథిల్యము చాలఁ గలదు. గ్రంథపాతములు అమితముగాఁ గలవు. గ్రంథము కొంతదాఁక సరిగాఁ గలదు గాని మీఁద విరుద్ధరము.

ఇందు పావులూరి మల్లన రచనము, ఇతర రచనములు కలసియున్నవి.

పూర్వమువోలె.

No. 2295. సారసంగ్రహగణితము.

SĀRASAṄGRAHAGAṆITAMU.

Substance, palm-leaf. Size, 16¾ × 1¼ inches. Pages, 60. Lines, 4 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as the above.

Beginning :

శ్రీకణ్ఠం సగుణం సమస్తజగతాం కర్తారమీశం గురుం

భూతోయానలచంద్రసూర్యపవన వ్యోమాత్మమూర్తిం విభుమ్

నిత్యానందమయోపి యో గిరిజయా సాకం ప్రజావృద్ధయే

మాయాయోగము పైతి తం శివకరం వందే శివం శ్రేయసే.

* * * *

Colophon :

ఇతి శ్రీ వీరాచార్యకృతౌ పావులూరి మల్లనామాత్య విరచితంబైన సారసంగ్రహ గణిత శాస్త్రంబునందు సంజ్ఞాధికారము సమాప్తము.

* * * *

ఇది శ్రీ వీరాచార్యకృతౌ పావులూరి మల్లనార్య ప్రణీతంబైన సారసంగ్రహ గణిత శాస్త్రంబునందు ప్రథమ పరికర్మ గణితంబునందు ప్రథమ గుణకారం సమాప్తము.

క. శ్రీ దామోదర విన్నవ-మాదరణముతోడఁ జిత్తగింపఁగదయ్యా
మోదముతోఁ ద్రైరాశిక-నీ దయతోఁ జెప్పెదయ్య నిందితహృదయా (?)

End :

ఈ ప్రతే వేరాతి స్తంభములు ని. 16, వెడల్పు 4, పొడుగు మూళ్లు 2, ఇటు వంటి రాళ్లు 4 ఆఱు క్రోసులనుంచి తెస్తే పదహారు వరహాలు ఇస్తాం తెమ్మంటేను, ఆ చొప్పున వెళ్లిచూస్తే అక్కడ లేవు గనుక అవతలికి వెళ్లి నిడుపు మూళ్లు 12, వెడల్పు 4, పొ. 2, రా. 6 క్రోసులు పదింటనుండి తెచ్చినారు గనుక వీటికి యెంతాయెనంటే 24 వరహాలు చెప్పేది.

శ్లో. యీాభా? విహారణేగుణితం
ప్రమాణేన విభాగితా
త్రైరాశిక మిదం జ్ఞేయం
గణితశాస్త్రి మిదం ఫలమ్.

(వి-వి.)—

అసమగ్రము. ఇందు ప్రథమ గుణకారాధికార పర్యంతము పరికర్మ గణితమును, త్రైరాశిక గణితమును గలవు. వ్రాఁత తిన్ననిదే కాని చాలఁ దప్పులు గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు. పూర్వమువోలె.

పావులూరి మల్లన రచనము కొంత ఇతర రచనములు కొన్ని కలసియున్నట్లున్నవి.

No. 2296. సూత్రగణితము.

SŪTRAGAṆITAMU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 27. Lines, 5 or 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other works herein are :—15*a*. Sūtragaṇitamu, 28*b*. Jyōtiṣaviṣayamu, 34*a*. Bhṛṅgapañcakamu, 35*b*. Trairāśikagaṇitamu.

Incomplete.

A work on mathematics containing portions from Mallana's work and other mathematical works.

Beginning :

క. నయమునఁ ద్రైరాశిక మా-రయఁ బంచమ సప్త నవమ రాశికములు ని
శ్చయమవి నాల్గువిధంబులు-నయి వెలయు సమస్తజనము లభినుతి సేయన్.

వ. నాల్గువిధంబుల రాశికాలకు నేకసూత్రము.

క. ఇరవుగ నిచ్చలు ధనమును-నరుదారఁగఁ బెంచి మఱియు నాదులు వరుసన్

వెరవొప్పఁ బెంచి యుత్తరఁగఁ-బురశరగిరి నిధుల ఫలము పొలుపుగ వచ్చున్

End :

సీ. ఖర్జూరఫలములు గణికుండు కొనితెచ్చి-సగపాలు మోహంపు సతికినిచ్చె

*   *   *   *

: తనయు కెన్ని యిచ్చెఁ దడయక తల్లికి-నాలుగెట్టులయ్యె నయముతోడ

గణిత మెఱింగినట్టి కరణాలఁ బిలిపించి-యడుగవలయు దేవ యవధరింపు.

వ. ఇందుకు సూత్రము.

వ. మొదలు చెప్పిన యంశలు ఒద్దుగా నిల్పి 2, 4, 8 తల్లికి నిచ్చినవి దృశ్యము ఫలాలు 4 మొదలు చెప్పిన పాళ్ల గుణకం చేసేది.

*   *   *   *

ఈ రెండు మూలరాశిలో భాగించగా మిగిలిన శేషం ఫలాలు కొని తెచ్చినది 288 కి—

పెండ్లాని కిచ్చినది	144
తమ్ముని కిచ్చినది	72
ఆయన భార్యకు	36
కొమారునికి	32
తల్లికి	4
	288

(వి-వి.)—

ఆద్యంతములు లేవు. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథ పాతములు లేవు.

త్రైరాశిక, ప్రకీర్ణక, ఛాయాగణిత సంబంధములగు సూత్రములు, లక్ష్యములు మొదలగునవి గలవు. పావులూరి మల్లన కృతిలోని భాగములు అన్యదీయములు నిందుఁ గూడియుండును.

ఇందలి గ్రంథాంతరములు :—

15a సూత్రగణితము, 28b జ్యోతిషవిషయము, 35b త్రైరాశిక గణితము.

No. 2297. సూత్రగణితము.

SŪTRAGAṆITAMU.

Substance, palm-leaf. Size, $12\frac{3}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 45. Lines, 4 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Begins on fol. 1*a*. The other work herein is :—25*a*. Kṣētragaṇitamu.

Incomplete.

A collection of stanzas taken from different mathematical works.

Beginning :

క. మున్నూటిరువై మూడలు-నెన్నఁగఁ బది యుంగరములు నెంతెంతేసో
యన్నాళ్ళ జీతమడిగిన-నన్నాళ్ళకు నుంగరంబు లారాజిచ్చెన్.

గీ. ఒకటి రెంట మూట నొనరంగ నాలుగు-నవియు బెట్టి సున్న లమరఁబెట్టి
కూర్లు వెట్టి నూటయేబది వెట్టిన-నుంగరముల లెక్క యొనరవచ్చు.

End :

గీ. నిడివి ఖండెంబులు నెట్టనా వెడల్పుతో-గలియఁబెంచి లోతు కలియఁబెంచి
సగముచేసి కల్పసంఖ్య మూళ్లగునని-ఘాతగణితసూత్రకారుఁడనెను.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు చాలఁ గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పావులూరి మల్లన గణితమునుండియు ఇతర గణిత కృతులనుండియుఁ గొన్ని పద్యములు (వివిధ గణిత విషయములవి) యిందు సేకరింపఁబడినవి.

No. 2298. సూత్రగణితము.

SŪTRAGAṆITAMU.

Substance, palm-leaf. Size, $15\frac{1}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 39. Lines, 5 or 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other work herein is :—20*b*. Sārasaṅgraha-gaṇitamu.

Incomplete.

Similar to the work described under D. No. 2297.

Beginning :

క. మేలుగ నెనిమిదియొక్క శి-వాలయమున కంబుజంబు లర్పించినచో
నీలెక్క నూటనలువది-నాలుగు భువనముల కెన్ని నలినములయ్యెన్.

గుణకం 8, వాడ్డు 144, లబ్ధం 1152.

క. నవసంఖ్య మానికములో-శివలింగము పూటదైనఁ జెప్పుము సామో
ద్భవవసులోచనసంఖ్యకుఁ-బ్రవిమలమగు మణుల సంఖ్య భావింప మదిన్

గుణకం 9, వాడ్డు 288, లబ్ధం 2592.

క. ఒక్కొక్క శివాలయమున-నెక్కించిన పద్మసంఖ్య యిరువదియేడగు
లెక్క వసునిధి నవేందుల-నెక్కించిన పద్మసంఖ్య యేర్పఱుపు మిలన్.

End :

సీ. నృపునియాజ్ఞల మంద నూహించుకొనరయ్య
దొంగ మేఁతకుఁబోయి దొడ్డి వెడలి
పడమటి పోల మేఁగెఁబరగ రెండో పాలు
తొమ్మిదో పాలేఁగెఁ దూర్పునకును
ఆఱవ పాలేఁగె నా యుత్తరమునకు
దశమభాగం బేఁగె దక్షిణాన
అంతటఁ బసిగాపు లమరంగ మేల్కని
పరుగ నిల్పిరి దొడ్డిఁ బదునొకంటి
దిక్కు దిక్కున కెన్ని తిరముగా నేఁగెను
దెలియఁజెప్పవలయుఁ దేటపడఁగ
గణిత మెఱిఁగినట్టి కరణాలఁ బిలిపించి
యడుగవలయు దేవ యవధరింపు.

* * * *

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. శైథిల్యము గలదు. గ్రంథపాతము లంతగా లేవు. తప్పులు గలవు.

ఇది డి. నెం. 2297 రున వర్ణితమైనదానిం బోలినది.

ఇందలి గ్రంథాంతరము :—

20b సారసంగ్రహగణితము.

No. 2299. సూత్రగణితము.

SŪTRAGAṆITAMU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 38. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as the above.

Beginning :

క. ధరయందుఁ బూర్వకల్పిత-మిరవుగ నీసూత్రగణిత మెలమి రచింతున్
బురహరుని గౌరి నాత్మను-నిరతముగాఁ దలఁచి మ్రొక్కి నిరుపమభక్తిన్.

వ. అందు సువర్ణగణితంబు చెప్పిన తదనంతరంబ సూత్రగణితంబు చెప్పెద నది యెట్టిదనిన.

క. సర్వగణితప్రపంచము-ఖర్వోక్తులు మఱియు సూత్రగణితమునందుక్
సర్వబుధ సంగములకును-బర్వముగా విస్తరింతుఁ బ్రౌఢిమతోడన్.

సీ. శ్రీధాన్యపురనాథ శృంగారసారస-విన్యాసం బవధారు విభవచరిత
కమతంబుబోయందు కడువేడ్క నొక చేను-కూలివారిని ......కొయ్యనిచ్చె
వారును నాచేను వరుసతో గొయ్యంగ-గడగడకైనమంద్రము మును......
అందులో నొక కుప్ప యమరంగ నూర్చిన-ఆఱుపుట్లును నేదు మమరనయ్యె

* * * *

చేని పంటయెంత చేసిన ప్రజయెంత-కూలి కొల్చు డెన్ని కుప్పలెన్ని
గణితమెఱిఁగినట్టి కరణాలఁ బిలిపించి-యడుగవలయు దేవ యవధరింపు.

End :

క. గిద్దల నేనిటుఁ బెంచిన-వద్దిక కుంచంబులయ్యె వనరఁగ వినుమా
గిద్దలకడ.......................................

గీ. మతిఁ దలంచు లెక్క బుతువులఁ గుణియించి

* * * *

(వి-వి.)—

అసమగ్రము. సూత్రగణితము మాత్రము అసమగ్రముగాఁ గలదు. శైథిల్యము చాలఁ గలదు. గ్రంథపాతములు చాలఁ గలవు. తప్పులు గలవు. వ్రాఁత మంచిది.
పూర్వమువోలె.

No. 2300. సూత్రగణితము.

SŪTRAGAṆITAMU.

Substance, palm-leaf. Size, $15\frac{3}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 7. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 12*a* of the ms. described under D. No. 2284.

Incomplete.

Same work as that described under D. No. 2297.

Beginning :

క. మున్నూటఱువది మాడలు-నెన్నఁగఁ బది యుంగరములు నెంత్తెంతేసో
యెన్నాళ్లు జీతమడిగిన-నన్నాళ్లకు నుంగరంబు లారాజిచ్చున్.

గీ. ఒకటి రెంటి మూటి నొనరంగ నాలుగు
నవియుఁ బెట్టి సున్న లమరఁబెట్టి
నూఱు వెట్టి నూటి యేఁబదియును బెట్టి
యుంగరంబు లెక్క యొనరవచ్చు.

End :

చ. వెలయ లిఖించువాని వెనుద్రేలను గంటము దిగ్గజంబులన్
కలహము గెల్చు తొమ్మిదిటఁ గల్గు శుభంబు పదింట రోగియౌ
నలినలి రుద్రసంఖ్య రవులన్ కృపగల్గు త్రయోదశంబులన్
గులసతిపోరుఁజౌదశలఁ గూలుఁ బదేనిట సౌఖ్యమౌ నిలన్.

(టి-వి.) —

: అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము కలదు. గ్రంథ పాఠములు లేవు.

ఇదియును డి. నెం 2297 రున వర్ణితగ్రంథమువంటిదే.

ఇందలి గ్రంథాంతరమును డి. నెం 2284 రున జూచునది.

No. 2301. సూత్రగణితము.

SŪTRAGAṆITAMU.

Substance, palm-leaf. Size, 18¼ × 1¼ inches. Pages, 45. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on foll. 7*a* of the manuscript described under **D. No. 2276.**

Incomplete.

Similar to the work described under D. No. 2297.

Beginning :

క. సర్వగణితప్రపంచా-ఖర్వోక్తులు మఱియు సూత్రగణితము నందున్
సర్వబుధ సంఘములకును-బర్వముగా విస్తరింతుఁ బ్రౌఢిమతోడన్.

రాశికాలకు సూత్రము.

క. మూఁడైదు నేడు తొమ్మిది-కూడిన వహములఁ దనర్చు కుముదాప్తకళా
చూడాంఘ్రి భక్తవినుమా-వేడుకతో రాశికములు వివరింతుఁ దగన్.

త్రైరాశికము.

క. పుట్టెడుము ధాన్యమునకు-గట్టిగ నిష్కత్రయంబు క్రయమైన ధరన్
జట్టిగ నిరువది పుట్లకుఁ-బట్టుగ వెల యెంత మాకుఁ బండిత చెపుమా !

End :

సీ. సహకారభూరుహశాఖాత్రయంబునఁ-బండిన పండ్లు భూపాల వినుము
కడశాఖ నడిమిశాఖయుఁగూడ ఫలములు-తొలుగొమ్మ గొలలకు ఫలము రెట్టి
ఆమధ్యశాఖాగ్ర........ ఫలంబులు-పరగ మూఁడవకొమ్మ పండ్లకున్న
సప్తసహస్రభాగాప్తిఁ జూడఁగ నొప్పె-శాఖాత్రయము ఫలసమితి యెంత

వింతయయ్యె మాకు విశ్వభరంబున-దెలియఁ జెప్పవలయుం దిన్నగాను
గణిత మెఱిఁగినట్టి కరణాలఁ బిలిపించి-యడుగవలయు దేవ యవధరింపు.

శాఖాఫల నిర్ణయసూత్రము.

గీ. పిడుపేలమీఁద నేకంబు తొలుఁగొమ్మ-కడ నెసంగు కొమ్మ గలిగె నేఁడు
నడిమికొమ్మఁజూడ నవనవనవవహ్ని-చంద్రసంఖ్య పండ్లు సంఘటిల్లె.

మొదలి కొమ్మ పండ్లు 7,001, రెండో కొమ్మ ఫలములు 13,999, మూడో కొమ్మ పండ్లు 3 ఈ ఫలాలు పద్యార్థక్రమాన కూడుకు నేది.

క. హిమకరబాణశరాక్షి-సుమసాయక చంద్రశిఖ ... చొప్పుగ నిడుచున్
గ్రమమున ముప్పది యొకటను-గొమరుగ భాగింపు గణక కులమూర్ధన్యా!

భాజ్యం 11152521, గుణకం 31, లబ్ధం 359719.

పుష్పవృద్ధులకు సూత్రాలు.

క. తిరముగఁ బ్రసూనవృద్ధులు-వరుసను లిఖియించి యంశవర్గము లెల్లన్
పరస్వతగుణితంబైనను-బరగును బూజాప్రసూన పటలంబనఘా?

వ. కడగుడిపూజవృద్ధి గొనగానగు లబ్ధముక్రింద........
....

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు గలవు.

ఇది డి. నెం 2297 రున వర్ణితమగుదానిఁ బోలినదే. ఇందు పద్యములు చాల సరిగా నిర్దుష్టముగా గలవు. గణితగ్రంథ సమగ్రస్వరూపనిర్ణయమున నిది చాల నుపయోగపడును. ఇది యెంతవఱకు మల్లన సారసంగ్రహ గణితాంతర్గతమగునో పరిశీలింపవలెను.

No. 2302. సూత్రగణితము.

SŪTRAGAṆITAMU.

Substance, palm-leaf. Size, $12\frac{1}{4} \times 1\frac{1}{8}$ inches. Pages, 13. Lines, 4 or 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

This is also probably by Mallana.

Beginning :

క. ధరయందుఁ బూర్వకల్పిత-మిరవుగ నీసూత్రగణిత మెలమి రచింతున్
బురహరుని గౌరి నాత్మను-నిరతము నేఁ దలఁచి మ్రొక్కి నిరుపమభక్తిన్.

వ. అందు సువర్ణగణితంబు చెప్పిన తదనంతరంబ సూత్రగణితం బెట్టిదనిన.

క. సర్వగణితప్రపంచా, ఖర్వోక్తులు మఱియు సూత్రగణితమునందున్
సర్వబుధ సంఘములకును, బర్వముగా విస్తరింతుఁ బ్రౌఢిమతోడన్.

సీ. శ్రీధాన్యపురినాథ ! శృంగారసాగర-విన్నపంబవధారు విభవ శక్ర
కమతంబుబోయందు కడువేడ్క నొకచేను-కూలికి వరిగోయ గుత్తయిచ్చె
వారును నాచేను వరుసతోఁ గోయంగ-గడగడ యొనమండ్రు కదియఁబట్టి
యుద్దఱుఁ దూమెఁడు నేర్పడఁ గోయంగఁ గుంచెడు నాలుగు కుప్పలయ్యె
నందులో నొకకుప్ప యమరంగ నూర్చిన-నాఱుపుట్లయేఁడు మఱ్ఱెనయ్యె
పేరనేదుముకొల్చు పెట్టిన బోయందు-కూలివారును వరిగోసి చనిరి
చేని సంఖ్య యెంత చేసిన ప్రజ యెంత-కూలి కొల్చు యెన్ని కుప్ప లెన్ని
చేనఁ బండుపంట చెల్వారఁగా నెంత-తెలియఁజెప్పవలయు సలలితముగ
గణిత మెఱిఁగినట్టి కరణాలఁ బిలిపించి-యడుగవలయు దేవ యవధరింపు.

సూత్రము.

సీ. దిక్కుదిక్కున గడల్ తిరముగా నన్నాఱు-తెలివితో నందొక్క దిక్కుగడలు
గజములఁ బెంపంగఁగల సంఖ్య యది వరి-కూడి కోసిన యట్టి గుత్త ప్రజలు
ప్రజలు నాలుగింటఁ బాల్గొన నొకకూలి-కూలిలో నొకసున్న కుందచేను
చేనుమానలఁబెంపఁ జెలువారఁ గుప్పలు-వరగంగఁ గుప్పలు పదిలపఱిచి
యర్థినాఱిటఁబెట్టి యమరంగ గుణియింప-వచ్చిన లబ్ధంబు వరుస నెంచి
బాగు మీఱంగ నాచేని పంటపుట్లు-అనుచు కరణము చెప్పెను నేర్పుతోడ
నిర్ణయంబుచేసి నిక్కంబుగాఁ బంట-పుట్లలోనఁ గూలి పుచ్చఁగాను
శుద్ధ రాశియయ్యె సిద్ధంబు సిద్ధంబు-గణితవేదులయిన గణికులార !

ఒక దిక్కు ఘడలు 100 ఇవి 8 చేత హెచ్చ గుణించగాను కూలి ప్రజలు 800 ఈ ప్రజల 4 చాత భాగారించగాను, కూలికొల్చు ఖ 200 యిందులో వక సున్న తీసి వేస్తే చేను ఖ 20 పుట్లు ఈ చేను 320 మానికలచేత హెచ్చ గుణించగాను కుప్పలు 6400 ఇందులో ఒక కుప్ప 1 కి ధాన్యం ఖ 61 లెక్కనుచేసి పంట ధాన్యం 40000 పుట్టి ఇందులో కూలి కొల్చు ఖ 200 పుట్లు తీసివేస్తేను నిఖరం 39800 పుట్లు సరి.

End :

క. సనకాండ్లు యెన్నియైనను, వినువక ముమ్మాటుదాఁక వెసనర్థింపన్
వసుమతి నవిటంకంబులు, పసిబాలురకైనఁ జూడ భాగ్యయందున్.

(వి-వి.)—

అసమగ్రము. కృత్యవతరణిక ఆరంభమునుండి కలదు గాని పూర్వోత్తర సందర్భములు సరిగా లేవు. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఈ సూత్రగణితముగూడ పావులూరి మల్లన రచితమగునేమో !

No. 2303. సూత్రగణితము.

SŪTRAGAṆITAMU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 23. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 15*a* of the manuscript described under D. No. 2296.

Incomplete.

Similar to the work described under D. No. 2297.

Beginning :

క. ధరయందుఁ బూర్వనిర్మిత, మిరవుగ నీసూత్రగణిత మెలమి రచింతుఁ
బురహరుని గౌరి నాత్మను, నిరతము నేఁ దలఁచి మ్రొక్కి నిరుపమభక్తిన్.

వ. అందు సువర్ణగణితంబు సెప్పిన తదనంతరంబ సూత్రగణితంబు సెప్పెదు నది యెట్టిదనిన,

End :

సూత్రం. మదగజం మొదటి దినం 400 ఆమడలో సింహం మొదటి దినం 28 పోగా 372 ఈ శేషం ద్విగుణితం 744 ఈ పిదప హరివృద్ధి 12 గూడితే 056 వేరే ఉంచుకుని ఇందులో వృద్ధిసింహం నడిచిన ఆమడ 12 ఇందున పాల్గొంటే 63 దినములు. ఇందుకు ఏనుగు నడిచిన ఆమడలు దినం 1 కి 400 చొప్పున 25200 సింహం మొదటి 10 మొదలుకొని 12 వృద్ధిచేతను 63 దినములకు నడ్చిన ఆమడలు, 25200 స్సరీ.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులు గలవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది డి. నెం 2297 రున వర్ణితమగు గ్రంథమును బోలినదే.

JYŌTIṢA.

No. 2304. అంశలు

AMŚALU.

Substance, palm-leaf. Size, 13¾ × 1⅛ inches. Pages, 8. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair and almost free from mistakes.

Begins on fol. 11*a*. The other work herein is :—1*a*. Vāstuviṣayamu (with meaning).

Incomplete.

Deals with what are known as the 'nine aṁśas' whose knowledge is required in preparing horoscopes.

Beginning :

అశ్వని ప్రథమ చరణం మేషాంశ, అశ్వని ద్వితీయ చరణం వృషభాంశ, అశ్విని తృతీయ చరణం మిథునాంశ, అశ్విని చతుర్థ చరణం కర్కాటకాంశ, భరణి ప్రథమ చరణం సింహాంశ.

End :

అనగా మేషానకు విఘడియలు 240 కి ఘడియన్నరకు 90 అయినవి గనుక అయిదోవంతులో పుట్టినాడు గనుక సూర్యనవాంశ అని యెంచేగేది. యల్లగ్నంచ తథా. ఎన్నో ద్వాదశాంశలో పుట్టితే ఆ పుట్టిన లగ్నం మొదలుకొని అన్నో లగ్నాధిపతి ద్వాదశాంశ అని యెంచేగేది.

(వి-వి.)—

అసమగ్రము. ప్రాంత తిన్నది. తప్పులు లేవు. శైథిల్య గ్రంథపాతములు గలవు.

జాతక విషయమున కుపయోగించు నవాంశాదుల పరిగణన మిందు గలదు.

ఇందే యితర గ్రంథమున్నది :—

1a వాస్తువిషయము సటీకము.

No. 2305. అక్షరప్రశ్నము.

AKṢARAPRAŚNAMU.

Substance, palm-leaf. Size, $5\frac{1}{8} \times 1$ inch. Pages, 45. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

On fortune-telling, taking into consideration the letters forming the question.

Beginning :

శ్లో. అకారే శోకసంతాపం వియోగం శిశుబాంధవే?
సేవేత్త ప్రోక్షరోగం విత్తహాని ర్భవిష్యతి.

ఈ ప్రశ్నఫలం అప్సరస్త్రీలు ఋష్యశృంగుని అడవిలో పొడగన్న తావు, మధ్యమం.

End :

శ్లో. శకారేణ వరం శ్రేష్ఠం భోజనం వ్యాధినాశనం
అర్థలాభం ఫలం ప్రాప్తం సర్వదేశేషు సంభవేత్.

ఈ ప్రశ్న ఫలం :—

శ్రీరాములు అగస్త్యాశ్రమానకు వచ్చి ఋషులకు సహాయమై అసురసంహారం చేసి మునులచేత స్తుతిం బొందిన రావు, ఉత్తమం.

(బి-వి.)—

అసమగ్రము. అవర్ణము మొదలు శవర్ణమువరకే ఇందు ప్రశ్నలు వ్రాయబడి యున్నవి. వ్రాంత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

ఇది ప్రశ్నశాస్త్రము. ప్రశ్నాక్షరములనుబట్టి, దీనివలన ప్రశ్నఫలంబులు చెప్ప వచ్చును. ఒక్కొక్క వర్ణమునకు నొక్కొక్క సంస్కృతశ్లోకము గలదు. కర్త పేరెఱుగరాదు.

No. 2306. అక్షరశకునము.

AKṢARAŚAKUNAMU.

Substance, palm-leaf. Size, $8\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 4. Lines, 5 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 43*a*. The other works herein are :—1*a*. Kālanirṇayamu, 25*a*. Gaurīpañcāṅgamu, 33*a*. Grahabhāṣyamu, 46*a*. Navaratnacintāmaṇi.

Complete.

On predicting future events.

Beginning :

1	శ్రీ	సీ	సీ	దు	నా	ను	మ	మ	యి	రా	వు	త	రు	లు	ర్య
2	నో	హ	దు	ము	త	ల	ర్థ	స	ద	మ	వు	ష	లు	వీ	ం

* * * *

End :

ఈ పంచాంగం శకునం చూచేలాగు తాను తలచుకొన్న అక్షరం మొదలుకొని తొమ్మిదో అక్షరందాకా లెక్కించి ఆ యక్షరం గ్రాహ్యం వుంచేది. ఆ చొప్పున పదిహేను బంతులు తొమ్మిదింటికాడికి ఆ అక్షరములు అన్ని యేకంచేసి చదివితే అందుల ఫలం అగపడును. చివరదాకా సరిపడ్డాకాడ్కి మొదటినించి లెక్కచూచేది. అందుల ఫలాఫలాలు అగుపడును.

(వి. వి.)—

సమగ్రము. వ్రాత మంచిది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

అక్షరములేవో కొన్ని నిడుపు పదిహేను, పొడుగు పదిహేను గళ్లుగల చక్రమునఁ జూపఁబడినవి. ప్రశ్న చూచు విధానము తర్వాతఁ జూపఁబడినది.

No. 2307. అష్టకవర్గుచక్రములు.

AṢṬAKAVARGUCAKRAMULU.

Substance, palm-leaf. Size, 17½ × 1⅞ inches. Pages, 17. Lines, 4 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 28*a* of the ms. D. No. 2356.

Complete.

On the preparation of horoscopes and on predicting the future according to the position of the planets.

Beginning :

" శుక్లాంబరధరం ... .శాంతయే.

* * * *

స్వస్తి శ్రీ విజయాభ్యుదయ శాలివాహనశకాబ్దాః కల్యబ్దాః ప్రభవాదిగతాబ్దాః.

End :

సీ. ధరసుతమూటు సోదరనాశమగు నేట
చంద్రార్కకుజులున్న సంతతంబు
చంద్రార్కిలేడింట జననీజనకు......
జనన మై కటకమై చెలఁగుచాని
కాఱిటుమూటపాపులుండగా శుభుల్
పదిరెంటనుండినా పాపనీల్గు
జననంబునకు షష్ఠసప్తమంబైనను
నష్టమంబైన రెండాటులయిన
అందు క్షయచంద్రులుండంగ నతనితోడ
పాపులునుగూడ శుభుల చూపదరకున్న
అపరపక్షేందుశశితో నాల్గింట అష్టములును
పాపులుండిన నిశ్చయం బలగు చిఱుత.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

అష్టకవర్గ చక్రములు, జాతకము వ్రాయు తీరు, కొన్ని గ్రహస్థితుల ఫలములు ఇందు గలవు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2356 చూడ జూచునది.

No. 2308. ఆనంద్మ సంవత్సర పంచాంగము.

ĀNANDASAMVATSARAPAÑCĀNGAMU.

Substance, palm-leaf. Size, 18½ × 1½ inches. Pages, 88. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other work herein is :—46*a*. Vikramasamvatsarapañcāṅgamu.

Complete.

Calendar for the year Ānanda corresponding to the Śaka year 1716 (1794 A.D.) by Piḍaparti Śivarāma Siddhānti.

Beginning :

అచింత్యా వ్యక్తరూపాయ నిర్గుణాయ గుణాత్మనే
సమస్త జగదాధార మూర్తయే బ్రహ్మణే నమః.

* * * *

శ్రీ గౌతమీసింధుతటే విభాతి శ్రీరాజమాహేంద్రవరాఖ్యదుర్గం
యస్యాధికారా న్మనుజాధినాథో భూలోకదేవేంద్ర ఇవావభాతి.
శ్రీరాజమహేంద్రవరాఖ్యదుర్గే
శ్రీ వెల్లకోటాఖ్యనుసీమసంస్థా
శ్రీమంత్రివర్యై స్సుగుణై స్సమేతా
శ్రీరామచంద్రాఖ్య పురీ ప్రసిద్ధా.

* * *

యామధ్యాస్త ఇదానీం
శ్రీ రాజా రామచంద్ర ధరణిపాలః
దశరథతనయోఽయోధ్యాం
త్రేతాయా మివఽజనానురంజన చతురః.
కౌండిన్యగోత్రోద్భవభాసమాన
శ్శ్రీరామవిద్వాన్ పిడపర్తి వంశ్యః
శ్రీరామచంద్రాఖ్య పురే బభూవ
తపశ్శ్రితాభ్యాం భువి సుప్రసిద్ధః.

* * *

ఆసీద్బాపన్న శాస్త్రీ బుధకవినికర స్తూయమాన స్తనూజ
స్తస్యాసీత్తస్య పుత్రః కృతనిచయసుధాపానభాస్వద్రసజ్ఞః
జ్యోతిశ్శాస్త్రి ప్రవీణ స్సకల గణితవిత్సూర్యసిద్ధాంతవేత్తా
శ్రీ సీతారామపాదాంబుజరసలహరీ హారి చేతో మిళిందః.
తస్మింత్సుధీవరమణి శ్శివరామ విద్వాన్
శ్రీరామచంద్రనగరే కృతనిత్యవాసః
శ్రీరామచంద్ర జనపాలదయైకలక్ష్యః
పంచాంగమంచ దనువత్సరమాతనోతి.

* * * *

అస్య సమస్తకళ్యాణభాజనస్య శ్రౌతస్మార్త నిత్యకర్మానుష్ఠాన క్రియాతంత్ర వ్యవహారహేతుభూతస్య ఆనందనామ సంవత్సరస్య కల్యాది గత సౌరాబ్దాః........
కలియుగే గత సౌరాబ్దాః ౪౮౯౫, శాలివాహనశకే గత సౌరాబ్దాః ౧౭౧౬.

End :

౧ శ ౫౨-౧౧ ఉ ౫-౨౬-౨౬ బ్ర ౫౧-౨౪ కి ౨౪-౫౫ రా ౨౪-౫౫ మేషాయనం భు ౧-౫౪.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిదే. శైథిల్య గ్రంథపాతములున్నవి.

శాలివాహనశకాబ్దము ౧౭౧౬ లకు సరియగు ఆనంద సంవత్సర పంచాంగము. దీనిని రామచంద్రపురరాజగు రామచంద్రరాజు నాజ్ఞచే పిడపర్తి శివరామ సిద్ధాంతి రచించెను.

No. 2309. ఉపదేశ సూత్రములు (సటీకము).

UPADĒSASŪTRAMULU (with meaning).

Substance, palm-leaf. Size, 8¼ × 1⅜ inches. Pages, 76. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

This is a Telugu Commentary on the Upadēśasūtras, otherwise known as Jaimini sūtras. The name of the author is not known.

Beginning :

ఉపదేశం వ్యాఖ్యాస్యామః—అభిపశ్యంతి ఋక్షాణి—మేషాది ద్వాదశరాసులున్ను ఆరూఢాత్మకంగా వ్రాశేది. ఆ రాసులు తమతమ రాసులున్ను యెదురు రాసులున్ను చూచును. మేష వృశ్చికములు వృషభతులలను, మిథున కన్యను, కర్కటకుంభమును, సింహ మకరమును కన్యా ధనుర్మీనాలకు ఇవి దృష్టి.

End :

జగత్తస్థుషోరర్థయోగార్థే లగ్నసప్తమాలు రెండు రెండు తెచ్చి. రెంటుఁగూడి అర్థిస్తే అది యోగార్థం స్థూలదశావైషమ్యార్థమేతత్. ఈ యోగార్థ దశకు స్థూలదశ రాశి ప్రకారాన్నే చూచేది. కుంభాది స్త్రీకూటత్రయం? పదక్రమేణ దిగ్దశాయాం నవమాదిగా పంచమనవమంబాతను దశతెచ్చేది. అది విదశ అని పెంచుకొనును. ఫలదశ చూచేటప్పుడు మాతృధనయో స్సామాన్యం విపరీతమోజకూటగో:, ఓజయందు పంచమాదిగాయుగ్మరాశికి నవమాదిగా త్రికోణ దశచూచేది. యథా సామాన్యయుగ్మే యుగ్మపదమందు నవమాదిగానే చూచేది. పితృమాతృధనప్రామాణ్యాది త్రికోణే అత్ర ద్వారబాహ్యాభ్యాం తతస్తత్ దాసగైరికైః పత్నీ వాక్కాలికైః ఫలాదేశ అస్మిన్ చేసిచే స్వర్తే వా శీమంతః మిత్రభే కించిత్, దుర్గతాపహతః.

Colophon :

ఇత్యుపదేశసూత్రే అయుర్దాయాధ్యాయ స్సమాప్తిమగమత్.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులమయము. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఉపదేశసూత్రమని నామాంతరముగల జైమినిసూత్రముల కిది తెలుఁగు టీక. కర్త పేరెఱుఁగరాదు.

No. 2310. ఉపదేశ సూత్రములు (సటీకము).

UPADĒŚASŪTRAMULU (SAṬĪKAMU).

Substance, palm-leaf. Size, 15⅝ × 1¼ inches. Pages, 44. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతము లల్పములు. ఇది పూర్వవర్ణితమే.

No. 2311. ఏష్యకాలజ్ఞానము.

ĒṢYAKĀLAJÑĀNAMU.

Substance, palm-leaf. Size, 16½ × 1¼ inches. Pages, 216. Lines, 6 on a page Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but full of mistakes.

Begins on fol. 1*a*. The other work herein is :—109. Intilekkalu.

Complete.

This prophesies the future. It says that after several years the whole world will be a prey to severe diseases, famine and many other disturbances when a great man by name Vīrabhōgavasantarāya will flourish and save all those who take refuge with him. The author is Āruvēla Vīrabhaṭlayya.

Beginning :

కాలజ్ఞానం చెప్పిన పురుషులు—

నారదులు, వ్యాసులు, మార్కండేయులు, శుకులు, యష్మి బసవన్న, వేమన్న రెడ్డి మఠంవారు, శంకరాచార్యులు, విద్యారణ్యులు, వీరభట్లయ్య, సర్వజ్ఞుడు, భాన మండలంవారు, కాశి బాలబ్రహ్మేశ్వరుఁడు, శంతనుయోగి, శీలంపాటి గుంతా భొట్లు, పసురుపాటి రామి రెడ్డి, చెన్నాపల్లె చెన్నా రెడ్డి, కోనూరి వోబళయ్య, పార్లపల్లె పాప రాజు, అన్నమయ్య, కడమల్ల కాలువ కాచి భట్లు, భల్లాపురం భోగీశ్వరయ్య, నారాయణమునికృష్ణమాచార్యులు, వెట్టి గోవిందప్ప, మీనప్పయ్య, కరస్థలం నాగ లింగమా, కరి వీరన్న, దిద్దుకూరి నాగప్ప ఈ మహాత్ములు విష్యం చెప్పిన పురుషులు.

* * * *

శ్లో. రామం భూతభవిష్యదర్థలిఖితం శ్రీసాంద్రసింధోదయే
శ్యామం సుందర కల్కిదేవజననం శౌర్యం మహాభీషణమ్
కామం భూతమదోగ్రదానవహరం కామేష్టి ప్రాకుః శివాః ?
సోమాంద్రుశ్యతె పుద్భవం కృతయుగే సర్వేజనాదృశ్యతే. ?

* * * *

అంగిరసే మఖే మాసే నవమ్యాం శుక్లపక్షకే
భానువారే చ యామ్యార్థం వీరభోగ సముద్భవమ్.

* * * *

ఖరేవర్షే ధనుర్మాసే తృతీయా శుక్లపక్షకే
సోమశ్రవణ మధ్యాహ్నే మ్లేచ్ఛరాజ్యం వినశ్యతి.
నందమా(నా ?)శ్వజమాసేచ దశమ్యాం శుక్లపక్షకే
సోమశ్రవణ మధ్యాహ్నే వీరభూపాలకః పతిః.

End :

ప్రభుస్వామి అందరినీ రక్షించుకుంటూ ఉండేని. అప్పుడు రాజ్యపూజలు ప్రతాలున్ను జపతపాలున్ను ఫలియించును.

ఇది శివుని ఆన తప్పరాదు. ఈ వాక్యాలు కల్లో నిజమో యెఱుగమనేవారు ఎవరు గలరో. వారికి చంద్రసూర్యులు ఉన్న పర్యంతం రౌరవాది నరకం తప్పరాదు. ఇది దూషించినవారు హాస్యంచేసినవారు నరకద్వారాలఁ బడుదురు. సకల బాధలు

వచ్చును. సంశేహం లేదు. ఇవి సర్వజ్ఞుని వచనాలు. సర్వసమ్మతం. ఇది మోక్ష మార్గం అని నమ్మిన పురుషులు ఈ గ్రంథం విని కృతార్థులవుదురు. ఇది శివుడు నాల్గూ గూడిన పలుకులు. ఇది విని శరణులు కృపవుంచేది. మా విన్నపం వినరయ్యా బస వాది ప్రమథులారా! శరణార్థి.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులే. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది రేయిక భావికాల విషయములఁ జెప్పు గ్రంథము. ముందెప్పుడో ప్రపంచ మెల్ల మహావ్యాధులతోను, క్షామములతోను, ఇంక నెన్నో యుత్పాతములతోను, క్షోభము చెందుననియు ఏవేవో స్థలముల గొన్ని యుత్పాతములు పుట్టుననియు, అప్పుడు వీరభోగవసంత-రాయఁడను సిద్ధపురుషుఁడు వెలసి తన్ను వేఁడువారిని రక్షించుననియుఁ జెప్పఁబడినది. దీని కర్త జిఱువేల వీరుభట్లయ్యయట; కాని కాలజ్ఞానము చెప్పిన మహాపురుషులని మఱికొందఱును పేర్కొనఁబడిరి. భాష సరిగా లేదు.

No. 2312. కాలచక్రము.

KĀLACAKRAMU.

Substance, palm-leaf. Size, $16\frac{1}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 60. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 113*a* of the ms. D. No. 2337.

Incomplete.

An astrological work explaining how the good or bad fortune of a person can be predicted according to the position of the planets at the time of his birth. Vide Sanskrit D.C. Nos. 13636 and 13637.

Beginning :

వందేఽహం గోపికానందం భారతీం గణనాయకమ్
పార్వత్యై కథితం పూర్వం కాలచక్రం పినాకినా
భచక్రసారముద్ధృత్య లఘుమార్గేణ కథ్యతే
భూతైకవింశద్గిరయోనవదిక్ షోడశాబ్దయః
సూర్యాదీనాం క్రమాదాయం రాశీనాం స్వామినో వశాత్.

టీక. కాలచక్రమందు సూర్యాది సప్తగ్రహ వర్షాలు చెప్పంబడెను. రవికి 5 యేండ్లు, చంద్రునికి 21 ఏండ్లు, కుజునికి 7 యేండ్లు, బుధునికి 8, గురునికి 10, శుక్రునికి 16, శనికి 4 ఇవి ఆయుర్దాయమందున్ను మహాదశలందున్ను ఈ చెప్పిన లెక్కలే యేండ్లని యెంచేది.

End :

అనిమిత్తేన మరణం బ్రాహ్మణేన వ్రణం భవేత్,
క్షీణేన ప్రాప్యతే దేవి గురుయోగే ఫలం భవేత్.

* * * *

.............శుభాశ్చైవ శనేః ఫలమ్
గ్రహాధ్యాయం దశగుణం ద్వాదశభాజితం.

(వి-వి:)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము చాలఁగలదు. గ్రంథపాతములు గలవు.

గ్రహచక్రగతి ననుసరించి జాతకుని జన్మకాలము ననుసరించి, శుభాశుభ స్థితుల నెఱింగించు జ్యోతిష గ్రంథమిది. దీనిని గూర్చి సంస్కృతమున డి. నెం 13636, 13637 ల్లు చూచునది.

No. 2313. కాలనిర్ణయము.

KĀLANIRṆAYAMU.

Substance, palm-leaf. Size, 8¼ × 1¼ inches. Pages, 47. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other works herein are :—25*a*. Gaurīpañcāṅgamu, 33*a*. Grahabhāṣyamu, 43*a*. Akṣarapraśnamu, 46*a*. Navaratnacintāmaṇi.

Incomplete.

This describes in a peculiar way the auspicious and inauspicious hours for undertaking any business.

Beginning :

శ్రీ పార్వత్యువాచ.

అనాది విమలం గుహ్యం కారణం చాదివర్జితమ్
సారం ప్రియకరం దివ్య మతిగోప్య మనుత్తమమ్
గ్రహాణాం చ విచారేణ తత్కాలే కాలనిర్ణయః
కాలచక్రగతం సర్వం బిందురూపం వద ప్రభో.

ఈశ్వర ఉవాచ.

సాధు సాధు మహాదేవి గోప్యమేతత్తుపృచ్ఛసి
నాదబింద్వాత్మకం సర్వం బిందురూపం వదామ్యహం.

End :

> రౌద్రస్యాత్ రాత్ర్యాదౌ మైత్రః రాత్ర్యంతే మైత్రీ ఏవస్యాత్
> ఏవం భౌమవాసరాదయో మైత్ర్యాదిత్వం మైత్రాం తత్వం చ జ్ఞేయం
> ఏవం బుధవారాదిషు జ్ఞేయం.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత బాగుగా నున్నది. దోషములు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పండ్రెండు నెలలకు దివారాత్రములు ముహూర్తములు విభాగించి యందు మంచివి చెడ్డవి నిర్ణయింపఁబడినవి. ఇది యేదో వింత తీఱు శుభాశుభ కాలనిర్ణయ గ్రంథము.

ఇందలి గ్రంథాంతరములు—25*a* గౌరీ పంచాంగము, 33*a* గ్రహాభాష్యము, 43*a* అక్షరప్రశ్నము, 46*a* నవరత్నచింతామణి.

No. 2314. కుమారవాస్తు శాస్త్రము.

KUMĀRAVĀSTU ŚĀSTRAMU.

Substance, paper. Size, 12 × 8¼ inches. Pages, 55. Lines, 20 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, good, but not free from mistakes.

Begins on fol. 297 of the ms. described under D. No. 1275.

Complete.

Same work as that described under No. 13068 of the Sanskrit Descriptive Catalogue, Vol. 22. This is on the construction of houses and certain astrological rites connected with it.

Beginning :

> బ్రహ్మేశ్వరో యమశ్చైవ భార్గవాంగిరసావుభౌ
> గౌతమశ్చైవ గార్గ్యశ్చ మను వ్యాసౌ భృగు స్తథా.

* * * *

టీక. బ్రహ్మదేవుడు, దేవేంద్రుఁడు, యముఁడు, శుక్రుఁడు, బృహస్పతి, గౌతముఁడు, గార్గేయుఁడు, మనువు, వేదవ్యాసులు, భృగువు, విశ్వకర్ముఁడు వీరలాదిగాఁగల శాస్త్రజ్ఞులు చేసిన వాస్తువులోని సారమైన అర్థములు పుచ్చుకొని వీరలకు నమస్కరించి బ్రహ్మపుత్రుఁడైన సనత్కుమారుడు విశదంగాను కుమారవాస్తువులో విశేషమైన శ్లోకాలు చెప్పెను.

* * * *

End :

> పశ్చిమే ధనహానిం చ వాయవ్యే కలహం భవేత్
> ఉత్తరే నవరత్నం చ ఈశాన్యే తుష్టిరేవ చ.

వాస్తుశాస్త్రం సంపూర్ణమ్.

(వి-వి.)—

సమగ్రము. వ్రాతే తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

గృహనిర్మాణక్రమము, నిర్మాణకాలము, ద్వారకవాటలక్షణములు, వాస్తుపురుష లక్షణము, ఇల్లుకట్టుటకు పనికిరాని వృక్షములు మున్నగు విషయములిందు గలవు.

ఇది సంస్కృతమున డి. నెం 13068 రులో వర్ణింపబడినదే.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1275 రున జూచునది.

No. 2315. క్రోధన సంవత్సర పంచాంగము.

KRŌDHANASAMVATSARA PAÑCĀṄGAMU.

Substance, palm-leaf. Size, $13\frac{1}{4} \times 1\frac{3}{8}$ inches. Pages, 80. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not bad but not free from mistakes.

Incomplete.

A calendar for the year Krōdhana.

Beginning :

అచింత్యావ్యక్తరూపాయ నిర్గుణాయ గుణాత్మనే
సమస్తజగదాధార మూర్తయే బ్రహ్మణే నమః.

End :

ఉ స్ఫో ౩౯-౨౩, వి ౪౪-౨౯, హ ౨౭-౧౫, గ ౮-౩౦, ది ౧౫-౧ దృక్సం
స్ఫుటపశ్చాదస్తం షు.... .....

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత మంచిదే. శైథిల్య గ్రంథపాతములున్నవి. క్రోధన సంవత్సర పంచాంగమిది. ఇందు శాలివాహనశకమును బేర్కొనలేదు. కర్త పేరెఱుంగరాదు.

No. 2316. క్రోధి సంవత్సర పంచాంగము.

KRŌDHISAMVATSARA PAÑCĀṄGAMU.

Substance, palm-leaf. Size, $12 \times 1\frac{3}{8}$ inches. Pages, 62. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and full of mistakes.

Incomplete.

Calendar for the year Krōdhi.

Beginning :

చై. శుద్ధ ౫ బు రాత్రి మకర ఘ ౨౦ కుంభ ఘ ౨౬-౧౪.

End :

విశ్వావసు సంవత్సర చైత్ర శుద్ధం ౧ గు ౩౦ ఉభా ౭౧ శుక ౩౦.

(వి-వి.)—

అసమగ్రము. ఆరంభమున గొన్ని యాకులు పోయినవి. వ్రాఁత మంచిది కాదు. శైథిల్య గ్రంథపాతములు గలవు. క్రోధి సంవత్సర పంచాంగ మిది. కర్త పేరెఱుఁగరాదు.

No. 2317. గోపాలరత్నాకరము.

GŌPĀLARATNĀKARAMU.

Substance, palm-leaf. Size, 14 × 1¼ inches. Pages, 82. Lines, 4 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 1*a*. The other work herein is:—42*a*, Jātakālaṅkāramu.

Incomplete.

A Telugu version of the Sanskrit work by Jaimini. Describes how the position of planets in a horoscope affects the fortunes of the individual concerned. The name of the author is not known.

Beginning :

శ్లో. ప్రపంచ పితరౌ నత్వా
గణనాథం ప్రణమ్య చ,
గోపరత్నాకరం కుర్వే
స్మృత్వాఽహం కమలోద్భవాం.

లగ్నాది యే భావములందుగాని శుభగ్రహములున్నా జూచినా ఆ భావము శుభము. ఏ భావాధిపతి ఏ భావమును జూచునో యా భావము శుభము. ఏ భాగాధిపతి షష్ఠాష్టమ ద్వాదశాధిపతులతోఁగాని క్రూరగ్రహములతోఁగాని కలిసినా జూచినా ఆ భావమునకు నష్టము. శత్రుక్షేత్ర షష్ఠాష్టమ ద్వాదశములందున్న గ్రహములు బలహీనములు.

End :

ద్వాదశాధిపతి శుభుఁడైనా అందుశుభుఁడున్నా ఉచ్ఛుడైనా కేంద్రకోణమిత్ర స్వక్షేత్రములందున్న, ధర్మకర్మాధిపతులతో గలసినా, జూడంబడినా సమస్తగుణములు గలవాఁడగును. ద్వాదశమునందు ....భావాధిపతి ఏ జాతిగ్రహమో ఆ మూలకముగా ధన వ్యయము కలుగును.

జైమినిగోపాలరత్నాకర ద్వాదశభావఫలం సంపూర్ణం.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

ఇది జైమినికృత గోపాలరత్నాకరమునకుఁ దెలుఁగు నేత. జాతకద్వాదశభావ ఫలములిందు వివరింపఁబడినవి. కర్తపేరెఱుఁగరాదు.

ఇందలి గ్రంథాంతరము :—

42a జాతకాలంకారము.

గ్రంథాంతమున నిట్లున్నది :—

"ఈ పుస్తకం తెలనాకుల వెంకటకృష్ణమ శెట్టి రౌద్రి సం॥ మాఖ శుద్ధ ౧, ఆదివారంనాడు వ్రాసి సంపూర్ణం."

No. 2318. గౌరీ పంచాంగము.

GAURĪ PAÑCĀṄGAMU.

Substance, palm-leaf. Size, 8¼ × 1¼ inches. Pages, 15. Lines, 7 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 25*a*. of the ms. described under D. No. 2313.

Complete.

This is about finding out auspicious and inauspicious days for undertaking journeys.

Beginning :

ప్రయాణ యోగ ఆనందాది ముహూర్తాలు.

ఆడల్లభమణవర్జ్యవైధృతివ్యతీపాతాది దోషములు లేవు. అన్యథా విచారించ రాదు. అన్యథా విచారించిరా దేవతాద్రిదోషం వంశచ్ఛేదం అవును. ఇది గర్గ మహాముని వచనం. సంశయములేదు.

End :

ఈ రాత్రి ౧ మృత్యువు, ౨ శుభము, 3 రోగము, ౪ ఉద్యోగము, ౫ అపవాదము, ౬ లాభము, ౭ ధన లాభము, ౮ వస్త్రలాభము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత బాగుగనే యున్నది. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇందు ప్రయాణమునకు శుభాశుభ తిథి వార నక్షత్ర ఘటికాదులు నిరూపింపఁబడినవి. సంస్కృతమునను దెలుఁగునను నిందలి విషయము గలదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 2313 దున జూచునది.

No. 2319. గౌరీ పంచాంగము.

GAURĪ PAÑCĀṄGAMU.

Substance, palm-leaf. Size, 16⅝ × 1⅜ inches. Pages, 2. Lines, 9 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 61of the ms. D. No. 2330.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిది. శైథిల్య గ్రంథపాతములు గలవు.

పూర్వమునోలె.

No. 2320. గౌరి పంచాంగము.

GAURĪ PAÑCĀṄGAMU.

Substance, palm-leaf. Size, 7⅝ × 1¼ inches. Pages, 27. Lines, 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 28*a*. the other works are (1) D. No. 2380. Fol. 2*a*. (2) D. No. 2321. fol. 20*a*.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాత మల్పము.

పూర్వమునోలె.

No. 2321. గౌళిపలుకుల ఫలము.

GAUḶIPALUKULA PHALAMU.

Substance, palm-leaf. Size, 7⅝ × 1¼ inches. Pages, 16. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair, but not free from mistakes.

Begins on fol. 20*a* of the ms. described under D. No. 2320.

Complete.

This is about the good or bad omens of the sounds of a lizard.

Beginning :

ఆదివారము

౨ సూర్యుఁడు.
౩ చంద్రుఁడు.
౪ అంగారకుఁడు.
౫ రాహువు.
౬ గురుఁడు.
౭ శని.
౨ బుధుఁడు.
౨ కేతువు.
౫ శుక్రుఁడు.
౩ సోమవారము.

* * * *

గౌళిపలుకు లక్షణం ఆదివారంనాడు చూస్తూ—

ఆదివారంనాటి గౌళి బ్రాహ్మణజాతిది బంగారుఛాయనుండు, ఆదివారంనాడు తూర్పున బల్కితేను రాచవార్త.

* *

End :

శనివారంనాటి గౌళి అంత్యజాతిది

* * * *

ఉత్తరాన అర్థనాశము, ఈశాన్యాన మేలువార్త .... మేలు.

(వి–వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథపాతములు లేవు.

ఇందు, తారాధిదేవతలు, గౌళిపలుకులకు ఫలములు తెల్పఁబడినవి. కర్త పేరెఱుఁగరాదు.

No. 2322. గ్రహభాష్యము.

GRAHABHĀṢYAMU.

Substance, palm-leaf. Size, $8\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 20. Lines, 6 on a page Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 33*a* of the ms. described under D. No. 2313.

Complete.

A Sanskrit work, with Telugu meaning, on predicting future events.

Beginning :

> వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ
> అవిఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా.
> గ్రహభాష్యమిదం శాస్త్రం విచిత్రం లోకపూజితమ్
> అష్టవింశతి ఋక్షాణి నవానాం తు గ్రహం తథా.

End :

> శుక్రస్య.
> హేమవస్త్రాంబరే సౌఖ్యం
> నానాగంధానులేపనమ్
> మృష్టాన్నభోజనం ప్రాప్తం
> శుక్రనాడ్య ఫలం భవేత్.
> వారవర్గఫలం దృష్ట్వా రాజరాజస్య పూజితమ్
> ఫలాఫలమిదం ప్రశ్న సర్వకర్మ ప్రశస్యతే ?
> ఇతి గ్రహభాష్యే ప్రథమోధ్యాయః.

టీక. ఏడు వారాలకు శుభగ్రహగడియలు, 3 మంచివి ఈ లగ్నం చెప్పిన లగ్నం లోను శుభగ్రహగడియలు వుండవలెను.

* * * *

చంద్రుని ఘడియలు నాలుగింటికి మిత్రగోష్ఠి సంతోషం, కుజుని ఘడియలు 3 కి గమనప్రసంగం, భూమి గ్రామాల నిఘా-రాహుగడియలు 4 కి బాకి మ్లేచ్ఛవర్తమానం గురుని ఘడియలు 3 కి అర్థప్రసంగం, బ్రాహ్మణగోష్ఠి వెరసి ఘడియలు 30.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

సంస్కృతమూలము తెల్గు టీక కల ప్రశ్నశాస్త్ర గ్రంథమిది.

No. 2323. చిక్కరాయరాజకుమారుని జాతకము.

CIKKAYARĀJAKUMĀRUNI JĀTAKAMU.

Substance, palm-leaf. Size, 13¾ × 1⅜ inches. Pages, 143. Lines, 4 or 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

This contains the horoscope of the son of Samukhamu Cikkayarāju who was born in Śaka 1643.

Beginning :

శ్లో. సవితృచంద్రమహీసుతసోమజాః
త్రిదశమంత్రిసితాసితపన్నగాః

సకలలోకశుభాశుభహితవ

స్తవ భవంతు సమస్తవిభూతయే.

జననీజన్మసౌఖ్యానాం వర్ధనీకులసంపదామ్, పదవీపూర్వపుణ్యానాం లిఖ్యతే జన్మపత్రికా. స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహనశకవర్షంబులు 643 అగు నేటి చాంద్రమాన ప్లవనామ సంవత్సర వైశాఖ బ 30 ఆదిత్యవారం 60 మహానక్షత్రం రోహిణి 19, నిత్యనక్షత్రం కృత్తిక 37, అతిగండనామయోగం 15 చతుష్పాత్కరణః 30, విష్కం 47, ఈ శుభదినమందు ఉదయమైన 11 ఘడియలపుడు మహారాజరాజశ్రీ సమూఘం చిక్కయరాజుగారికి శ్రీమత్కుమారజననం. జన్మలగ్నం కర్కటకం, చెల్లు ఘడియలు 3 జన్మనక్షత్రం.

End:

ఉపరి శనిదశలో సూర్యభుక్తి నెలలు 11 దినాలు 12 కి ఫలం పుత్రదారార్థ కలహం రోగంచైవ మహాభయం, పైత్యోష్ణజ్వరరూపేణంచ సారస్యాంతర్గతేరవిః. శని సూర్యులు ద్వితీయసప్తమమారకాధిపతులై శత్రులై సమసప్తకులై ఉండిరి గనుక పుత్రులు సామ్రాజ్య దశక్రోధి సంవత్సర మకర మాసమందు బహుళ పాడ్యమినాడు లేదా హస్తనక్షత్రమందు దివి నాలుగో యామమందు జ్వరాతిసారంచేత పుణ్యలోక సిద్ధి.

కరకృతమపరాధం క్షంతుమర్హంతి సంతః
న మయా స్థాపితశ్శంకు ర్నక్షత్రం నావలోకితమ్
పరై రుద్దిష్టవేళాయాం లిఖ్యతే జన్మపత్రికా.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథ పాతములు గలవు.

శకము. 1643 నాడు సముఖము చిక్కయరాజుగారికి జనించిన కుమారుని జాతకమిది.

No. 2324. చిత్రభాను సంవత్సర పంచాంగము.

CITRABHĀNUSAMVATSARA PAÑCĀṄGAMU.

Substance, palm-leaf. Size, $9\frac{1}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 42. Lines, 8 or 9 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, old. Mode of writing, not good and full of mistakes.

Incomplete.

This is a calendar for the year Citrabhānu by Nārāyaṇa Siddhānti, son of Śrī Kṛṣṇadaivajña of Kārvēṭinagaram.

Beginning :

వాగీశాద్యాస్సుమనస స్సర్వార్థానాముపక్రమే
యం నత్వా కృతకృత్యాస్స్యు స్తన్నమామి గజాననం.
అచింత్యా వ్యక్తరూపాయ నిర్గుణాయ గుణాత్మనే
సమస్తజగదాధార మూర్తయే బ్రహ్మణే నమః.

* * * *

దైవైరపి దురధిగమం
జ్యోతిర్జ్ఞానం యతో మయా ప్రాప్తం
తమహం ప్రణమామి గురుం
ప్రతిభటధిక్కార పటుతరప్రజ్ఞం.
సాళ్వాంకస్య నృపస్య తస్య కరుణా లబ్ధ్వా...........
సిద్ధాంతోష్టకవిత్రికూటకులజో శ్రీకృష్ణదైవజ్ఞజః
గార్గ్యశ్శర్వ...... ...నారాయణాఖ్య స్సుధీః
కార్వేటినగరే కరోతు విమలం పంచాంగ మత్యుజ్జ్వలం.

* * * *

End :

30 ష ౨౮౪ జ్యే ౨౯౪ షా 30౪ నా ౨౮౪ రా ౨౧౪ అహ ౨౮।

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదికాదు. శైథిల్య గ్రంథపాతము లమితములు.

ఇది శాలివాహనశతాబ్దము ౧౭౪౪ లకు సరియగు చిత్రభాను సంవత్సర పంచాంగము. దీనిని కార్వేటినగరవాసియగు నారాయణసిద్ధాంతి గుణించెను.

No. 2325. జంత్రి పంచాంగము.

JANTRI PAÑCĀṄGAMU.

Substance, paper. Size, $9\frac{5}{8} \times 5\frac{7}{8}$ inches. Pages, 98. Lines, 38 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good but almost free from mistakes.

Complete.

An astrological ready—reckoner for the period beginning from 14th July 1825 to 16th August 1833, prepared by Taḍakamaḻḻa Veṅkaṭa-kṛṣṇa Rao.

Beginning :

జంత్రి శా॥ స్న 1235 ఫసలి, పార్థివనామ సం॥ ఆడి నెల 1 తేది ? తారీకు జూలై నెల 14 తేది. 1825 సం॥ మ॥ తా॥ చ. 26. జులకాదున్న 1240 ష. గురువారం మొదలు.

ఆడి నెల స్న 1235 ఫు॥ ? తేది.	జూలై నెల 1825 సం॥ తారీఖు.	మాహెజుల, రాదుస్న 1240 వాచందు.	వారాలు.
1	14	26	గురువారం.
2	15	27	శుక్రవారం.
3	16	28	శనివారం.
4	17	29	భానువారం.

End :

జంత్రి చా॥ స్న 1243 ఫసలి విజయ సం॥ ఆడి నెల 1 తేది

....

ఆడి నెల స్న 1243 తేది.	జూలై నెల 1833 తారీఖు.	సఫరు నెల 1249.	వారాలు.
1	14	29	ఆదివారం.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులు లేవు. శైథిల్యము చాలఁ గలదు. గ్రంథపాతములు గలవు.

తడకపల్లి వేంకటకృష్ణరావుగారు ప్రభవాది సంవత్సరములు స్న వత్సర సంఖ్య, ఇంగ్లీషు వత్సర సంఖ్య, ఫసలి సంఖ్య తేదులకు, వారములు అనుక్రమము చొప్పున వ్రాసిన జంత్రి (జాపితాల పుస్తకమిది.) ఇట్టివి మఱికొన్ని గలవు. 1825 వ సంవత్సరము జూలై నెల 14 వ తేది మొదలు 1833 వ సం॥ ఆగస్టు నెల 16 వ తేది పర్యంతము ఈ జంత్రి గలదు.

No. 2326. జంత్రి పంచాంగము.

JANTRIPAÑCĀṄGAMU.

Substance, paper. Size, 9⅞ × 5¾ inches. Pages, 156. Lines, 37 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Bound in 2 volumes. Mode of writing, not good and not free from mistakes.

Complete.

Similar to the work described under No. 2325 ante. The first volume is for the period from 14th July 1840 to 13th July 1846 and the second volume from 14th July 1846 to 13th July 1853.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులమయము. శైథిల్యము చాలఁ గలదు. గ్రంథపాతములు గలవు.

ప్రథమ సంపుటమున 1840 వ సం॥ జూలై నెల 14 వ తేది మొదలు 1846 వ సం॥ జూలై నెల 13 వ తేది వఱకును ద్వితీయ సంపుటమున 1846 వ సం॥ జూలై నెల 14 వ తేది మొదలు 1853 వ సం॥ జూలై నెల 13 వ తేది వఱకును గలదు. ఇది డి. నెం 2325 రున వర్ణితమైనదానిఁ బోలినదే.

No. 2327. జంత్రి పంచాంగము.

JANTRIPAÑCĀNGAMU.

Substance, paper. Size, 7½ × 3¾ inches. Pages, 141. Lines, 36 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

Similar to the above. This is for the period from 12th April 1855 to the end of December 1866.

Beginning :

జంత్రి తడకమళ్ల వెంకటకృష్ణా రావు ... .రాక్షసనామ సం॥ చైత్రి నెల ౧ తేది స్న ౧౨౬౪ ఫసలి—

మా. చైత్రి నెల	ఏప్రిల్ స్న	ఫస...	
౧౨౬౪	౧౮౫౫	౧౨౭౧	
౧	౧౨	౨౪	గురువారము.
౨	౧౩	౨౫	శుక్రవారము.
*	*	*	*

End :

మార్గళి స్న	డిశంబరు	......స్న	
౧౨౭౬	౧౮౬౬	౧౨౮౩	
౧	౧౪	౬	శుక్రవారము.
*	*	*	*
౧౮	౩౧	౨౩	సోమవారము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. శైథిల్యము గలదు.

1855 వ సం॥ ఏప్రిల్ 12 వ తేది లగాయతు 1866 వ సం॥ డిసంబరు ఆఖరుదాక నిందు జంత్రి గలదు.

పూర్వమువోలె.

No. 2328. జంత్రి పంచాంగము.

JANTRIPAÑCĀṄGAMU.

Substance, paper. Size, 9⅛ × 5⅝ inches. Pages, 36. Lines, 35 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing not good and not free from mistakes.

Incomplete.

An astrological ready-reckoner for the months, days, etc., of the years beginning from the month of Mārgaḻi of the year Prabhava (1868) to the month of Mārgaḻi of the year Pramōda (1870).

Beginning :

1868 వ సం॥ .... ప్రభవనామ సంవత్సరం మార్గళి నెల
....

End :

30	15	7	శుక్ర.
31	18	8	శని.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

క్రీ 1868 ప్రభవ సంవత్సరము మార్గళి నెల మొదలుకొని 1870 ప్రమోద నామ సంవత్సరం మార్గళి నెల దాంక జంత్రి యిది.

పూర్వముతోలె.

No. 2329. జంత్రి పంచాంగము.

JANTRIPAÑCĀṄGAMU.

Substance, paper. Size, 8¼ × 5⅜ inches. Pages, 174. Lines, 32 or 38 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, illegible. Free from mistakes.

Complete.

Similar to the above. From 1st January 1871 to 31st December 1884.

Beginning :

1871 వ సం॥ జనవరి నెల 1 వ తేది ఆదివారంకు 1280 వ ఫసలి మార్గళి నెల 19 వ తేది ప్రమోద సం॥ 1287 హిజరిషవ్వాలక్ తేది మొదలు.

జంత్రి ఆరంభం.

1871 వ సం॥ జనవరి.	1280 వ ఫసలి ప్రమోద సం॥ మార్గళి నెల	1282 హిజరిషవ్వాల్ చందు.	వారము.
1	19	9	ఆదివారం.
2	20	10	సోమవారం.
3	21	11	మంగళవారం.

End :

1884 వ సం॥ డిసంబరు నెల 1 వ తేదికి తారణ సం॥ కార్తీకి నెల 1 వ తేది స్న 1295 వ ఫసలి మ॥ . . . . . .

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తెలుగు. చదువశక్యముగానిది. తప్పులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

1871 వ సం॥ జనవరి నెల 1 వ తేది మొదలు 1884 వ సం॥ డిసంబరు నెల 31 వ తేది దాక నిందు జంత్రి గల్లదు. తడకమళ్ల వెంకటకృష్ణరావుగారి యింటి వృత్తాంతములేవో ఆయా సమయముల జరిగినవి డైరి వ్రాంతగా నిందు గలదు.

No. 2330. జాతకకర్మపద్ధతి (సమూలము).

JĀTAKAKARMAPADDHATI (With Text).

Substance, palm-leaf. Size, 16⅝ × 1⅜ inches. Pages, 120. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other works herein are :—61*a*. Gaurīpañcāṅgamu, 62*a*. Siddhāri and Aṅkanyāsacakram (Sanskrit).

Incomplete.

This is a brief exposition in Telugu of the substance contained in the first four adhyāyas of the Sanskrit Jātakakarmapaddhati of Śrīpati. The name of the author is not known.

Beginning :

Text :

....

శిష్యప్రార్థనయా విచార్య సకలాన్ హోరాగమార్థాన్ ముహు
ర్వ్యక్త్యై జాతకకర్మపద్ధతిమహం హోరా విదాం ప్రీతయే.

*　　　*　　　*　　　*

ఇతి జాతకకర్మ పద్ధతిం. గురుపాదాబ్జయుగప్రసాదతః
ఇహ శిష్యసుఖావబోధనం కృతవాన్ శ్రీపతి రగ్రజాగ్రణీః.
ఇతి శ్రీపతి పద్ధతౌ మిశ్రకాధ్యాయోఽష్టమః ఆదితశ్లోకాః ౧౩౬.

*　　　*　　　*　　　*

Meaning :

జ్ఞేయోఽత్ర ప్రథమేఽహ్ని జన్మసమయచ్ఛాయాదియం త్రైస్తత
స్తత్కాలప్రభవా విలగ్నసహితాః కాల్యాస్తతశ్చ గ్రహాః
సిద్ధాంతోక్తపరిస్ఫుటోపకరణై స్తైశ్చాసకృత్కర్మణాం
భావాః షేటదృశో బలాని చ తతస్తేషాం విచింత్యానిహ.

కుందరగా ఛాయాది ఘటికాయంత్రాదులచేతను శీర్షోదయకాలం నిశ్చయించి ఆ వేళకు సూర్యసిద్ధాన్తోక్తమార్గానను పునఃపునః స్ఫుటంగాను ద్యుగణమున్ను మధ్య గ్రహాలను స్ఫుటగ్రహాలను లగ్నమున్ను భావాలున్ను గ్రహదృష్టులున్ను భావాల్కు గ్రహదృష్టులున్ను షడ్విధబలాలున్ను తెచ్చకునేది.

శ్రీశైలానకు ఉత్తరమందు ఓరుగంటి చంద్రగిరి అందుల జన్మము ఉదాహరించేము. అక్కడి విషువచ్ఛాయాంగుళాలు ౪౧౦.

* * * *

End :

ఇష్టకష్టాధ్యాయమందు తెల్పిన గ్రహాలయొక్క స్ఫుటకష్టంకంటె స్ఫుటయిష్టం అధికమాయెనా ఆ గ్రహంయొక్క దశయందు శుభమధికమని చెప్పేది. ఏ గ్రహాన కైనా నేమీ ఇష్టకష్టాలలోపలను ఇష్టషష్ట్యంశలరాశికంటేను కష్టషష్ట్యంశలరాశి అధిక మాయనా ఆ గ్రహాలయొక్క దశయందు కష్టమైయుండును. ఏ గ్రహదశయందైనా నేమి ఇష్టకష్టరాసులు సమానాలైయుండెనా ఆ గ్రహంయొక్క దశయందు శుభా శుభాలుకూడా వచ్చును. సప్తవర్గజ ఫలస్యసూరిభిః.

(ఏ-ఏ.)—

అసమగ్రము. వ్రాంత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

శ్రీపతి రచించిన సంస్కృత జాతకకర్మపద్ధతిలోని ప్రథమాధ్యాయమునుండి చతుర్థాధ్యాయమువఱకుఁగల భాగమున కిందుఁ దెనుఁగు తాత్పర్యముగలదు. అది నుండి అష్టమాధ్యాయమువఱకుఁగల సంస్కృత మూలగ్రంథభాగమును గలదు. కర్త పేరెఱుఁగరాదు.

No. 2331. జాతకకర్మపద్ధతి.

JĀTAKAKARMAPADDHATI.

Substance, palm-leaf. Size, 15¾ × 1¼ inches. Pages, 32. Lines, 6 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old.

Incomplete.

This is only a portion of the work written by Śrīpati.

End :

.... గాన ౧౨లో బచ్చిన ౬ పాలుగొన్న లబ్ధం రూపాది ౦-౧౪-౪౩ యిది ఆ భావములోగూడిన ధనభావాన్ని శుద్ధ బలం ౬-౩-౬ యీ క్రమానే తరువాత భావాలకున్ను చెప్పేది. ఇతి బలాధ్యాయః. జలజాదుల బలం జెప్పేటందుకు గ్రంథాంతరం భావానిచాంతరేకృత్వా లవైఖద్భతిభిర్భజేత్, లబ్ధం రూపా

ధికం జ్ఞేయం భావాధిపబలైర్యుతః ....

* * * *

(వి-వి.)—

ఆసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు మెండుగా గలవు.

ఇది శ్రీపతి రచించిన జాతకకర్మపద్ధతిలోని భాగము. ఆకులు తునియలైయుండు టచే నింతకన్న నధికముగా వివరించ వీలుగాకున్నది.

No. 2332. జాతకచంద్రిక టీక.

JĀTAKACANDRIKATĪKA.

Substance, palm-leaf. Size, 15½ × 1¼ inches. Pages, 16. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 27*a* of the ms. D. No. 2341.

Incomplete.

This contains Sanskrit verses from Jātakacandrika together with their Telugu meaning.

Beginning :

సిద్ధాంతమౌపనిషదం శుద్ధాంతం పరమేష్ఠినః
శోణాధరం మహః కించి ద్వీణాధర ముపాస్మహే !
ఫలాని నక్షత్రదశాప్రకారేణ వివృణ్మహే
వయం పారాశరీం హోరామనుసృత్య యథామతి.
బుధైర్భావాదయస్సర్వే జ్ఞేయా స్సామాన్యశాస్త్రతః
ఏతచ్ఛాస్త్రానుసారేణ సంజ్ఞాం బ్రూమో విశేషతః.

కాలసాధన, లగ్నసాధన, భావసాధన, రశ్మిసాధన, షడ్బలసాధనాదులు శ్రీపతి మొదలయిన గ్రంథాలచేత తెలుసుకోవలెను. ఈ శాస్త్రప్రకారానను ఇతర శాస్త్రాల కంటె విశేషాలు చెప్పేను,

End :

సర్వే అన్నియైన సూర్యాది గ్రహములు, సప్తమాః తమతమ సప్తమభావముల నున్న శని జీవకుజాః పునః మందగురుభౌములైతేను, విశేషతః మిక్కిలీన్ని, త్రిదశ త్రికోణచతురష్టగాః, త్రిదశత్రికోణచతురష్ట తృతీయ, దశమ, పంచమ చతుర్థాష్టమ భాగములను, గాంశ్చ పొందినవాళ్లనున్ను పశ్యన్తి చూస్తున్నారు.

(వి-వి.)—

ఆ సమగ్రము. వ్రాఁతే రెండు దెఱఁగులది. మంచిది. శైథిల్యము గలదు. గ్రంథపాతములు గలవు.

జాతకచంద్రిక శ్లోకములు, కొన్ని సారావళీ శ్లోకములు నిందుఁ గలవు. వానికిఁ డీక కలదు. తొలుత వ్రాసిన జాతకచంద్రికా శ్లోకములే మరలఁ దుదిని రెండు పత్రములలో టీకతో వ్రాయఁబడినవి.

No. 2333. జాతకచంద్రిక టీక.

JĀTAKACANDRIKATĪKA.

Substance, palm-leaf. Size, 17¾ × 1½ inches. Pages, 23. Lines, 6 on a page. Character, Telugu, Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 12*a* of the ms. D. No. 2335.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వమునోలె.

ఇందలి యితర గ్రంథములను డి. నెం 2335 దున జూచునది.

No. 2334. జాతకచంద్రిక.

JĀTAKACANDRIKA.

Substance, palm-leaf. Size, 14½ × 1½ inches. Pages, 8. Lines, 6 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Same work as that described under No. 13682 of the Sanskrit Descriptive Catalogue, Volume 24, under the title Jātakacandrika.

Beginning:

సిద్ధాంతమౌపనిషదం శుద్ధాంతం పరమేష్ఠినః
శోణాధరం మహః కించి ద్వీణాధర ముపాస్మహే.

ఫలాని నక్షత్రదశా: ప్రకారేణ పివృణ్మహే
వయం పారాశరీం హోరా మనుసృత్య యథామతి.

* * * *

సింహలగ్నానకు.

రాహిణేయ సితౌ పాపౌ కుజజీవౌ శుభావహౌ
ప్రభవేద్యోగమాత్రేణ నశుభం గురుశుక్రయోః.

* * * *

End :

కర్కటలగ్నానకు.

భార్గవేందు సుతౌ పాపౌ భూసుతాంగీ రసౌశుభౌ
వికవివభవేత్స్వాత్ర........................

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదే. శైథిల్య గ్రంథపాతము లమితములు.

ఇది సంస్కృతమున జాతకచంద్రికయను నామాంతరముతో వర్ణింపబడినదే. సంస్కృతమున డి. నెం 13682 రును జూచునది.

No. 2335. జాతకచంద్రిక.

JĀTAKACANDRIKA.

Substance, palm-leaf. Size, $17\frac{3}{4} \times 1\frac{1}{2}$ inches. Pages, 21. Lines, 7 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other works herein are 12*a* Jātaka candrika with ṭīka 24*a*. Sarvatōbhadracakramu with ṭīka.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్ననిదే. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

ఇందీ యితర గ్రంథములున్నవి :—

12a జాతకచంద్రిక టీక, 24*a* సర్వతోభద్రచక్రము (సటీకము).

No. 2336. జాతకాలంకారము.

JĀTAKĀLAṄKĀRAMU.

Substance, palm-leaf. Size, $14 \times 1\frac{1}{4}$ inches. Pages, 20. Lines, 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 42a of the ms. described under D. No. 2317.

Complete.

On the forecasting of events by the position of planets.

Beginning :

సవ్యాపసవ్యనక్షత్రాలు.

అశ్వి పునర్వసూ హస్తా మూలా ప్రోష్ఠపదాని చ
అంశకాత్రేణయోన్మేషా త్ప్రాదక్షిణ్యం క్రమేణ తు.
రోహిణీ మఖ విశాఖా చ వైష్ణవీ చ క్రమేణ తు
వృశ్చికాదీని శాపాంతం అపసవ్యమితి క్రమాత్.

* * * *

End :

సూర్యునికి తూర్పు, శుక్రునికి ఆగ్నేయం, కుజునకు దక్షిణం, రాహునకు నైరృతి. శనికి పడమర, చంద్రునికి వాయవ్యం, బుధునికి ఉత్తరం, బృహస్పతికి యీశాన్యం ఈ క్రమాన ఫలం చెప్పేది. పాపగ్రహములు శుభగ్రహములు దెలిసి చెప్పేది. ఆదిత్యాది నవగ్రహములున్ను ఉపగ్రహములున్ను ఏకాదశ స్థానఫలములున్ను ఇచ్చి రక్షింతురుగాక ! జాతకాలంకారం అరవములో ....తో వచన పూర్వకముగా వ్రాసినది గనుక అది తెనుగు భాషను వచనపూర్వకముగా వ్రాస్తిని. శుభమస్తు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

సవ్యాపసవ్య నక్షత్రములు, గ్రహావస్థలు మున్నగు ననేక జ్యోతిష విషయములిందు వివరింపఁబడియున్నవి. ఈ వచనరచన మెవరిదో తెలియరాదు.

గ్రంథాంతమున నైదాకులలో నష్టకవర్గు విధాయకమున్నది.

No. 2337. జ్యోతిషరత్నాకరము.

JYŌTIṢARATNĀKARAMU.

Substance, palm-leaf. Size, 16¼ × 1⅜ inches. Pages, 224. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1-a The other work herein is 113a. Kālacakramu.

Complete.

Same work as that described under R. No. 266a. The author's name is Honnayya.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు గలవు. శైథిల్యము చాలఁ గలదు. గ్రంథపాతములు అత్యధికముగాఁ గలవు.

ఇది ఆర్. నెం 266a గున వర్ణితము. కర్త హొన్నయ్య.

ఇందలి గ్రంథాంతరమిది :—

113a కాలచక్రమ్.

No. 2338. జ్యోతిషరత్నాకరము.

JYŌTIṢARATNĀKARAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{8} \times 1\frac{3}{8}$ inches. Pages, 99. Lines, 5 or 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 57*b* of the ms. D. No. 2369.

Incomplete.

This is the same work as that described under R. No. 908. Author's name is Honnayya.

(వి-వి.)—

అసమగ్రము. మూఁడాశ్వాసములే గలవు. వ్రాఁత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్. నెం 908 గున వర్ణితమైనదే. కర్త హొన్నయ్య.

No. 2339. జ్యోతిషరత్నాకరము.

JYŌTIṢARATNĀKARAMU.

Substance, palm-leaf. Size, $14 \times 1\frac{1}{4}$ inches. Pages, 242. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not bad but not free from mistakes.

Complete.

Same work as the above.

Author's name is Honnayya.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు గలవు.

పూర్వమువలె.

No. 2340. జ్యోతిషరత్నాకరము.

JYŌTIṢARATNĀKARAMU.

Substance, palm-leaf. Size, 17¾ × 1½ inches. Pages, 38. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 15*a*. of the ms. D. No. 2386.

Incomplete.

Same work as the above.

(వి-వి.)—

అసమగ్రము. నాల్గవ యాశ్వాసము మాత్రము గలదు. కర్త పొన్నయ్య. వ్రాంత మంచిదే: తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వమువలెనే.

ఇందలి గ్రంథాంతరమును డి నెం 2386 రున జూచునది.

No. 2341. జ్యోతిషవిషయము.

JYŌTIṢAVIṢAYAMU.

Substance, palm-leaf. Size, 15½ × 1¼ inches. Pages, 54. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other work herein is 27*a*. Jātakacandrika-ṭīka.

Complete.

This is on the preparation of horoscopes according to the name of the individual and on fixing suitable time for any function.

Beginning :

చూచేచోలా అశ్విని, లీలూలేలో భరణ్యపి

* * * *

End :

నష్ట ధన ప్రశ్నకు.

రాహుర్వా రవిసూనుర్వా భానుర్వా భూమిజోపివా
లగ్నత్రిపంచసప్తాఖ్యాః కుర్యుర్నష్ట ధనాగమమ్ ॥
తత్ప్రశ్నలగ్నే రవిజీవభౌమా తృతీయసప్తా నవపంచ మేషు
పురుషేషు గర్భం మునయోవదంతి అన్యగ్రహే స్త్రీసుతగర్భజాతమ్.
అజహరిధన్వీ కార్యవిలంబం మకర సువృశ్చిక కర్కటనాశమ్

కన్యామీనే మిథునే శీఘ్రం వృషతులకుంభే సిద్ధిం కుర్యాత్॥ ఇవి ప్రశ్నకు శ్లోకాలు.

చిత్తా స్వాతి విశాఖాయాం శ్రావణ్యాం చ ప్రవర్షతి
సర్వధాన్యం పరిత్యజ్య అవశ్యం రత్నసంగ్రహం.
చిత్తా స్వాతి విశాఖాయాం శ్రావణ్యాం న ప్రవర్షతి
సర్వరత్నం పరిత్యజ్య అవశ్యం ధాన్యసంగ్రహః.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

నామనక్షత్రములుచూచు విధము ఇంక ననేక విధములయిన శుభాశుభసమయముల నిర్ణయములు, నవగ్రహములు ద్వాదశరాసులలో నెక్కడెక్కడున్న నేమేమి ఫలములో అవియును ప్రశ్నఫలములు నిందుఁ గలవు.

ఇందలి గ్రంథాంతరము :—

27*a* జాతకచంద్రిక టీక.

No. 2342. జ్యోతిషవిషయము.

JYŌTIṢAVIṢAYAMU.

Substance, palm-leaf. Size $15\frac{7}{8} \times 1\frac{1}{4}$ inches. Pages, 90. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

This is a compilation from other astrological works. It deals, among other topics of astrology, with auspicious and inauspicious days for any religious function.

Beginning :

అథాతస్సం ప్రవక్ష్యామి చక్రం త్రైలోక్యదీపకమ్
విఖ్యాతం సర్వతోభద్రం సద్యః ప్రత్యయకారకమ్.
ఊర్ధ్వగాదశవిన్యస్య తిర్యగ్రేఖాస్తథైవ చ
ఏకాశీతి పదం చక్రం జ్ఞాయతే నాత్ర సంశయః.
అకారాదిస్వరాన్ కోణె ఈశాన్యాది విధయః క్రమాత్?
సృష్టిమార్గేణ జ్ఞాతవ్యం షోడశం చతురస్రకమ్.

* * * *

నందతిథియందు ఆదిత్యమంగళీవారాలు వ్రానేది. భద్రతిథియందు సోమ బుధ వారాలు వ్రానేది. జయతిథియందు గురువారం వ్రానేది. రిక్తతిథియందు శుక్రవారం వ్రానేది.

* * *

End :

ధనిష్ఠార్థం శతభిష పూర్వాభాద్రాత్రయః కుంభం
పూర్వాభాద్రాపాదం ఉత్తరాభాద్రా రేవత్యాంతం మీనం.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ప్రశ్నముచూచు విధానము ప్రయాణాదుల శుభాశుభ తిథివారాదుల పరిజ్ఞానము మొదలగు జ్యోతిషోపయుక్తాంశములు గొన్ని యిందు గలవు. తెలుఁగు టీకయు గలదు.

No. 2343. జ్యోతిష విషయము.

JYŌTIṢAVIṢAYAMU.

Substance, palm-leaf. Size, 13½ × 1½ inches. Pages, 22. Lines, 6 or 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

This explains the effects of the position of planets in a horoscope.

Beginning :

తారాబలానకు.

జన్మనక్షత్రమారభ్య నిత్యనక్షత్రగణ్యతే
నవసంఖ్యాహరేద్భాగం తారాబలమిదం శ్రుతమ్.

టీక. జన్మనక్షత్రం మొదలుకొని నిత్యనక్షత్రందాకా లెఖచేసి తొమ్మిదింట భాగించి మిగిలినవి తారాబలం తెలియవలయును.

End :

అనేకరోగసంయుక్తో మలినో మానవిగ్రహః
నిర్ధనశ్చపలో ధీర్ఘో యో జాతో మందవాసరే.

టీక. శనివారంనాడు పుట్టిన పురుషుఁడు అనేక రోగములు గలవాఁడును, మాసిన వస్త్రాలు కట్టుకునేవాఁడున్ను, అభిమానం గలవాఁడున్ను, చపలుఁడున్ను, దరిద్రుఁడు నవును.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

తారాబలము, తారాధిపతులవలని ఫలము, నిత్యగ్రహఫలము, రజస్వలా విషయము మున్నగు జ్యోతిష విషయములను దెల్పు శ్లోకములును వానికిఁ దెనుఁగు టీకయు నిందు గలవు. కర్తపేరెఱుఁగరాదు.

No. 2344. జ్యోతిష విషయము.

JYŌTIṢAVIṢAYAMU.

Substance, palm-leaf. Size, 13 × 1⅛ inches. Pages, 17. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, very old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Similar to the above.

Beginning :

మీనమేష చతుష్పాదా వృషకుంభచతుస్త్రిభా
కన్యాపంచ తులాపంచ పంచార్ధే ధనుకర్కటే.
వృశ్చికే మకరేసింహే మిథునే పంచపాదయోః

మీనమేషాలు ౪౹, వృషభకుంభ రాసులు ౪౺, కన్యాతులలు ౫, ధనుస్సు కర్కటం ౫౺, వృశ్చిక మకరసింహ మిథునములు ౫౹.

* * * *

End :

జన్మరాశియందు చంద్రుడుండినా అన్నవృద్ధి ... ...ద్రవ్య లాభము ౪.

* * * *

దేవోధవోధిగోభీమో తతో రామాభిధక్రమాత్.

అంతు బిందువులు ౩౩౭.

(వి. వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతము లున్నవి.

రాశ్యధిపతులు, ఉచ్ఛనీచగ్రహములు, గ్రహదృష్టిమైత్రులు, తారాబలచంద్రబల లక్షణములు మున్నగు జ్యోతిష విషయములిందుఁ గలవు. కర్తపేరెఱుఁగరాదు.

No. 2345. జ్యోతిష విషయము

JYŌTIṢAVIṢAYAMU.

Substance, palm-leaf. Size, 16 × 1¼ inches. Pages, 9. Lines, 6 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 28*b* of the ms. described under D. No. 2296.

Incomplete.

Describes the relation of the planets to each other, their influence, etc. The author is not known.

Beginning :

ఇన్ని ఘడియల పొద్దు అయినదని చెప్పేటందుకు.

గీ. తననీడయడుగులు తప్పక రెట్టించి
రుద్రసంఖ్యబెట్టి రూఢి గల్పి
యున్నాటపది ....
.... రెన్నవచ్చు

* * * *

తుమ్ములకు, బల్లిపల్కులకు అష్టదిక్కులకు చూచుకునేటందుకు.

* * * *

End :

ఆగ్నేయమూల నెప్పుడున్న యే గ్రహం ఉండేదిలేదు. గనుక ఆగ్నేయమూలా తుమ్మినా బల్లి పల్కినా మంచి పల్కు అని చెప్పేది. దీనికి ఫలం. పద్యం—అది పాడుమూల గనుక.

గీ. పాడుమూల బల్క భయమింతయును లేదు
పానశయనగమన వర్జితంబు
వత్తురన్నవారు వత్తురు వేగమే
....

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

రాహుకాల తారాబల చంద్రబల లక్షణములు బల్లిపలుకులకు తుమ్ములకు ఫలములు మున్నగు విషయములిందు గలవు. కర్త పేరెఱుఁగరాదు.

No. 2346. జ్యోతిష విషయము.

JYŌTIṢAVIṢAYAMU.

Substance, paper. Size, 8 × 4¾ inches. Pages, 39. Lines, 25 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 1*a*. The other work herein is :—A portion of Daivajñavilāsa and Bhāṣyakārajātaka.

Incomplete.

A few topics on astrology are dealt with in this Ms.

Beginning :

వర్షాది మేషసంక్రాంతికి కలిదినం పెట్టి అందులో కుజాదిగ్రహములకు ఘటికాదిగా చెప్పియుండే ఖండములు లిసివేసి అందుకు ధ్రువాలు హ్రస్వాంతం యిచ్చియున్న,

దీర్ఘాంతం ధనకున్న అని గుఱుతు వుంచుకుని ఖండశేషం క్రిందనుండే హారకములతో హరిస్తూ వచ్చి దానికిన్ని ధ్రువాలు ధనర్ణం యేర్పరుచుకొని కడావట పరివృత్తి వాక్యాలచేత హరించి శేషదినాదులను వుంచుకోనేది.

* * * *

End :

శుక్లనామ సంవత్సర చైత్ర శుద్ధ ౧ లు, కలిగతం ౪౯౨౦ కి ౧౮౧౫౩౩౪ ౧౬౮ ౭ ౧౧, ౫౭ ౯ ౧౨.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాత మంచిదిగాదు. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథ పాతములు లేవు.

పాదచారగుణితసూత్రమనీ, కలిదినానయనసూత్రమనీ, జ్యోతిష సిద్ధాంత విషయములు ఇందు వ్రాయఁబడినవి. అంకెల పఠకములును గలవు.

గ్రంథాంతమున తలక్రిందుగా దైవజ్ఞవిలాసమను సంస్కృతగ్రంథములోని విషయముల సూచికయు, శ్రీ భాష్యకారుల జాతకమును గలవు.

No. 2347 తారణ సంవత్సర పంచాంగము.

TĀRAṆA SAMVATSARA PAÑCĀṄGAMU.

Substance, palm-leaf. Size, 19 × 1¼ inches. Pages, 64. Lines, 5 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

A Calendar for the year Tāraṇa corresponding to Śaka 1746 (1824 A.D.).

Beginning :

శ్రీమద్గౌరీసుతం సర్వకార్యేష్వబ్జభవాదయః
యం ప్రణమ్య కృతార్థాస్స్యుస్తంవందే ద్విరదాననం.

* * * *

శ్రీపీఠాఖ్యపురేశానం గౌరీదేవ్యా సమన్వితం
కుక్కుటేశమహం వందే భక్తాభీష్టప్రదాయకం.
ఆంధ్రాఖ్యే సముఖాత్సమృద్ధవిభవే దేశే శుభే పావనే
దుర్గం రాజమహేంద్రనామపరమం కైలాసశృంగోపమం
తత్రాసీత్కవికోటిభిః కృతపదః పోల్నాడు సీమావర
స్తస్మిం తలకాదిరాజతిపురీ శ్రీ పీఠికాఖ్యాశుభా.
స్థిత్వా తత్ర పురే విచిత్రవిభవే విద్వత్సమూహాశ్రితే
జ్యోతిశ్శాస్త్రవిశారదైః కవివరైః స్సంసేవ్యమానే శుభే

నీతిజ్ఞో బలసంయుతో గుణనిధి శ్రీరామవంశోద్భవః
శ్రీమాఞ్ఛ్రీ సతి గాం స్వధర్మనిరతో నీలాద్రిరాయప్రభుః॥
శ్రీపీఠాఖ్య పురస్య దక్షిణదిశి శ్రీభీమనాథస్య చ
ప్రాచ్యాముజ్జ్వల పాలనాడువిషయే ప్రారాజదుర్వీబుధైః
శ్రౌతస్మార్త విచారచారుధిషణై శ్రీభావనారాయణ
క్షేత్రం సర్వపురం పునర్విజయతే శ్రేయోభిరుచ్చైస్తరాం॥
శ్రీమచ్ఛ్రీకులవంశజో రఘుపతే ర్భక్తాగ్రగణ్యోద్భవః
భారద్వాజకులాంబుధౌ విధునిభ శ్రీకృష్ణసోమా బుధః
పుత్త్రస్తస్య దయానిధి శ్శ్రుతియుత శ్శాస్త్రేషు పారం గతః
సీతారామ ఇతి ప్రసిద్ధవిభవ శ్రీభానుతంత్రేఽభవత్ ॥
తస్యానుజో జ్యోతిషశాస్త్రవేత్తా
వాగీశ్వరో వందిత సత్కవీంద్రః
శ్రీభానుతంత్రం పరిచింత్య సమ్యక్
పంచాంగమేవం ప్రకటీకరోతి ॥
తస్య పుత్రో గుణో ధీమాన్ కృష్ణశాస్త్రీతి విశ్రుతః
సౌరసిద్ధాంతమాలోడ్య పంచాంగం కురుతే సదా ॥
తత్పుత్రః ప్రథితః ప్రశస్తగుణవాన్ ప్రాచుర్యపాండిత్యవాన్
శ్రీకృష్ణాఖ్య బుధస్సదా చ కథిత స్సర్వైర్జ్ఞైస్సూరిభిః
సిద్ధాంతం సవితుర్విమృశ్యకురుతే పంచాంగమత్యద్భుతం
వర్షంవర్షమతీవబుద్ధికుశల శ్రీరామభక్తస్సుధీః ॥

* * * *

End :

(ఫాల్గుణ బహుళము.)

౩౦ శ ౩౬-౫౩ పూ ౧౪-౫౮ ఉ ౫౧-౫౧ చ ౪-౧౧ రా ౧౧-౪౨ త్యా ౪-౨౬ దిన ౨౮-౫ శుక్ర ౧౫ మీ. తిలలవణకార్పాసాదీనాం పూన్యార్ఘః శక్తి మహోత్సవపుణ్య కాలము.

౧ అ ౪౧-౫౭ ....

* * * *

అనూరాధాయాః —— జామిత్రదోషః తతోబ్దసంధిః.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇది శాలివాహనశకాబ్దము ౧౭౪౬ లకు సరియగు తారణ సంవత్సర పంచాంగము. దీనిని కృష్ణసిద్ధాంతి పీఠికాపురాధీశ్వరుఁడైన రావు నీలాద్రిరాయల యాజ్ఞచే రచించెను. గ్రంథాంతమున రెండాకులమీఁద రామస్తుత్యాత్మకమయిన గేయము లున్నవి.

No. 2348. దుందుభి సంవత్సర పంచాంగము.

DUNDUBHI SAMVATSARA PAÑCĀṄGAMU.

Substance, palm-leaf. Size, 13½ × 1⅛ inches. Pages, 91. Lines, 5 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

A Calendar for the year Dundubhi.

Beginning :

వాగీశాద్యాస్సుమనస స్సర్వార్థానా ముపక్రమే
యం నత్వా కృతకృత్యాస్యు స్తం నమామి గజాననం.

End :

౧ ౫ ౮ ౫౮ ౯ ౩౫ ౭ ౫౬.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్నని దికాదు. శైథిల్య గ్రంథపాతములు గలవు.

దుందుభి సంవత్సరమున బేర్కొన్నాడుగాని దీనికి సరియగు శాలివాహన శకాబ్దము నిందు వ్రాయలేదు. కర్త పేరిందు గానరాదు.

No. 2349. నవగ్రహచింతామణి.

NAVAGRAHACINTĀMAṆI.

Substance, palm-leaf. Size, 6¾ × 1½ inches. Pages, 218. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

A work on fortune-telling.

Beginning :

శుభమస్తు. అవిఘ్నమస్తు. నవగ్రహచింతామణి. ఈ పుస్తకమ్ము శుచిగానుండి అర్చించి తొమ్మిది గవ్వల తొమ్మిది మాట్లువేసి చూడగా నెంత లేసి అవునో ఆ లెఖ తొమ్మిదింట భాగించి యెన్ని మిగులుచున్న ఉన్నవో అన్నో యాకు అన్నో బంతి చూచేది.

End :

ఈ వస్తువు అమ్మదు నష్టి అవును. ఈతనికి బలం చాలదు. గ్రహపూజ చేసేది. ఈ కోటపెట్టితే లెస్స అగును. ఈ చెర్వుకట్టితే లెస్స అవును.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

ఇది యొక ప్రశ్నశాస్త్రగ్రంథము. గవ్వలతోఁ బందెము వేసి తద్దిష్టప్రకారము ప్రశ్న చూచిన నాయా ప్రశ్నలకు సమాధానము వచ్చును.

No. 2350. నవగ్రహచింతామణి.

NAVAGRAHACINTĀMAṆI.

Substance, palm-leaf. Size, $6\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 172. Lines, 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Complete.

Similar to the work described under No. 2349 ante.

Beginning :

ఈ చింతించిన కార్యం లెస్సవునో కాదో—

౧ ఈ చింతిరిచిన ప్రయోజనం ఒక బంధువువల్ల మహాజయమౌను.

౨ సర్వథాను .... కూర్చుక మెల్లగా వత్తురు.

౩ ఈసారి .... నిజము.

౪ ఈ స్త్రీ ....

౫ ఈతనికి కన్యకనిస్తేను చాలా ....

౬ ఈ గర్భం నిజము. నల్లని మగవాని గని .... వర్ధిల్లు.

౭ ఈ దేవరను కొలిస్తేను చాలా దారిద్ర్యంగాని మేలులేదు.

౮ ఈడనుండి పోయిన .... సుఖాన ఉన్నా ....

౯ ఈ వస్తువ అమ్మక .... నష్టపడి దుఃఖం మేలులేదు.

End :

ఈ కన్యక వీరికి యిస్తే లెస్సవునో కాదో—

౧ ఈ కన్యను వీరికి యిస్తేను కాపురం వేళ సుఖం, విరోధంచాత ......

* * * *

౯ ఈ రాజు యీతనిమీద కృపజాల......... కాని మేలులేదు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిదికాదు. శైథిల్య గ్రంథపాతములు చాల గలవు తప్పులున్నవి.

ఇది డి. నె 2349 రున వర్ణితమయిన గ్రంథమును బోలినదె.

No. 2351. నవరత్నచింతామణి.

NAVARATNACINTĀMAṆI.

Substance, palm-leaf. Size, $8\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 2. Lines, 7 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 46*a*. The other works herein are :—1*a*. Kālanirṇayamu, 25*a*. Gaurīpañcāṅgamu, 33*a*. Grahabhāṣyamu, 43. Akṣara Śakunamu.

Complete.

On predicting future events.

Beginning :

ఇది నవరత్న చింతామణి. ఇది శకునంచూచే మార్గం తొమ్మిది గవ్వలుతెచ్చి నాలుగుమార్లు పంచెం వేసేది.

End :

రాజవ ఆదా.	o	సపుత్ర ఫలాలు.	
	o	=	
	o	o	
	o	—	

ఈ నవరత్న ఫలాలు చూచేది.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత బాగున్నది. శైథిల్యము లేదు. గ్రంథపాతము లేదు.

ఇది యొక ప్రశ్నచూచు పాఠి. ఇందు 9 గవ్వలతో పంచెమువేసి ప్రశ్న చూడఁబడును.

No. 2352. నిమిత్తచూడామణి.

NIMITTACŪḌĀMAṆI.

Substance, palm-leaf. Size, 5¼ × 1¼ inches. Pages, 50. Lines, 3 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Complete.

A work on fortune-telling.

Beginning :

నిమిత్తచూడామణి ధర్మరాజు జూచిన ప్రశ్న ....తునకును పాచికచేసి వకవైపున వకటిన్నీ రెండోవైపున రెంతు మూడో దిక్కున పది, నాలోగ్గ దిక్కున సూటున్న ఈ చొప్పున లెక్కవ్రాసి ఈ పుస్తకం అర్చించి పార్వతీపరమేశ్వరులున్ను గణాధిపతిని ధర్మదేవతను ప్రార్థనచేసి మంచిదినం విచారించి శనివారంనాడు అర్చించిన తర్వాత పాచిక పుచ్చుకొని ముమ్మాటువేసి ఆ లెక్క గుఱుతువుంచి పుస్తకములోను ఆ లెక్కలు వ్రాసిన పట్టి చూచితేను శుభాశుభములు తెలియవచ్చును.

* * * *

1 }
1 } ఈ శకునం మేలు. పరమేశ్వరుని కృపవల్లను రోగము మానును కొత్తగా వచ్చిన వారికి అన్నవస్త్రంగల్గి సుఖాన వుండుదురు.
1 }

End :

100 }
100 } ఈ శకునం మేలు. కృష్ణునివల్లను వెరవులేదు. తలచిన తన కార్య
100 } సిద్ధియగును.

100 }
2 } ఈ శకునం మేలు. పరమేశ్వరుని కృపవల్లను దీర్ఘాయువు చక్కనగును.
1 }

(వి-వి.)—.

సమగ్రము. వ్రాంత మంచిదిగాదు. తప్పు లున్నవి. శైథిల్యము గలదు. గ్రంథ పాతము లేదు.

ఇది యొక తెరు ప్రశ్న చూచు విధానము.

No. 2353. నిమిత్తచూడామణి.

NIMITTACŪḌĀMAṆI.

Substance, palm-leaf. Size, $8\frac{3}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 66. Lines, 3 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

A work on fortune-telling. The author is not known.

Beginning :

౧ } ఈ శకునము మేలు. నీవు మమ్ము అడిగిన పని శ్రీ పార్వతీదేవి కృపను
౨ } ఆ పని ఫలించును. ఒకరితో చుట్టరికం చేసినా మేలు. ఆ చుట్టరికము
౨ } కీడు సేయవద్దు.

End :

౧౦ } ఈ శకునము మేలు. నీవు అడిగిన పని అల్లాదినాథుని కృపను దోష
౧౦౦ } ములు తొలంగిపోవును. నీవు తలంచిన పని సిద్ధించును. మేలు
౧౦౦ } గలుగును. తప్పదు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్యము గలదు. గ్రంథ పాతములంతగా లేవు.

ప్రశ్న చెప్పు విషయమిందు గలదు. ఈ వచన గ్రంథమును రచించినవారెవరో తెలియదు.

గ్రంథాది యిట్లు గలదు :—

" శ్రీగంధపుచెక్క నాల్గు పల్కలుగా పాశిక చేసి వొక పల్కమీద నూరు, రెండో పల్కను పది, మూడో పల్కను రెండు, నాలుగో పలకను వొకటి యీ చొప్పున వ్రాసిన పల్కపాశిక తన కరతలంబునం బట్టికొని హరిహర హిరణ్యగర్భులను లక్ష్మీదేవి, యుమాదేవి, సరస్వతీదేవిని వినాయకదేవునిం దలంచి ముమ్మారు వేసిచూడగా నందు శుభాశుభములు కానంబడును. దీని పేరు నిమిత్యచూడామణి. ఈ నిమిత్యచూడామణి

ఘునుపు శ్రీ కృష్ణదేవ ధర్మజ భీమార్జున నకుల సహదేవులు చూచుకొన్నందు చేత మహైశ్వర్య పదవులు గలిగి వెలసినారు. అది గన్క దీని శకునము వలసినప్పుడు చూచుకొనేది. ఇది మహాభారతశుద్ధి. దీని శకునము దృష్టాంతమౌను. శ్రీ పరాభవ నామ సంవత్సర భాద్రపద బ ౬ బుధవారము రోజునను ముగుల్ల నారాయణుని ప్రతి క్రమానను గోపరాజు రామజోగ్గి బండా... కామయ్యగారి నిమిత్తము శ్రీరామార్పితంగాను వ్రాసితిని.”

No. 2354. నిమిత్తచూడామణి.

NIMITTACŪḌĀMAṆI.

Substance, palm-leaf. Size, 5⅞ × 1 inch. Pages, 56. Lines, 4 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

On the forecasting of the results of undertaking journey at a particular time, in a particular direction.

Beginning :

ఆదివారము—తూర్పున.

౧ జామున ... విఫలం.
౨ జామున ... శుభం.
౩ జామున ... లాభం.
౪ జామున ... అర్థము గల్గును.

End :

శనివారము—ఈశాన్యానను.

౧ జామున ... మరణము.
౨ జామున ... మేలువార్త.
౩ జామున ... కలహము.
౪ జామున ... మేలువార్త.

(వి-వి.)—
సమగ్రము. వ్రాంత మంచిదే. శైథిల్యము గలదు. గ్రంథపాతము లేదు.

ప్రతి దినమందలి ప్రతి యామమునకు దిక్ఫలితములిందు వ్రాయఁబడియున్నవి. కర్త పేరిందు గానరాదు. కడపటి యాకుమీఁద నాల్గు యన్త్రములున్నవి.

No. 2355. పంచపక్షీ శాస్త్రము.

PAÑCAPAKṢI ŚĀSTRAMU.

Substance, paper. Size, 8½ × 5¾ inches. Pages, 8. Lines, 33 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

This is a Telugu rendering of the Sanskrit work on the science of divination or horary astrology. The author is Taḍakamaḷḷa Krṣna Rao who wrote it for Munisvāmi Śrēṣṭhi.

Beginning :

శ్రీ వేంకటార్యసద్గురుబ్రహ్మణే నమః.

శ్రీ సంస్కృత పంచపక్ష్యధ్యాయాంధ్ర వివరణము.

సీ. శ్రీశైలవాసియౌ శివుని సర్వజ్ఞుని-మునిసంఘములు చేరి ముకుళితకరు
లగుచు భావ్యర్థంబు లరసెడు వేడుకఁ-బ్రశ్న ఫలంబులు పలుకుమనుచు
వేఁడిన శాస్త్రార్థవేదియౌ శంకరుఁ-డాగామివర్తమానాదికములఁ
బంచపక్ష్యమనంగఁ బరగు శాస్త్రము చేతఁ-దక్క నొంట నెఱుంగఁ దగదటంచు

గీ. దలఁచి వారికనియె దయతోడ దైవజ్ఞు-కడకు వచ్చి యడుగఁ గడఁగు నరుని
యక్షరంబు స్వరము లంగచేష్టితములు-దెలిసి దాని నరయవలయు ననుచు.

క. చెప్పంగఁ దొడఁగె మునులకు, నప్పరమేశుండు పక్షి నరసెడు విధముల్
చెప్పినను బ్రశ్న నెఱిఁగెడు, జొప్పును సిద్ధిక్రమంబు సులభముగాఁగన్.

గీ. మంత్రసిద్ధిలేక మహినెట్టి విద్యయు-సిద్ధిదంబు గామి బుద్ధి నెఱిఁగి
దానిఁ దెలుపఁ దొడఁగె ధరణీసురాళికి-జపవిధానమాది సర్వమపుడు.

End :

గీ. ఇట్లు పక్షిశకునమెల్ల సంగ్రహముగఁ-బల్కె నయ్యె శుభము బహుళలాభ
ములును శివునిచేత మునులకుఁ గాలత్ర-యములు దెలియునట్టి గమకముగను.

క. పలువిధముల శకునంబులఁ, గలుఁగదు ప్రశ్నములసిద్ధి కడ భ్రమముతె యౌఁ
బులుఁగుల శకునములందును, గలయట్టుల నెందు విధులఁ గలుగునె సిద్ధుల్.

క. మునిసామి శ్రేష్ఠి కొఱకయి, తెనుఁగున రచియించె దీనిఁ గృష్ణకవీశుం
డనఘులు దీని క్రమంబునఁ, గనుఁగొని పొరఁబాటుగలుగఁ గరుణనణఁచుఁడీ !

క. వృషవత్సర వైశాఖపు, వృషమాసపుఁ బూర్ణిమమున వేంకటకృష్ణుం
డిషితాగ్రమతులకొఱకయి, వృషవాహను కరుణ దీని వివరించెఁ జూఁడీ !

(ఇటుతర్వాత, పయి శాస్త్రవిషయము చక్రరూపముగాఁ బ్రదర్శింపఁబడినది.)

తుమ్ము శకునముల దిఙ్నిర్ణయము తర్వాతఁ గలదు.

సీ. దిగ్విభాగములచేఁ దెలియుచోఁ దుమ్ముల-ఫలములు పూర్వాది వెలయు దిక్కు
లందు మేషాదిగా నందంద రెండేసి-మూలల నొండొండ క్రాలఁ జేసి
యా రాశిచోటుల నలవడు తుమ్ముల-ఫలములు వరుసగాఁ దెలియఁ డిట్లు
పెద్దయార్భాటముల్ పెనుగలహంబులు-నొప్పులు కటకంబు నొందమేలు
గలుగు దధిక్షీరములు సింహరాశిని-గన్యనిందయుఁ జాల గలుగుచుండు

సంధిగల్గఁ జూడ స్వర్ణలాభంబగు-విందుభోజనములు వెలయ ద్రవ్య
లాభమగును సౌఖ్యలాభ మోదంబులు-నధిక సంతసంబు నరులకగును.

ఈ పద్యార్థము క్రింద వచనరూపముగాఁ జూపఁబడినది.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. గొలుసుగొట్టు వ్రాఁత. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

ఇది పద్యరూపమగు ప్రశ్నశాస్త్రగ్రంథము. సంస్కృతగ్రంథమున కిదిఁ తెలిఁగింపు. గ్రంథకర్త తడకమళ్ల కృష్ణరావు. మునిస్వామి శ్రేష్ఠిగారి అక్కై యాతఁడు దీని రచించెను. గ్రంథము తుద తుమ్ముఫలముచెప్పు పద్యము పై కృష్ణరావుగారు రచించినది కలదు.

No. 2356. పంచపక్షి శాస్త్ర టీక

PAÑCAPAKṢI ŚĀSTRA ṬĪKA.

Substance, palm-leaf. Size, 17⅛ × 1⅝ inches. Pages, 22. Lines, 7 on a page. Character, Telugu. Condition, slightly injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Begins on fol. 1*a*. The other works herein are :—13*a*. Ṣadvargadīpika, 26*a*. Rājayōgādiviṣayamu, 29*a*. Aṣṭakavargacakra, 37*a*. Gaṇḍadōṣādulu.

Complete.

A work on horary astrology, containing Sanskrit verses with their Telugu meaning.

Beginning :

నమస్తుభ్యం మహాదేవ గురుశాస్త్రవిదాం వరైః
భవిష్యద్వర్తమానాయా వక్ష్యేహం పంచపక్షిణమ్.
శ్రియఃపతే నమస్తుభ్యం వక్ష్యే జ్యోతిషలక్షణమ్

* * * *

పంచపక్షిశాస్త్రించూచే క్రమం యెట్లున్నను, ప్రశ్న ఆరూఢంనుంచిన్ని తత్కాలిక సూర్యోదయం గతులనెరింగి ప్రశ్న చేసిన ప్రథమాక్షరంనుంచిన్ని ఆదూతచేష్టనుంచిన్ని శ్యేన, పింగళ, వాయస, కుక్కుట మయూరప్రియాగతుల నెఱింగి ప్రశ్నలు తెలియవలెను.

End :

ప్రథమం రవిభౌమం చ ద్వితీయం చంద్రచంద్రజౌ
తృతీయం గురువారే చ చతుర్థం భృగువాసరే
పంచమం మందవారే చ శుక్లపక్షే యథాక్రమమ్

మందచంద్రమయూరే చ భానుభౌమే చ కుక్కుటౌ
వాయసే బుధవారే చ వాగీశో పింగళి స్తథా
భేరుండ భార్గవారే చ కృష్ణపక్షే యథాక్రమమ్.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పంచపక్షిశాస్త్రమని సంస్కృతమునఁ గల ప్రశ్నశాస్త్రగ్రంథము తెలుఁగు టీకతో నున్నది.

No. 2357. పంచపక్షి శాస్త్ర టీక.

PAÑCAPAKṢI ŚĀSTRA ṬĪKA.

Substance, paper. Size, $12\frac{1}{4} \times 7\frac{3}{4}$ inches. Pages, 20. Lines, 24 on a page. Character, Telugu. Condition, good. Appearance, old. Mode of writing, very good but not free from mistakes.

Begins on fol. 54*b* of the Ms. described under D. No. 1462.

Complete.

Same work as the above.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

పూర్వమువలె.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1462 లున జూచునది.

No. 2358. పమ్మివారింటి శుభప్రయోజన కాలములు.

PAMMIVĀRINṬI ŚUBHAPRAYŌJANA KĀLAMULU.

Substance, palm-leaf. Size, $11 \times 1\frac{1}{2}$ inches. Pages, 6. Lines, 5 on a page. Character, Telugu. Condition, much injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Contains the horoscopes of the sons of Pammi Kumāraswāmi.

Beginning :

పమ్మి కొమారస్వామి కొమాళ్లు.

విశ్వావసునామ సంవత్సరం ఆశ్వీజ నెల ౨౦ తేది కొమారస్వామి శెట్టికి మొదటి కొమారుడు చిత్తయ జననం బుధవారం.

*   *   *   *

End :

ప్రమోదూతనామ సంవత్సర... ఆని నెల ౨౬ తేది ముసలయ... కొమారుడు చింతాయ పెండ్లి స్వభాను సంవత్సరం చిత్రి నెల ౧౯ తేది వెంకటస్వామికి శ్రీమత్కుమార జననం ......

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత తిన్నది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు కలవు.

పమ్మి కుమారస్వామి కొడుకులు పుట్టిన రోజులు, వారింటి శుభప్రయోజనములు మున్నగు విషయములిందు వ్రాయఁబడియున్నవి. కర్త పేరిందు గానరాదు.

No. 2359. పరాభవ సంవత్సర పంచాంగము.

PARĀBHAVA SAMVATSARA PAÑCĀṄGAMU.

Substance, palm-leaf. Size, 8 × 1½ inches. Pages, 62. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Complete.

A calendar for the year Parābhava corresponding to Śaka 1648 (1726 A.D.).

Beginning :

వాగీశాద్యాస్సుమనసస్సర్వార్థానా ముపక్రమే
యం నత్వా కృతకృత్యాస్స్యు స్తం నమామి గజాననమ్.

* * * *

శ్రీమత్తంజాపురస్థశ్శివచరణరతో రావివంశప్రసూతిః
త్రిస్కంధపారవేత్తా మహితహరితసద్గోత్రజస్తైత్తిరీయః.
శ్రీలక్ష్మీపద్మనాభప్రథితతనుభవ స్సూర్యసిద్ధాంతరీత్యా
శ్రీవేంకట్రామ విద్వాన్ కలయతి సుకృతాధాయి పంచాంగమేతత్.

* * * *

అస్య సంవత్సరస్య శాలివాహనశకాబ్దాః ౧౬౪౮ కల్యబ్దాః ౪౮౨౭ శ్రీమద్వ్యవహారిక చాంద్రసౌరమానాభ్యాం పరాభవ సంవత్సరస్య రాజా బుధః.

End :

30 శు ౪౫-౯ పూ ౨౮ శు ౨౫-౯ చ ౧౩.

(వి-వి.)—

సమగ్రము. వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములున్నవి.

ఇది శాలివాహనశకాబ్దము ౧౬౪౮ అగు సరియగు పరాభవ సంవత్సర పంచాంగము. తంజాపుర వాస్తవ్యుఁడైన రావి వెంకటరామసిద్ధాంతి దీనిని రచించెను.

No. 2360. బల్లిపలుకు ఫలము.

BALLIPALUKU PHALAMU.

Substance, palm-leaf. Size, 14¼ × 1½ inches. Pages, 8. Lines, 6 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Begins on fol. 176*a*. of the Ms. described under D. No. 1491.

Complete.

This describes good and bad omens as indicated by the noise made by a lizard. The name of the author is not known.

Beginning :

శ్రీకరమొప్ప రాజీవమిత్రునిమీద-పలికిన గౌళికి ఫలము వినుము
వసుధ బైరుబు జెడ వానలు గురియును-దినముల వెంబడి దీరు దెవులు
చావులేదరిదండు సాగివచ్చుటలేదు-వచ్చిన నృపుఁడిల్లు వలదు విందు
ధరణిజు పొడగన్న తప్పదు సంకెల-నిలిచియున్న భయంబు నివ్వటిల్లు
నరయ బేరము నష్టమౌ నప్పురాదు-శుభము దలచిన నశుభంబు జూపు
కీడు దలచెనేని మేలగు తరుణుఁడసిత-వసనుఁ డరుదెంచు నల్లనివాఁడు కృష్ణా.

End :

శనిరాత్రి ముప్పది చండాంశుదివమున-దక్షిణంబున నుండు తథ్యముగను
ఇనురాత్రితోఁగూడి యిందువారంబెల్ల-నైరృత్యమున నుండు నయముగాను
పదియు తక్కువగాను భౌమవారంబెల్ల-పశ్చిమంబున నుండు పంథమరయ
భూపుత్రశేషంబు బుధవారదివమును-వరుసతో గ్రహముండు వాయుదెసను
సోమసుతుని రాత్రి సురగురుయేబది-యుత్తరంబున నుండు నున్నతముగ
సురగురుదశకంబు శుక్రవారంబెల్ల-శంకరు దెసనుండు జక్కతోడ (?)
శనియు వారంబు దివమందు చెలగియుండు-రానుకును గౌళికీరీతి జెలగియుండు.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిదికాదు. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు.

బల్లిపలుకు ఫలమిందు వర్ణితము. కర్త పేరెఱుఁగరాదు.

ఇందలి గ్రంథాంతరములను డి. నెం 1491 రున జూచునది.

No. 2361. బల్లిపలుకు, తుమ్ము ఫలములు.

BALLIPALUKU, TUMMU PHALAMULU.

Substance, palm-leaf. Size, 6½ × 1 inch. Pages, 54. Lines, 4 on a page. Character, Telugu. Condition, fair. Appearance, old. Mode of writing, fair but not free from mistakes.

Incomplete.

Explains good or bad omens as indicated by the touch of and the noise made by a lizard and the sneezing of people.

Beginning :

బల్లిపల్కు॥ తూర్పున పల్కిన పల్కు త్వరత్వరగా ఫలమిచ్చును.

* * * *

తుమ్మున ముష్టి॥ ఆదివారం, తూర్పున—

౧ జామున	...	బలం.
౨ జామున	...	శుభం.
౩ జామున	...	లాభం.
౪ జామున	...	అర్థం గల్గును.

End :

ఈశాన్యానను —

౧ జామున	...	మరణము.
౨ జామున	...	మేలువార్త.
౩ జామున	...	కలహము.
౪ జామున	...	మేలువార్త.

గ్రంథాది నిట్లు గలదు :—

"౧ ఇది తుమ్ములు ముష్టి రెండు విధాలు, జాములకు వక విధం, దినములకు ౧.

౨ బల్లిపల్కు........ బల్లిపాటున్ను, స్థానాస్థానాల్ని అదరడానకున్ను.

౩ కాకి రెట్టవేసినందుకున్ను, గార్దభం కూసినందుకున్ను, పోచిల్లున్ను ఇవి యీ పుస్తకంలో ఉన్నవి."

(వి-వి.)—

అసమగ్రము. వ్రాంత మంచిదే. తప్పులున్నవి. శైథిల్య గ్రంథపాతములు లేవు. బల్లిపాటు, బల్లిపలుకు, తుమ్ములు వీనికి ఫలములిందు తెల్పఁబడినవి.

No. 2362. బృహజ్జాతకము.

BṚHAJJĀTAKAMU.

Substance, palm-leaf. Size, $11\frac{1}{4} \times 1\frac{1}{4}$ inches. Pages, 38. Lines, 6 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing not bad but not free from mistakes.

Begins on fol. 17*a*. The other work herein is :—1*a*. Uḍudaśāpradīpika (Sanskrit).

Incomplete.

Contains a portion of the Telugu meaning for Bṛhajjātaka, dealing with the preparation of fresh horoscopes when the originals are lost.

Beginning :

ద్రేక్కాణముగాని హేమంతఋతువందు జన్మించినని చెప్పేది. లగ్నమందు పెక్కు గ్రహాలుండిరా అందులో బలాధికునిచె పెనఋతువందు జనించెనని చెప్పేది? (?) లగ్నమందు యెవ్వరూ లేకుండిరా యే గ్రహసంబంధమయిన ద్రేక్కాణమాయెనా ఆ గ్రహానకు ఆ గ్రహానకు చెప్పిన ఋతువందు జన్మించినవాడని చెప్పేది.

End :

ఇతి నష్టజాతకమిదం బహుప్రకారయావినిర్దిష్టం అతః సచ్ఛిష్యైః పరీక్ష్య యత్నాత్ యథాభవతీతి ఈ ప్రకారాన మయానాచేతను ఇదం సర్వజ్ఞాతకరి ఈ నష్టజాతకము బహుప్రకారం పెక్కుప్రకారాలుగాను వినిర్దిష్టం చెప్పఁబడెను. అతః ఇది కారణానంబట్టుంకి సచ్ఛిష్యైః మంచి గురుభక్తులయిన శిష్యులచాతను పరీక్ష్య విచారించి యత్నాత్ ప్రయత్నంవల్లను యథాభవతి యెషువలెనైనాను తథాలేష వలెను గ్రాహ్యం గ్రహించతగ్గది. ఆదితో గ్రంథసంఖ్య 17. ఇతి శ్రీవరాహమిహిరాచార్యకృతౌ.

(వి-వి.)—

అసమగ్రము. ఆనాద్యంతముగా నష్టజాతకభాగము మాత్రము గలదు. వ్రాఁత ప్రాఁతది. తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతములు గలవు.

బృహజ్జాతకమున నష్టజాతక గణన భాగమున కిది తెలుఁగు టీక. రచయిత పేరు లేదు.

No 2363. భార్గవ పంచాంగము.

BHĀRGAVA PAÑCĀṄGAMU.

Substance, palm-leaf. Size, 8⅝ × 1¼ inches. Pages, 40. Lines, 7 on a page. Character, Telugu. Condition, injured. Appearance, old. Mode of writing, not good and not free from mistakes.

Incomplete.

This is also known as Nakṣatrabhāṣya. It deals with predicting fortune, determining the position of planets and their influence, etc.

Beginning :

అశ్వని, రోహిణి, పునర్వసు, మఖ, హస్త, మూల, శ్రవణం, పూర్వాభాద్ర ఈ తొమ్మిది నక్షత్రాలు మొదలిపాదం మేషాంశ, 2 పాదం వృషభాంశ, 3 పాదం మిథునాంశ, 4 పాదం కర్కాటకాంశ, భరణి, మృగశిర పుష్యమి, పుబ్బ చిత్త అనూరాధ

పూర్వాషాఢ ధనిష్ఠ, ఉత్తరాభాద్ర ఈ తొమ్మిది నక్షత్రాలు మొదలిపాదం మేషాంశ, 2 పాదం వృషభాంశ, 3 పాదం మిథునాంశ, 4 పాదం కర్కాటకాంశ.

End :

శతభిషం 1 చరణం ధనురంశ, శతభిషం 2 చరణం మకరాంశ, శతభిషం 3 చరణం కుంభాంశ, శతభిషం 4 చరణం మీనాంశ, పూర్వాభాద్ర 1 చరణం మేషాంశ, పూర్వాభాద్ర 2 చరణం వృషభాంశ, పూర్వాభాద్ర 3 చరణం మిథునాంశ, పూర్వాభాద్ర 4 చరణం కర్కాటకాంశ, ఉత్తరాభాద్ర 1 చరణం సింహాంశ, ఉత్తరాభాద్ర 2 చరణం కన్యాంశ, ఉత్తరాభాద్ర 3 చరణం తులాంశ, ఉత్తరాభాద్ర 4 చరణం వృశ్చికాంశ, రేవతి 1 చరణం ధనురంశ, రేవతి 2 చరణం మకరాంశ, రేవతి 3 చరణం కుంభాంశ, రేవతి 4 చరణం మీనాంశ.

(వి-వి.)—

అసమగ్రము. వ్రాఁత మంచిదిగాదు. తప్పులున్నవి. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు.

నక్షత్రభాష్యమని నామాంతరము దీనికిఁ గలదు. "ప్రశ్నలకున్నూ గ్రహనిర్ణయానకున్నూ ధాతువులకున్నూ జీవనిర్జీవలక్షణాలకున్నూ అబద్ధంలేదు బుద్ధిగలవానికి ఈ శాస్త్రిం ప్రకాశం" అని యీ గ్రంథముననే గ్రంథవిషయము తెలుపఁబడినది.

No. 2364. రట్టమతము.

RAṬṬAMATAMU.

Substance, palm-leaf. Size, $14\frac{1}{2} \times 1\frac{1}{4}$ inches. Pages, 124. Lines, 4 and 5 on a page. Character, Telugu. Condition, very much injured. Appearance, very old. Mode of writing, very good but not free from mistakes.

Complete.

This is a Telugu version of the Kannaḍa work by Raṭṭa. It explains how the future, especially seasonal conditions favourable to agriculturists can be foretold by observing the flowers of trees, etc. It is stated that Raṭṭa wrote his work in the light of the systems of Gārgya, Dhanakīrti, Haribhaṭṭu, Śrīpati, and Varāhamihira and the work Mēghamālika. Ayyalu and Bhāskara, descendants of Ayyalarāju Tripurāntaka (author of Onṭimiṭṭa Raghuvīra Śatakamu) are the authors of the present work. The work has been dedicated to Veṅkaṭarāju, son of Peda Timmarāju. For details see extracts below.

Beginning :

శా. శ్రీరత్నాకరసంభవోక్తికలనన్ జెన్నొంది గార్గ్యాది మ
ర్ష్యారూఢింగని మేఘమాలికసముద్యత్కాంతి(రాశిం) వాటించి ని
త్యోర్వుశ్రీమహిమాశ్రయస్థితిదగన్ జ్యోతిర్మయుండైన నీ
తారామావిభుఁడేలు వేంకటనరేంద్రశ్రేష్ఠు నెల్లప్పుడున్.

శా. లీలావ్యాత్తజితామృతాంశుకళహాళిం గేలు దోయెత్తియు
ద్వేలప్రీతి హరించు గోరి కువముల్ వీక్షించునాసక్తిఁ ద
త్కాలక్ష్మేపము గోరు పామిడి పురాధ్యక్షుండు భోగీశ్వరుం
డేలుం దిమ్మనృపాలువేంకటధరిత్రీశాగ్రణిన్ నిత్యమున్.

* * * *

శా. శ్రీరంగేశ్వరుఁడే యితండని బుధుల్ సేవింపఁగా బోధ వి
ద్యారూఢోన్నతిధన్యుఁడై గురుమతాహంకారవిధ్వంసు(నిన్
గూరేశాన్వయు?) వార్ధిచంద్రుగురుముఖ్యున్ మేరుధీరున్ మహో
దారున్ వేంకటభట్టరార్యుఁ దలఁతున్ దాత్పర్య మింపొందఁగన్.

గీ. ఘనులఁ బ్రాచేత సవ్యాస కాళిదాస-భారవిమయూర నన్నయభట్టతిక్క-
నాబ్జభవశంభుదాసుల నభినుతించి-సంస్కృతాంధ్రకవిత్వ విశారదులను.

వ. అని .... యొక్క కృతి సకల శ్రుతిహితంబుగా నొనర్పంబూనియున్న
సమయంబున.

సీ. శ్రీమదహోబలస్వామి మహారాజ్య
రక్షకుండగు నే రాజు వెలయు
నభిరామ (నవ?) కామాదకాఖ్యసత్కావ్యర
త్నమునకు నే రాజు నాథుఁడయ్యె
జానకీనాయక చరణాబ్జసేవన
ప్రౌఢిచే నే రాజు ప్రబలు సిరుల
యవయూరిపురవరాధివారిఁ ద్వత్షాద ? బహుబిరు
దాంకుఁడై యే రాజు యశముఁ గాంచె
నతఁడు కొండ్రాజు తిమ్మభూపతివరేణ్య
తనయ పెద తిమ్మరాజ ప్రధానగర్భ
వార్ధిచంద్రుండు సత్కులవర్ధనుండు
సతత విభవుండు వేంకట క్ష్మావిభుండు.

క. ఒకనాఁడు నిఖిలకోవిద, సుకవిహితామాత్యబంధు సుత వీరభట
ప్రకరములు గొలువఁ గొలువుం, డికడుం బ్రమదంబు మదికి నివ్వటిలంగన్.

గీ. గాథసుజ్ఞానమున రట్టి ఘనుఁడు మున్ను
చెలఁగి కన్నడభాషను జెప్పినట్టి
శాస్త్రమంతయు నేను సజ్జనులఁ బొగడఁ
దెలుఁగు సేయింతు ననుచును దలఁచునపుడు.

సీ. పరిపూర్ణధవళాంగభవ్యుఁడై దివ్యతే-జమున మించిన శంఖచక్రములును
కరయుగ్మములఁ దాల్చి కనకపీఠముపాణి-యుగమున సూఁది యత్యుజ్జ్వల ముక

నిజవాసమున రెండు భుజములపై శోణ-కాంతులెంతయును బ్రకాశముగను
కొంచెంబులో చెవి కొణకల నెజ్జని-ఛాయలు మెఱయ కేసరచయంబు
జంగరపు వెంద్రుకలరీతి నుల్లసిల్ల-రామచంద్రుండహోబలస్వామియగుచు
కరుణ నాముందటను బొడగట్టినవ్య-హృద్యసూక్తుల నానతి యిచ్చె నిట్లు.

క. నీవు దలంచిన తలఁపు శుభావహము యశోనిధాన మటుగావునఁ దద్
భూవినుత మతముఁ గావ్యము, గా వేడ్కఁ బరిగ్రహింపు గ్రక్కున వత్సా!

గీ. అని ప్రసాదించినాఁడు మీ రవ్విశేష మతము ప్రతిపద్యమును మదంకితముగాఁగ
నంధ్రభాషనిరూఢిఁ గావ్యంబు నేయఁ-దఖిల జనులకు నుపకారమై చెలంగు.

వ. విశేషించి మీరు శ్రీరఘునాయకదయాలబ్ధ సారసారస్వతులును రఘువీరశతక నిర్మాణ కర్మఠ రాయకవి తిప్పనార్య పౌత్రులును మదీయాశ్రితులునగుటం జేసి భవత్కవిత్వంబు మాకు నభిమతంబై యుండునని సబహుమానంబుగాఁ గర్పూరతాంబూలాంబరాభరణాది వస్తువు లొసంగిన నంగీకరించి యోగవిరభీమమూరురాయర బసువశంకర గుత్తిహన్నిబ్బరగండ కొంకణకోలాహలకాదేవుమేదేవుతలగుండుగండ మేదినియంకార ? మహాబిరుదాంకుండును విక్రమసాహసాంకుండును కాశ్యపగోత్రపవిత్రుండును కొండ్రాజు తిమ్మరాజన్య పుత్త్రుండునునైన వేంకటధరణీకళత్రునకు నంకితంబుగా మేము రచియింపం బూనిన యీ కావ్యంబునకు ముఖాలంకారంబుగాఁ దదీయ వంశావతారంబు నభివర్ణించెద నది యెట్లనిన.

క. భానుఁడు శాశ్వతబహుసంతానుఁడు దిక్ప్రకరతిమిరదళనపటూద్యద్
భానుఁడు సంతతకరుణా, సూనుఁడు విలసిల్లునిర్జరోత్తముఁ డగుచున్.

* * * *

క. ఆరామభద్రునకుఁ గుశ, వీరుఁడు జనియించె నిఖిల విబుధప్రకరా
ధారుఁడయి యితని కులమున, భూరిబలోజ్జ్వలుఁడు కొండ భూపతిపుట్టెన్.

శా. ఆకొండక్షితిపాలచంద్రుఁడు మహీయశ్శీకీర్తి సంపన్నుఁడై
లోకాలోకపరీతభూతలసుధీలోకస్తుతప్రాభవుం
డై కంజాక్షిపదాబ్జభక్తిచతురుండై సత్యసంధాఖ్యనీ
హాకారుణ్యభయాది సద్గుణసమాజస్ఫూర్తి మించెన్ మహిన్.

శా. ఆనరనాథపుంగవుని కాశ్రితరక్షణతత్పరుండు స
జ్జ్ఞానసుబోధనుండు నృపమాన్యుఁడు జన్యకిరీటి విస్ఫుర
ద్దానకళాపరాజిత సుధాకరమేఘదధీచిఖేచరాం
భోనిధి తిమ్మభూతలవిభుం డుదయించె జగత్ప్రసిద్ధుఁడై.

గీ. విమలగుణనిధి బొమ్మభూవిభునిమంగ-రాజపద్మిని పుత్త్రి కారత్నమయిన
యక్కమాదేవి నుద్వాహమై చెలంగె-జలధిసుతఁ బెండ్లియాడిన శౌరిరీతి.

క. అతంపతులకుఁ బోఁడిమె ద, యాదాక్షిణ్యాంబురాశి హరిభక్తిప్ర
హ్లాదుఁడు సతతత్యాగ, శ్రీదుఁడు పెద తిమ్మరా....

మ. విదళించెన్ కవిరాడ్దరిద్రతను భూవిఖ్యాతమై మించు న
భ్యుదయంబొంది యశంబుగాంచె మదలీలోద్దండవిద్వేషులన్
గదనక్షోణులఁ దోలి గెల్చె స్థిరులన్ గన్పట్టెఁ గొండ్రాజు శ్రీ
పెదతిమ్మక్షితిపాలమౌళి కెనయే పృథ్వీపతుల్ తక్కరుల్.

గీ. అట్టి పెద తిమ్మరాజు ధైర్యాద్రిరాజు-మంగవిభుగుర్వశౌరి యనుంగుఁ గూఁతు
నంగనాశిరోమణిపాపసంగమాఖ్యఁ, బ్రేమ వరియించె విభవాబ్ధి రాముఁడగుచు.

క. గుణఖనియగు తత్కన్యా, మణియనకున్ బు(బో?)ధజనకు మంజులభాషా
ఫణివరు రణవిజయార్జునుఁ, బ్రణుతింప వశంబె గురువ పార్థివవర్యున్.

సీ. పృథులవిక్రమశాలి పెద సంగనృపతియు-సత్యసంధుఁడగు చిన సంగరాజు
ధర్మగుణాఢ్యుండు తమ్మభూపాలుండు-రుచిరకీర్తిధనుండు రుద్రఘనుఁడు
ప్రధనాంగణకిరీటి బసువనరేంద్రుండు-స్థిరభాగ్యనిధి పెద చిట్టవిభుఁడు
సింధుగభీరుండు చిన చిట్టధన్యుండు-సతతపుణ్యుఁడగు పాలి సంగశౌరి
కలితతేజుండు పాపసంగప్రభుండు-ననఁగఁ బరగి దొమ్మండ్రుఁ దనయవరులఁ
గాంచి దిగ్జయశీలుఁడై మించెనార-మంగరాజన్య గురువస్రమాధ్వరుండు.

క. ఆగురువ రాజవరునకు, త్యాగసముద్రునకు నల్లుఁడై చెలఁగె ధరా
భాగభరణక్రియానా, భాగుండు పెద తిమ్మరాజ ప్రజలు నుతింపన్.

గీ. ధీరశేఖరుఁడా పెద్ద తిమ్మరాజు-లలితగుణముల నుభయకులప్రసిద్ధ
యైన యలపాపసంగమాహ్వయపతివ్ర-తాశిరోమణియందు ముదంబుతోడ !

చ. పరనృపభంజనోగ్రుఁడయి భాసిలు దాసరి రాజశేఖరున్
దిరుపతి ధారుణీశుఁ గులదీపకు వేంకటపార్థివోత్తమున్
గురుయశుఁ గృష్ణయప్రభునిఁ గొండల ధీరుని బాహుశౌర్య సు
స్థిరురఘునాథశౌరిఁ జిన తిమ్మనృపాలునిఁ గాంచె ధన్యుఁడై.

వ, అందు. •

ఉ. [illegible]నైన శౌర్యవంతునఁ గేరును మీరును గీర్తిలీల గం
గాసరిదబ్జశేఖరుల కాంతుల కల్వలరాచవారి కెం
తేసరివచ్చు తిమ్మధరణీధవనందన రత్నమైన మా
దాసరి రాజవర్యుని బుధస్తుతచర్యుని నెన్న శక్యమే.

చ. గురుమతి చాతురిన్ భుజగకుంజరు గెల్చును వార్ధికన్యకా
వరు నతిభక్తిఁ గొల్చు ననివారితమానవిశేష సంపదన్
గురుపతిరీతిఁ బొల్చు నలఘుప్రభుఁడా పెద తిమ్మశౌరి మా
తిరుపతి పార్థివోత్తముఁడు ధీరవరేణ్యుఁడు రాజమాత్యుఁడే !

ఉ. రాజధరున్ భజించు ఖగరాజతురంగుని సంస్మరించు సం
ధాజమదగ్ని రాముఁడన ఖ్యాతి రహించు హలాయుధాపర
క్ష్మాజసుధాంశుజిత్వరల సత్తరకీర్తి సముద్ధరించు కొం
డ్రాజవతంసు తిమ్మనృపరత్నము వెంకటరాజు వేడుకన్.

ఉ. జిష్ణునధఃకరించును ప్రసిద్ధికి నెక్కిన వైభవంబునన్
జిష్ణుని ధిక్కరించు రిపుజిత్వరు బాహుపరాక్రమంబునన్
కృష్ణుని సంతతంబు భజియించును దిమ్మనరేంద్రచంద్రుమా
కృష్ణనృపాలశేఖరుడు కీర్తిధురంధరుఁ డెంత పుణ్యుఁడో!

ఉ. చండలసత్ప్రతాపమునఁ జారువికాస విలాసరేఖమా
ర్తాండలతాంతసాయకులఁ దార్కొనుమార్కొను తాల్మికల్మి
కొండలరేనితిమ్మకుంజరసూనుఁడు కొండలయ్య యా
తండల శ్రీధవాంశజుఁడె తప్పదు పోషణబుద్ధిసంపదన్.

ఉ. ధీరశిఖావతంసము సుధీరమణీయుఁడ నూనదాన వి
ద్యారసికత్వభూషణుఁడు ధన్యగుణాఢ్యుఁడు తిమ్మశౌరి మా
శ్రీరఘునాథరాజు భళిరే శరణాగతరక్షణంబునన్
దారఘునాథు నంతటి కృతార్థుఁడతం డొక రాజమాత్రుఁడే!

చ. స్థిరమతిఁ బెద్దతిమ్మ జగతీవరమౌళి తపఃఫలంబు స
ద్గురుజనదీనబంధుకల్పకము కోమలకీర్తి వధూప్రియుండు భా
స్వరవిజయాంగనాయుతుఁడు శాశ్వతరాఘవభక్తిశాలి శ్రీ
తిరుమలరాజురాజులు వితీర్ణిగుణక్రమవిక్రమ . ...

క. కృతిరై రమణీయశుభా, కృతిరై యభయప్రదాన కృతికర్తయునై
నుతికెక్కెను బెదతిమ్మ, క్షితిపతి తిరుమలనృపాలసింహుఁడు జగతిన్.

చ. ....పరాక్రమక్రమవివేకవిశిష్టజనావనక్షమా
ధృతినిధి పెద్దతిమ్మమనుజేంద్రుని శ్రీ చినతిమ్మ మేదినీ
పతితిలకంబు బొమ్మనరపాలుని పర్వతరాజ.........
.........కులశీలమానవతి నాబళదేవి వరించె వేడుకన్.

గీ. ఆ వధూమణియందునో బన్నఘనుఁడు
ప్రతిభ చెన్నొందు వేంకటపతి ....
...............నాథ నరవరుండు
నాదియగు పుత్త్రిలను గాంచి ఖ్యాతి మించె.

ఉ. ఆ చినతిమ్మభూవిభున కగ్రజుఁ డాశ్రితకల్పశాఖి
......ననుంపు జగతాపిమహాబిరుదాంకుఁ డాదితే

యాచలధీరుఁడూర్జిత దయానిధి వేంకటరాజు నిత్యధ
ర్మాచరణప్రవీణుఁడు నయా......... విలసిల్లు నెంతయున్.

గీ. సరసుఁడా వేంకటేంద్రుండు సాళ్వవంశ
తిలకునకుఁ గోనరాజపుత్త్రికల ....
.........రణుఁ బెద్ద కృష్ణమదేవి ......
.... దేవిఁ బ్రేమఁ బరిగ్రహించె.

వ. ఆ సాధ్వీరత్నంబులలోఁ బెద్ద కృష్ణమదేవియందు.

గీ. అనఘ గుణుఁడైన పెద్ద తిమ్మన్న కృష్ణ-పార్థివుఁడు కోబధీరుఁడు బసవరాజు
నిత్యవిభవుండు వీరన్న నీలకంఠ-ధన్యుఁడనమించు నందనోత్తములఁ గాంచె.

శా. శ్రీ వెలయంగఁ జినకృష్ణమ, దేవీరత్నంబునందు స్థిరకీర్తి నిధిన్
భావజ్ఞు విరూపాక్ష్య, త్మావరునిన్ గాంచెఁ జగతిఁ బ్రస్తుతికెక్కన్.

వ. మఱియు నక్కుమారులం గ్రమంబున నభివర్ణించెద.

మ. పటుసుజ్ఞానకళానిరూఢి......... పాధుతోనైనమా
రటుగాండీవి యనందగున్ విమత గర్వధ్వంసనప్రౌఢి వి
స్ఫుటసత్యోక్తినజాతశత్రుకరణిన్ బొల్పొందు కొండ్రాజు వెం
కట ....——————తిమ్మధరణీకాంతావతంసంబిలన్.

మ. కుటిలత్వంబు పలుకిక్క కల్లన హి టక్కుల్ లేవు మాత్సర్యమి
ప్పటికిన్ నాస్తి యనూన దాన.........
క్కటి గాంభీర్యాంకళావిశేషమహిమన్ గన్పట్టు కొండ్రాజు వెం
కటభూపాలవరేణ్యకృష్ణ నృపలేఖస్వామి కూహింపఁగన్.

క. రాజుకళావైఖరిసుర, రాజు ....కుధరరాజు ధృతిన్ రా
రాజువదాన్యత వేంకటు, రాజన్యుని సుతుఁడు మల్లరాజేంద్రుఁ డిలన్.

క. అసదృశవితరణవిద్యా, రసికునకును ధైర్యశౌర్యరాజేం
ద్ర........ వేంకటభూవరు, బసవ నృపాలునకు ననృపార్థివు లెనయే.

క. ధీరుఁడు బాంధవసుజనా, ధారుఁడు శూరుఁడు నితాంత దానవినతమం
దారుఁడు వేంకటశౌరి కు, మారుఁడు వీరణ్ణరాజమాత్రుఁడె ధరణిన్.

ఉత్సాహ.

నీలకంఠునిన్ జయించి నీరజారిగేరి యా
పాలకడలిమించి హంస పంక్తి......పూర్వ ది
క్పాలకరిని ధిక్కరించి ప్రబలు వెంకటేంద్రుమా
నీలకంఠరాజుకీర్తి నిఖిల దిక్తటంబులన్.

క. శిక్షించు ఖలులఁ గరుణ౯, వీక్షించు౯ .... వేంకటవసుధా
ధ్యక్షుని విరూపాక్షాధిపు, నక్షుద్రయశోభిరాము నలవియె పొగడ౯.

క. ఈరీతిఁ బుత్రసంపద్భూరియశోరాజ్యవిజయ భోగాధికుఁడై
పౌరుషనిధి పెదతిమ్మ, క్ష్మారమణుని వేంకటాద్రి జనపతి యలరు౯.

సీ. వసుమతీభార నిర్వహణక్రియాభుజం
గవిభూషణుండు వేంకటవిభుండు
నిఖిలదిశాభాగ నిబిడయశస్సూన
ఘనసౌరభుండు వేంకటవిభుండు
సంతతాసూన విశ్రాణనవైఖరీ
కర్ణనిభుండు వేంకటవిభుండు
దీపితబాహుప్రతాపాధరీకృత
గ్రాహరాట్ప్రభుఁడు వేంకటవిభుండు
రాజమాత్రుండె తలఁపఁ గొండ్రాజుతిమ్మ
ధరణినాయక తనయుండు దాత్తనయుఁడు
ప్రౌఢవిద్వత్కవీశ్వర ప్రకరవినుత
గాఢసత్ప్రీతిభుండు వేంకటవిభుండు.

షష్ఠ్యంతములు.

క. ఏతాదృశగుణనికర స, మేతునకు మహాప్రతాపమిహిరక్ష్మాంతా
రాతిచమూత్వరిసీసం, ఘాతునకు దయాళుహృదయ కంజాతునకు౯.

* * * *

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన రట్టశాస్త్రంబునకు ననుక్రమం బెట్టిదనిన, వర్షాదిహేతువులయిన భూజాత పుష్పఫలపరీక్షయు గోపజార్చన శకునంబును, పక్షిశకునంబును, దూతలక్షణంబును, మేఘలక్షణంబును, విద్యుల్లక్షణంబును, గర్జితలక్షణంబును, ఇంద్రచాపలక్షణంబును, పరివేషలక్షణంబును, ప్రతిసూర్యాతపవాయులక్షణంబును, బీజావాపనంబును, వర్షఖండంబును, గ్రహణఫలంబును, నాకస్త్రీకలక్షణంబును, గ్రహచారాస్తమయోదయలక్షణంబులును, గ్రహయుద్ధలక్షణంబులును, గురూదయాబ్దఫలంబులును, సంవత్సరాధిపతిఫలంబును వివరించియుండు నందు.

సీ. వరుసగార్గ్యాచార్యవర్యుని మతమును-మతిశాలి హరిభట్టు మతమునందు
ధనకీర్తియను జైన ధన్యుని మతమును ప్రతిభచే నలరు శ్రీపతి మతమును
మేటియైన వరాహ మిహిరార్యు మతమును-సన్మేఘమాలికా శాస్త్రమునను
నుదితకీర్త్యాఖ్యచే నొనరు నారాయణ-భట్టుమతంబును ప్రబలులైన
జనులయుక్తిని జ్యోతిష సారమునను-శకున నయమునఁ గల యర్థచయమున
కృతి రొనర్చిన రట్టని మతము నేను-వేడ్కఁ జెనఁగించెద మమీకు వేంకటేంద్ర

End :

చ. అనుపుగ నబ్జభర్త మొదలై తగువారు శుభగ్రహంబులై
నను ధరణీతలంబున ననాగతముల్ మిగులన్ శుభంబె యౌ
ష్పను వరుసన్ దదబ్దము బుట్టనొగిన్ విపరీతమొద్దియున్
జనతతికిన్ సుఖస్థితియె సంధిలు తిమ్మయ వేంకటాధిపా !

మ. కపటారాతివిభంజనోద్యత్నమతీ కర్ణాటసింహాసనా
ధిపతిప్రాస్తరమాధురీణకరుణాబ్ధికంతుసౌందర్య శా
శ్వైపసర్గోత్రపవిత్రక్రమతరవాచానైపుణీనిర్జితా
హిపకామందక కావ్యనాయక కవీంద్రేష్టార్థ సంధాయకా !

స్రగ్విణి.

భానువంశాగ్రణీ బంధుచింతామణీ

* * * *

సూనృతోక్తి క్రియా శోభనైకాశ్రయా

Colophon :—

ఇది శ్రీమ దొంటిమెట్ట రఘువీరకృపాలబ్ధసారసారస్వత ధుర్యాయ్యలు రాజవంశ సంభవాయ్యలాఖ్యభాస్కరాఖ్యకవిద్వయ ప్రణీతంబైన రట్టమత మహాకావ్యంబునందు పంచమాశ్వాసము.

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు లేవు. శైథిల్య మత్యధికముగాఁ గలదు. గ్రంథపాతములు చాల హెచ్చుగాఁ గలవు.

